


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 135 శనివారం 3 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# అన్నదాతలకు నూతన సంవత్సర కానుక

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం వేళ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. నేతల ఫొటోలు లేకుండా కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో, క్యూఆర్ కోడ్‌తో ఈ కొత్త పాసుపుస్తకాలను ముద్రించారు. భూ రికార్డుల రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని సుమారు 22 లక్షల మంది రైతులకు వీటిని అందజేయనున్నారు.

## రాజముద్రతో రైతన్నలకు పట్టాదారు పాసుపుస్తకాలు

- రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షల పుస్తకాల పంపిణీ
- జనవరి 9 వరకు కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమం
- ఒకరోజు పంపిణీలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### పంపిణీపై మంత్రులతో బాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి : రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై

మిగతా 2 లో



## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్




## శబరిమల బంగారం చోరీ వ్యవహారం

దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్

మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం

.. వివరాలు 3లో



## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

.. వివరాలు 3లో

## శ్రీకాకుళం జిల్లాకు రైల్వేశాఖ శుభవార్త

పలు ప్రాజెక్టులకు ఆమోదం

ఎక్స్ వేదికగా రామ్మోహన్ నాయుడు వెల్లడి

.. వివరాలు 3లో

## నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

- ఆలయ అభివృద్ధికి డిప్యూటీ సీఎం చొరవ
- టీటీడీ నుంచి రూ.35.19 కోట్లు నిధులు
- సత్రం, దీక్ష విరమణ మండపం నిర్మాణానికి నేడు శంకుస్థాపన



**అమరావతి :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ. 35. 19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం

మిగతా 2 లో

## అమరావతిని పట్టించుకోని జగన్

రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పన

రాజధాని గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ



2



## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం

- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా

మిగతా 2 లో

## శ్రీశైలంలో చిరుత సంచారం

- ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు
- సీసీ కెమెరాల్లో గుర్తింపు



శ్రీశైలం : పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు

మిగతా 2 లో



## ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

- పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి
- ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు

**మచిలీపట్నం :** మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు

మిగతా 2 లో

## ఈవీఎంలపై దుమారం వేళ.. కర్నాటకలో ఊహించని షాక్

- ఈవీఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం
- రాహుల్ తరచూ విమర్శలపై భాజపా ఫైర్



ఈవీఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి.



## 5 ఏళ్ల బాలికపై అత్యాచారం

నిందితుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష


.. వివరాలు 3లో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అన్నదాతలకు నూతన సంవత్సర కానుక

మొదటి పేజీ తరువాయి

దిశానిర్దేశర చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో



రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

### బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్



**అమరావతి :** పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

మొదటి పేజీ తరువాయి



రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## అమరావతిని పట్టించుకోని జగన్

**అమరావతి :** జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదు-పాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెల్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. రెండు నెలల తర్వాత మళ్లీ ఈ గ్రామాలకు వస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి


ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే,



సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుధీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది. ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## శ్రీకాకుళం జిల్లాకు రైల్వేశాఖ శుభవార్త

### పలు ప్రాజెక్టులకు ఆమోదం

### ఎక్స్ వేదికగా రామ్మోహన్ నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ:** శ్రీకాకుళం జిల్లా వాసుల దీర్ఘకాలిక రైల్వే డిమాండ్లకు పరిష్కారం లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వేలాది మంది ప్రయాణికుల సౌలభ్యం కోసం రైల్వే శాఖ.. జిల్లాలోని కీలక రైల్వే స్టేషన్‌లలో హాల్ట్‌లు మంజూరు చేసిందని తెలిపారు. పూరి-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్.. ఇచ్ఛాపురం వద్ద, బెరంపురం- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. తిలారు వద్ద, భువనేశ్వర్ - న్యూ విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. బారువ వద్ద హాల్ట్‌కు అనుమతిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. రైళ్ల నిలుపుదల త్వరలోనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని ప్రామాణికంగా తీసుకుని, ఈ అంశంపై ఎంతోకాలంగా నిరంతరం కృషి చేస్తున్నాను. సానుకూల స్పందన ఇచ్చి సహకరించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం శ్రీకాకుళం జిల్లాకు మెరుగైన రైలు సౌకర్యాలు, అభివృద్ధి దిశగా వేసిన ఒక ముఖ్యమైన అడుగని రామ్మోహన్‌నాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## ఆర్వోబి పనులపై అపోహలు వద్దు

### సకాలంలో పూర్తి చేయించే బాధ్యత నాది

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి



**గుంటూరు :** శంకర్ విలాస్ ఆర్‌ఓబీ పనులను సకాలంలో పూర్తి చేస్తామని, ఎవరు కూడా అపోహలకు గురి కావద్దని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆర్‌ఓబీ పనులపై ఎవరూ అపోహలకు గురి కావద్దని అన్నారు. సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లాలో పెమ్మసాని పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబీని చెప్పిన సమయానికే పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. 2027 జూలైలోపే ఈ ఆర్‌ఓబీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. జీజీహెచ్ వైపు 11 పిల్లర్లకుగాను 9 పూర్తి అవుతున్నాయని వెల్లడించారు. తాలూకా వైపు 5 ఫిల్లర్లు నిర్మించామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఒక సైడు పనులు పూర్తి చేసి రెండో వైపు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ పనుల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా షాపుల యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. హైలెవెల్ క్రేన్లతో త్వరలో రైల్వేట్రాకుపై ఉన్న బ్రిడ్జిని తొలగిస్తామని అన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ కోసం కార్పొరేషన్ డబ్బు ఖర్చు చేస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం

మొదటి పేజీ తరువాయి



రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

## దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్

## మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం



**తిరువనంతపురం :** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

## అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

## ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

**మాస్కో :** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# 5 ఏళ్ల బాలికపై అత్యాచారం

## నిందితుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష



**విజయవాడ :** భవానిపురం పరిధిలో 5 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. బాధిత బాలికకు రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు భారీ జరిమానా విధించింది. బాలిక కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఆ వివరాల్లోకి వెళితే.. 2024 అక్టోబర్ 9వ తేదీన భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 5 సంవత్సరాల బాలిక ఆడుకోవటానికి షేక్ ఖాసీం అనే వ్యక్తి ఇంటికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే షేక్ ఖాసీం బాలికపై అత్యాచారం చేశాడు. ఈ సంఘటనపై అప్పటి మహిళా పీఎస్ ఏసీపీ డా. కే స్రవంతి రాయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాజాగా, ఈ కేసుపై పోక్సో కోర్టు విచారణ జరిపింది. షేక్ ఖాసీంను దోషిగా తేల్చిన పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవాని అతడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. జైలు శిక్షతో పాటు 5 లక్షల రూపాయల జరిమానా కూడా వేశారు. బాధిత బాలికకు 5 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. కాగా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఈ కేసుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 15 నెలల కాలంలోనే బాలికపై అత్యాచారం చేసిన షేక్ ఖాసీంకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్నారు.

# ఈవీఎంలపై దుమారం వేళ.. కర్నాటకలో ఊహించని షాక్

## ఈవీఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం

## రాహుల్ తరచూ విమర్శలపై భాజపా ఫైర్



**బెంగళూరు :** ఈవీఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

# మహారాష్ట్ర బీడ్ జిల్లాలో దుర్ఘటన

## బావిలోకి దూకి కుమారుడితో సహా తల్లి మృతి

**ముంబై :** మహారాష్ట్ర బీడ్ తాలుకాలో లింబారుయ్ గ్రామ సమీపంలోని వస్తీ ప్రాంతంలో దారుణం చోటు చేసుకుంది. మూడున్నరేళ్ల కుమారుడు వేదాంత్‌తో కలిసి కన్నతల్లి ప్రజక్త రామేశ్వర్ దరాడే (23) నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. బుధవారం ఉదయం ఇంటి నుంచి కుమారుడితోపాటు ఆమె బయటకు బయటకు వెళ్లింది. ఇంటికి తిరిగి ఎంతసేపటికి రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు వారి కోసం పరిసర ప్రాంతాల్లో గాలించారు. వారి ఆచూకీ ఎక్కడ లభ్యం కాలేదు. ఇంటికి300 మీటర్ల దూరంలోని బావిలో చూడగా.. రామేశ్వర్ దరాడే విగత జీవిగా పడి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. మహిళ మృతదేహాన్ని వెలికి తీశారు.నూతిలో నీరు అధికంగా ఉండడంతో.. ఆమె కుమారుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో ఐదు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి.. నూతిలోని నీటిని బయటకు తీశారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని బావిలో పోలీసులు కనుగొన్నారు. ఆ మృతదేహాన్ని సైతం బయటకు తీశారు. ఆ తర్వాత ఈ మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం బిడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడితో కలిసి ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణం తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులను పోలీసులు విచారిస్తున్నారు.

# గుండెపోటుతో యూపి బీజేపీ ఎమ్మెల్యే మృతి

## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి యోగి

**లక్నో :** ఉత్తరప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ శ్యామ్ బిహారీ లాల్ శుక్రవారంనాడు గుండెపోటుతో కన్నుమూశారు. బరేలీ జిల్లా ఫరీద్‌పూర్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఫిలిబిత్ రోడ్డులోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. జనవరి 1వ తేదీన ఆయన 60వ పుట్టినరోజు జరుపుకొన్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, క్యాబినెట్ మంత్రి ధర్మపాల్ సింగ్ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్యామ్ బిహారీ లాల్ పాల్గొన్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఎమ్మెల్యే శ్యామ్ బిహారీ లాల్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రీరాముని ప్రార్థిస్తున్నానని ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ్ బిహారీ లాల్ గతంలో రోహిల్‌ఖండ్ యూనివర్శిటీ హిస్టరీ డిపార్ట్‌మెంట్ అధిపతిగా పనిచేశారు. 2017లో తిరిగి పోటీ చేసి సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి డాక్టర్ సియారామ్ సాగర్‌పై గెలిచారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి ఫరీద్‌పూర్ నుంచి గెలిచారు. పార్టీలో ప్రముఖ నేతగా పేరు తెచ్చుకున్నారు.

# వివాదంలో గ్రోక్ చాట్‌బాట్

## తక్షణ చర్యలకు శివసేన ఎంపీ డిమాండ్




**న్యూఢిల్లీ :** ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. అసభ్య పదాలు, తిట్లతో విరుచుకుపడుతున్నట్లు గ్రోక్‌పై ఆరంభంలో విమర్శలు వచ్చాయి. రాజకీయంగానూ పక్షపాతంగా ఉందన్న ఆరోపణలూ వినిపించాయి. తాజాగా ఓ కొత్త ట్రెండ్ కారణంగా గ్రోక్ మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణ మహిళ ఫొటోను అశ్లీలంగా మార్చాలని ప్రాంప్ట్ ఇవ్వడం, దానికి గ్రోక్ సంకోచం లేకుండా సమాధానం ఇస్తుండడం వివాదస్పదమవుతోంది. దీంతో మహిళల మార్ఫింగ్ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. మహిళల గోప్యతకు సంబంధించిన ఈ అంశంపై తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా ఎక్స్‌లో నడుస్తున్న అసభ్యకర ట్రెండ్ గురించి మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నా. ఏఐ గ్రోక్‌ను ఉపయోగించి కొందరు మహిళల చిత్రాలను మార్ఫ్ చేస్తున్నారు. మహిళ ఫొటోలను అశ్లీలంగా మార్చాలని గ్రోక్‌కు ప్రాంప్ట్ ఇచ్చి.. వచ్చిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. ఏఐని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదు. గ్రోక్ కూడా ఇలాంటి ప్రాంప్ట్‌లను అంగీకరిస్తోంది. ఇది మహిళల భద్రతకు, వారి హక్కులకు భంగం కలిగిస్తోంది. ఇది కేవలం అనైతికమే కాదు.. నేరం కూడా అని ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్

## ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం

## శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్

## వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక

## ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు. శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు. దేశంలో ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.



సంపాదకీయం

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం!

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి.. ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం. తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనక రంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగ డం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంత ర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమై న హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య–వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.




కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్


# ఆవకాయకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఉత్సవాల సందర్శకుల భద్రతపై ప్రత్యేక దృష్టి**
**సమన్వయ శాఖల ఆధ్వర్యంలో సౌకర్యాల కల్పన**
**ఉత్సవాల సన్నద్ధత సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ:** ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్య అమరావతి ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస–్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఆవకాయ్ ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి రెవెన్యూ, వీఎంసీ, పోలీస్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. పున్నమిఘాట్, భవానీ ద్వీపంలో జరిగే కార్యక్రమాలు, సందర్శకుల ఉచిత రిజిస్ట్రేషన్, సీటింగ్ అరేంజ్‌మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8వ తేదీ సాయంత్రం ఉత్సవాల ప్రారంభోత్స ఊరేగింపు మొదలు 10వ తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించి.. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. గౌరవ ముఖ్యమంత్రితో పాటు ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైనా సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అమరావతిని సాంస్క ృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఒకేవేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలు ఇవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య ప్రణాళిక, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుకు వీఎంసీ దృష్టిసారించాలన్నారు. సందర్శకుల భద్రత, బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్‌పై పోలీసు శాఖ ద ృష్టిపెట్టాలన్నారు. సూచికల బోర్డులను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అడిషనల్ డీసీపీ జి.రామకృష, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి

- ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు
- కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ
- రైతుల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**కంచికచర్ల:** దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత అనుసంధానంతో భూమి యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కంచికచెర్ల మండలం, పెండ్యాలలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. భూ య–జమానులకు హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను ఈ–కేవైసీతో అందజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు వేగవంతమైన సేవలు అందనున్నాయని వివరించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రోవర్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి భూ యజమానుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. వరదలు వంటి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. కొత్త ఏడాదిలో ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పెండ్యాల గ్రామాన్ని మరింత ప్రగతి దిశగా నడిపించేందుకు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయాలను పెంచేందుకు చేస్తున్న క ృషిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా గ్రామంలో 33 శాతానికి పైగా హరిత విస్తీరం పెంపునకు కూడా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి వై.మోహన్‌రావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష, గ్రామ సర్పంచ్ షబ్బీర్ పాషా, తహశీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద అలీ పాషా, రైతులు పాల్గొన్నారు.

# చదువుల సిరితో కుటుంబానికి కొత్త వెలుగు

**పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**నందిగామ:** బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడం ద్వారా కుటుంబంలో కొత్త వెలుగులు నింపొచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, కల్పనాచావ్లా వంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులతో అన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి శుక్రవారం కంచికచర్ల మండలం, పెండ్యాల జెడ్పీ ఉన్నతపాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల సన్నద్ధత స్థితిగతులను పరిశీలించారు. మార్చి 16 నుంచి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుతెన్నులను సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని.. వారి శ్రమకు తగిన ఫలితాన్ని ఇచ్చేందుకు కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. బాగా చదువుకొని ఎదిగితే కుటుంబంతో పాటు గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఆ సర్టిఫికెట్‌ను తల్లిదండ్రుల చేతిలో పెట్టాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమ–యపాలనతో చదువుపై దృష్టి సారించాలని, పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థుల ఉన్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వాటిని ఉపయోగించుకొని షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహావృక్షములారా మీకు వందనం

**- జిల్లా కలెక్టర్ కృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్**



అచ్యుతాపురం జనవరి 2 మనసులో మాట ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో గల అనకాపల్లి జంక్షన్ నుంచి అచ్యుతాపురం జంక్షన్ వరకు రోడ్డు ఇరువైపులా గల పురాతన భారీ వృక్షాలు రోడ్డు నిర్మాణం లో భాగంగా వృక్షాలు తొలగించవలసిన అవసరం ఉన్నందున ఈ వృక్షాలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీటిని సశీరక్షించే ప్రయత్నంగా ప్రాజెక్ట్ పునర్ వనం గా ఏర్పాటు చేయు సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్.....ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ మనుగడకు,సరైన జీవన విధానానికి ముఖ్యమైనవి గాలి,నీరు,ఆహారంగా చెప్తుంటాము.కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటుగా ప్రకృతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడాన్ని మనం చూస్తూనే ఉంటున్నాము.జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలతో ఇప్పటికే ఎమ్మెల్యేగా తాను అధికారం చేపట్టినప్పటి నుంచి 30వేల పైచిలుకు మొక్కలు నాటామన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు వరదలు వచ్చినా ఇబ్బందులు కలగపోవడానికి కారణం కలెక్టర్ ముందస్తు జాగ్రత్తలుగా కాలువలు, నదులలో ముందుగా పూడికతీతలు,ప్రవాహానికి అడ్డులేకుండా చర్యలు చేపట్టడమే అన్నారు. కొండకర్ల నుంచి మొదలుకుని అనేక మొక్కలు నాటుతున్నామన్నారు.రోడ్డు విస్తరణలో భాగంగా అనేక చెట్లు తొలగించడం వలన కలిగిన బాధను కలెక్టర్ తో చర్చించి ఈ మిషన్ పున‘ వనం కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఓడిఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ లక్ష్యాల సాధనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**

**విజయనగరం,(మనసులోమాట )జనవరి 02 :** జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి టెలి కానారేన్స్ నిర్వహించి వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓడిఎఫ్, ఓడిఎఫ్ ప్లస్ పూర్తయిన గ్రామాలను వెంటనే డిక్లేర్ చేయడంతో పాటు, ఇప్పటికే డిక్లేర్ చేసిన గ్రామాల్లో వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజుకు 47 వేల మాన్‌డేస్ లక్ష్యంగా నిర?యించబడిన నేపథ్యంలో, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాకు మంజూరైన 40 సచివాలయ భవనాల్లో ఇప్పటివరకు 17 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని పేర్కొంటూ, మిగిలిన సచివాలయాలకు సంబంధించి ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అందులో 9 భవనాలకు ప్రత్యామ్నాయ స్థలాలు గుర్తించినందున సంబంధిత ప్రతిపాదనలు తక్షణమే సమర్పించాలని, మరో రెండు సచివాలయాలకు స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం ఉండరాదని, సమన్వయంతో వేగంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిని ద ృష్టి లో పెట్టుకొని తాగు నీటి సమస్య తలెత్తకుండా , నీరు కాలుష్యం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీ శాఖల అధికారులకు సూచించారు. అదే విధంగా వ్యాధులు సంక్రమించకుండా కూడా తగు జాగ్రత్త వహించాలి ఆదేశించారు.

## ట్రైనీ డి.ఎస్.పి చైతన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్



**యలమంచిలి జనవరి 02 మనసులో మాట..** యలమంచిలి పరిధిలో ట్రైనీ డి.ఎస్.పి చైతన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో 35 వాహనాలపై ట్రాఫిక్ చలానాలు విధించారని తెలిపారు. అందులో హెల్మెట్ లేని 20 వాహనాలకు 1035/- చొప్పున, త్రిబుల్ రైడింగ్ 5 వాహనాలకు 1035/- సెలోనే డ్రైవింగ్ రెండు వాహనాలకు 2035 చొప్పున జరిమానా విధించడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులకు ట్రైనీ డిఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రశాంతంగా తమ జర్నీ సాగించాలని ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు. కొక్కిరాపల్లి జంక్షన్ నందు గల ఏఎన్పిఆర్ సీసీ కెమెరాలు ఆధారంగా ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనాలపై చలనాలు విధించడం జరుగుతుంది. కాబట్టి నిఘా నేత్రం ఉందని ప్రతి ఒక్కరు గమనించాలి అని అన్నారు. అదే విధంగా హాస్పిటల్ జంక్షన్, దిమిలి జంక్షన్ లలో ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణపై సంబంధిత వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

### కోటి (సిఎస్ఆర్) నిధులతో అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో

# వెయిటింగ్ హాల్, ఆపరేషన్ థియేటర్ నిర్మాణం

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా ప్రారంభం
- ముఖ్యఅతిథిలుగా హాజరైన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





**అనకాపల్లి, జనవరి 2 (మనసు లో మాట):** అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ లో నవోప్రో లైఫ్ సెన్స్ కంపెనీ వారి కోటి రూపాయలు (సిఎస్ఆర్) నిధులతో అప్‌గ్రేడ్ చేసిన మాడ్యులర్, లామినార్ ఆపరేషన్ థియేటర్లు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యఅతిథి లుగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ హాజరయ్యారు. పేషంట్ అటెండర్స్ వెయిటింగ్ హాలు, పిపా స్కాన్, జనరల్ ఆపరేషన్ థియేటర్స్, ఆప్తమాలజీ థియేటర్, గైనిక్ థియేటర్, ఆర్థో థియేటర్ లను ప్రారంభించడం జరిగింది. మాడ్యులర్ , లామినార్ ఎయిర్‌ఫ్లో టెక్నాలజీ తో నిర్మించిన ఈ థియేటర్ లు సురక్షితమైన, అత్యంత శుభ్రమైన, అవసరానికి అనుగుణంగా మార్చుకోగల శస్త్రచికిత్స వాతావరణాన్ని అందిస్తూ, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆపరేటింగ్ రూమ్‌లలో సూక్ష్మక్రిములు, దుమ్ము చేరకుండా నిరోధిస్తాయన్నారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధికి సహకరించిన ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లను నోవా ప్రో కంపెనీ యాజమాన్యాన్ని సత్కరించి ఎమ్మెల్యే రామకృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం జరిగిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మీటింగ్ లో హాస్పిటల్ అభివృద్ధి పై పలు అంశాలపై సమీక్ష జరిపారు. అంతకుముందు హాస్పిటల్ పరిసరాలు పరిశీలించి జోనల్ కమిషనర్ చక్రవర్తి, టిపిఓ లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ హైమావతి, సూపింటెండెంట్ డాక్టర్ కృష్ణా రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ చక్రవర్తి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ ఆళ్ళ రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లె శేఖర్, డాక్టర్ డి. డి నాయుడు, ఉల్లింగిల రమేష్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనితీరు

**రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ**



**మునగపాక, జనవరి 2, మనసులో మాట..** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంటుందని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు. అనకాపల్లి జిల్లా మునగపాక మండలం చూచుకొండ గ్రామంలో శుక్రవారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి ఫొటోలతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసి ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారిని జోష్నకుమారి, చూచుకొండసంఘం అధ్యక్షుడు కాండ్రేగుల నాయుడు, కూటమి నేతలు కే రాజశేఖర్, కర్రి రామ నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటరమణ, ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, దాడి ముసిలి నాయుడు, కాండ్రేగుల నూక అప్పారావు, కోయిలాడ దశావతారం, కాండ్రేగుల చంద్రమోహన్, సూరిశెట్టి అప్పలనాయుడు, కాండ్రేగుల గాంధీ, ఉల్లింగల వరసత్య, చూచుకొండ పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ పెంటకోట నర్సింగరావు పెద్ద ఎత్తున కూటమి నేతలు పాల్గొన్నారు

### ప్రజా సమస్యల పరిష్కారానికి

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- అర్హులైన పేదలందరికి పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు
- అనారోగ్యానికి గురైన టీడీపీ శ్రేణులు నుంచి సీఎం సహాయ నిది దరఖాస్థులు స్వీకరణ
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్రాట్రెక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర



**అనకాపల్లి, జనవరి 2 (మనసు లో మాట):** ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర అరనే ఫైనాన్స్ అండ్ ఇన్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక గవరపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అదేశాలు మేర నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర లకు ప్రజలు, టిడిపి శ్రేణులు అర్జీలు సమర్పించారు. అనకాపల్లి మండలం, సుందరయ్య పేట పంచాయతీ మొండిపాలెంలో కిడ్నీ భాధితులు ఎక్కువుగా ఉన్నందున ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ కోరగా ఎంపీ సీఎం రమేష్ నిధులతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని పలు గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ అయా గ్రామాల టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు క ృషి చేస్తామన్నారు. పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు పిర్యాదు చేయగా ఎమ్మార్వో తో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలను మంజూరు చేయాలనీ కోరారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు తిరగకుండా ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటువంటి కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ సమస్యలన్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామ న్నారు. అంతేకాకుండా ఏపీటిఐడిసిఓ గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామని అన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివ ృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ లదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని అన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగా మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భోగలింగేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, దేమునిగుమ్మం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మెన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు పోలారపు త్రినాధ్, బొద్దపు ప్రసాద్, మండల టిడిపిఅధ్యక్షులు కర్రి బాబి, అధికసంఖ్యలో ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిశ్రమలకు అనుమతుల్లో జాప్యం వద్దు

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

విజయనగరం, (మనసులోమాట ):జనవరి 02: జిల్లాలో పారిశ్రామికాభివ ృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా, పరిశ్రమల స్థాపనకు వచ్చే దరఖాస్తులను నిబంధనల మేరకు అత్యంత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న తర్వాత చట్టబద్ధమైన గడువు ముగిసే వరకు వేచి చూడకుండా, వెంటనే వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఏదైనా శాఖ వద్ద అనుమతులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తిస్తే, పరిశ్రమల శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆయా శాఖలతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని సూచించారు.

?జిల్లాకు వచ్చే పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం తరపున సంపూర సహకారం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సందరరేగా జిల్లాలో కొత్తగా ఏర్పాటు కానున్న 8 ప్రధాన పరిశ్రమల పురోగతిపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్, స్టీల్ ఎక్సేంజ్ ఇండియా లిమిటెడ్, స్టీల్ ఎక్సేంజ్ ఎన్‌ఫ్రా లాజిస్టిక్స్ లిమిటెడ్, అన్నుమి స్పేస్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రీస్ పార్క్ లిమిటెడ్, వైశాఖి గ్రోత్ కారిడార్, రుషిల్ డెకర్స్, ఎలైట్లాజిక్స్ ఎగ్జిమ్ ఏజెన్సీ ఇండియా లిమిటెడ్ వంటి కంపెనీలు జిల్లాలో తమ యూనిట్లను స్థాపించేందుకు ముందుకు వచ్చాయని, వీటి ద్వారా పెద్ద ఎత్తున స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. యువత కేవలం ఉద్యోగాల వేటలోనే ఉండకుండా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులందరూ కలిసికట్టుగా క ృషి చేసి వారిలో చైతన్యం నింపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్‌ఛార్జి జిఎం ఎం.వి. కరుణాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. మురళీమోహన్ మరియు పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యంలో రాజ ముద్రతో ఉన్న

## పాస్ పుస్తకాలే సరైన నిర్ణయం

**- ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**



రావికమతం జనవరి 2 (మనసులో మాట): తాతల నాటి నుంచి హక్కు కలిగిన భూములకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు అందించడం ప్రజాస్వామ్యబద్ధమని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో రావికమతం, గుమ్మలపాడు, గ్రామాలలో శుక్రవారం రైతులకు రాజ ముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాలకులు శాశ్వతం కాదని రాజముద్ర శాశ్వతమని నమ్మిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఇబ్బంది అయినప్పటికీ రాజముద్రలతో కూడిన నూతన పాస్ పుస్తకాలు తయారు చేయించి రైతులకు పంపిణీ చేస్తున్నారన్నారు. రైతులు ఇకపై వారి భూములకు సంబంధించి ఆందోళనకు గురి కావద్దని తెలిపారు. తాసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ మొదటి విడత సర్వే పూర్తి అయిన 19 రెవెన్యూ గ్రామాల్లో ఈనెల తొమ్మిది వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు వీటిపై అభ్యంతరాలు ఉన్న యెడల తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్న పాత్రుడు ను కలిసిన దాడి రత్నాకర్

**నర్సీపట్నం, జనవరి 2 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోక్ సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసారు. నర్సీపట్నం లోని అయ్యన్న పాత్రుడు స్వగ ృహం లో శుక్రవారం ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రత్నాకర్ తో పాటు వేగి దొరబాబు, అందే రమణ,మేడిశెట్టి సన్యాసినాయుడు,దాసరి బాబు,వేగి పాపారావు, కోటిపల్లి శ్రీను, కోయిలాడ నాగు తదితరులు ఉన్నారు.





## మహనీయుల జీవితాలు ఆదర్శనీయం..

### ఎంఈఓ యం. బూసి నాయుడు

**విజయనగరం (మనసులోమాట) జనవరి 2:** మహనీయుల జీవితాలు ఎంతో ఆదర్శనీయమని, మహనీయుల జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చీపురుపల్లి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఎంఈఓ) యం.బూసి నాయుడు అన్నారు. జనవరి 3న జరిగే సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం చీపురుపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి షిణగం శివాజీ ఆధ్వర్యంలో (స్పెక్ట్) సావిత్రి భాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్త ృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ యం బూసి నాయుడు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా తయారు చేశారని తెలిపారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందిన సావిత్రి భాయి పూలే ఆనాటి సమాజంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని భర్త అడుగుజాడల్లో నడుస్తూ ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల క ృషా?రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు సంఘసంస్కర్తలుగా ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు.సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదురైనప్పటికీ పూలే దంపతులు వెనకడుగు వేయకుండా ముందుకు సాగడం వల్ల శతాబ్దాలు గడిచిన నేటికి వారి సేవలను ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు.వీరి జీవిత చరిత్ర గురించి నేటి తరాల వారికి తెలియజేయాలని ఉద్దేశంతో వ్యాసరచన,వక్త ృత్వ పోటీలను నిర్వహించడం జరిగిందని, ఇందులో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతి రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, డి ఉమామహేశ్వరి, షేక్ రెహనా బేగం, ఉపాధ్యాయులు రమాదేవి, ఉషారాణి, ప్రమీల,అనురాధ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవా సంఘం అధ్వర్యాన రిక్షా కార్మికులకు రగ్గులు పంపిణీ



**అనకాపల్లి, జనవరి 2 (మనసు లో మాట):** అనకాపల్లి అబ్దుల్ కలాం సేవా సంఘం అధ్వర్యంలో శుక్రవారం రిక్షా కార్మికులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. చలికాలంలో రిక్షా కార్మికులకు రగ్గు లు పంపిణీ తోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ సంఘ వ్యవస్థాపక ఛైర్మెన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ సేవలను పలువురు కొనియాడారు. కాగా ఆ సంఘ వ్యవస్థాపక ఛైర్మెన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో సూదికొండ మాణిక్యలరావు పర్యవేక్షణలో పెంటకోట సురేష్, నటభూషణ్ శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు సహకారంతో ఆళ్ళ వెంకట్రావు జ్ఞాపకార్థం 30 మంది రిక్షా కార్మికులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిక్షా యూనియన్ అధ్యక్షులు వెంకట్రావు, సెక్రటరీ నీలకంఠం, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ప్రారంభం

### ప్రజల నుంచి వినతుల స్వీకరణ

**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) రూరల్, నవంబర్ 2 (మనసులో మాట)..** శుక్రవారం ఉదయం పాడేరు ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ప్రారంభమైంది. ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగంగా తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ అర్జీదారులు పెద్ద సంఖ్యలో ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరానికి తరలివచ్చారు. వివిధ సమస్యలపై వారు తమ వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్‌తో పాటు ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి, ఇంచార్జి ఆర్‌డీఓ, మండల తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

## సబ్బవరంలో ప్రతిభ కప్ బాస్కెట్బాల్ పోటీలు ప్రారంభం



**సబ్బవరం , జనవరి 2, మనసులో మాట:** సబ్బవరం మండల కేంద్రంలో గల ప్రతిభ విద్యాలయం కప్ బాస్కెట్బాల్ పోటీలు శుక్రవారం ఆహ్లాదకర వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దామోదర సంజీవయ్య జాతీయ న్యాయవిశ్వ విద్యాలయం ఉపకులపతి సూర్య ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన, గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ విద్యాలయం 11 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి బాస్కెట్బాల్ పోటీలు విద్యార్థుల్లో శారీర దారుణ్యానికి తోడ్పడటమే కాకుండా క్రీడా సూర్తేని నింపుతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ సంస్థ డైరెక్టర్ పి .బి. వి. ఎస్. ఎన్ రాజు ( బుచ్చిరాజు) మాట్లాడుతూ తాను శా ప్ డైరెక్టర్ గా నియమించబడిన తర్వాత మండల కేంద్రమైన సబ్బవరం లో క్రీడామైదానం కోసం ఏడు ఎకరాలపిస్తేర?ంలో నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సర్వేనెంబర్ 255 లో స్థలాన్ని తాను, జిల్లా క్రీడాభివ ృద్ధి అధికారి శైలజ లు కలిసి శుక్రవారం ఏడెకరాల స్థలాన్ని పరిశీలించమన్నారు. ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ 11 ఏళ్లుగా ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి బాస్కెట్బాల్ పోటీలను "ప్రతిభా కప్పు" పేరుతో నిర్వహిస్తూ క్రీడలకు సూర్తేగా నిలిచామన్నారు. ముఖ్య అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నా అనంతరం, సెయింట్ ఆన్స్బి వర్సెస్ బిజడ్పీహెచ్ఎస్ విశాఖ రైల్వే కాలనీ జట్ల మధ్య ఫస్ట్ బాస్కెట్బాల్ మ్యాచ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి1,లక్ష్మణరావు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డెవలప్మెంట్ అధికారి శైలజ, జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నాగభూషణం, ప్రతిభ విద్యాలయం డైరెక్టర్ ఆదిరెడ్డి. శరత్ తేజ, నిహారిక, విషు? తేజ లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొత్తం 17 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు.





## చట్టాన్ని ధిక్కరిస్తున్న ప్రభుత్వ పెద్దలు పై కేసులు పెట్టాలి

### రైతు సంఘంనేత అప్పలరాజును వెంటనే విడుదల చేయాలి - జాతీయ, రాష్ట్ర రైతు సంఘనేతలు డిమాండ్



**ఎస్. రాయవరం, జనవరి 2 (మనసులో మాట):** 2013 చట్టాన్ని ధిక్కరించిన ప్రభుత్వ పెద్దలు పై కేసులు పెట్టాలని, రైతులు, మత్స్యకారులు కోసం పోరాటంచేస్తున్నరైతు నాయుకుడుఎం.అప్పలరాజు పైపెట్టిన పిడి యాక్టును రద్దు చేయాలని ఆల్ ఇండియా వ్యవసాయకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఎస్. రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో అవాలేరాజు కుటుంబ సభ్యులును జాతీయ, రాష్ట్ర రైతుసంఘం నేతలు పరామర్శించారు. అప్పలరాజునువిడుదల చేయకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. నక్కపల్లి మండలంలో కాలుష్య కారక పరిశ్రమలు ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్న రైతులు, మత్స్యకార్మికులు కు అండగా పోరాటంచేస్తున్న రైతు సంఘం నాయుకుడును తప్పుడుకేసులుతో జైల్లో పెట్టి బలవంతంగా భూములులాక్కోనేందుకు ప్రభుత్వం యత్నం చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వాలు బలవంతంగా పేదలుభూములను లాక్కొని కార్పొరేట్ సంస్థలుకు దారదత్తం చేస్తున్నాయనిఅన్నారు. వీటిని వ్యతిరేకించే వారిపై తప్పుడుకేసులు తో జైలుకు పంపుతున్నారన్నారు. అప్పలరాజుకు అండగా ఉంటామని, ఆయననువిడుదల చేసేవరుకు పోరాడతామని నేతలు హామి ఇచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రిఅప్పారావుఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు క ృష?న్, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్, ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. స్థానిక నేతలు ఎం రాజేష్, ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## సామాన్యులకు చేరుతున్న మాతృభూమి సేవలు: డాక్టర్ రామారావు



**విజయనగరం (మనసులోమాట) జనవరి 2:** జిల్లాలో ప్రారంభమైన మాతృభూమి సేవాసంఘం సేవలు పెద్ద సంఖ్యలో సామాన్యులకు చేరుతున్నాయని సుఖీభవ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.ఎస్.రామారావు అన్నారు శుక్రవారం లోక్ సత్తా కార్యాలయంలో మాత ృభూమి సేవాసంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ప్రజా సమస్యలపై నిత్యం పనిచేస్తున్నారని,రక్తదాన శిబిరాలు నిత్యం నిర్వహిస్తున్నారని అభినందించారు లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ మాత ృభూమి సేవలు ఉత్తరాంధ్ర కి చేరుకున్నాయని,ముక్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రముఖమైన సేవలు అందిస్తున్నారని అనంతగిరి ఆసుపత్రిలో ప్రతి నెలా ఒక రోజున గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందచేస్తున్నారని, పేద విద్యార్థులకు కావాల్సిన పరికరాలు కొని అందిస్తున్నారని జిల్లాలో గోపి నాయకత్వం లో పలు స్వఛ్ఛంద సంస్థలు చురుకుగా పనిచేస్తున్నాయని, ప్రజా సమస్యలపై ఒక ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చెయ్యడంలో మాత ృభూమి సేవా సంఘం విజయం సాధించింది కొనియాడారు, ఈ సమావేశంలో మాత ృభూమి సేవా సంఘం వ్యవస్థాపకుడు ఇప్పలవలస గోపాలరావు, ఎన్.వి.ఎన్.బ్లడ్ బ్యాంక్ అధినేత తాడేపల్లి నాగేశ్వరరావు, తాట్రాజు రాజారావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4న అమరావతి పార్కులో హిందూ సమ్మేళనం



**గాజువాక (మనసులోమాట)జనవరి 2** .. గాజువాక:-రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీనగర్ బస్తీ,చినగంట్యాడ మడలం ఆధ్వర్యంలో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలంటూ స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు భాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ మేరకు భాజపా,ఆర్ఎస్ఎస్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచేలా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హిందువులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి అంతా ఐక్యమత్యంతో చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకకు అందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఈ నెల 4 వ తేదీ ఆదివారం, మధ్యాహ్నం 3 గంటలకు గాజువాక,ఉడాకోలనీ ఫేజ్-2,అమరావతి పార్కులో జరిగే సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత సభ్యులు యుగంధర్ ముఖ్య వక్తగా హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,బీజేపీ నాయకులు దీనంకొండ క ృషంరాజు,ఆర్ఎస్ఎస్ జగదీష్,సంతోష్,తెదేపా నాయకులు అక్కిన లక్ష్మణరావు,కొయిలాడ శంకరరావు, డీవీ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన




**అనకాపల్లి రూరల్ జనవరి 2 (మనసులో మాట):** అన్నవరం సత్య దేవుని సన్నిధిలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఏర్పాటుచేసిన పలు సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు నిర్వహించిన న ృత్య ప్రదర్శనలు ప్రశంసలు అందుకున్నాయి. తోటాడ పరిసర గ్రామాలకు చెందిన పలువురు చిన్నారులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు న ృత్య ప్రదర్శన ప్రదర్శించారు. విద్యార్థినులు మల్ల స్వాతి, మల్ల తనుశ్రీ, మద్దాల పార్ధు, కె.వి హేమావతి, పెంటకోట గీతాశ్రీ, కుసుమ, లలిత, బిశెట్టి కుందన, మల్ల జిషితశ్రీ, కర్రి సంవిక, మల్ల ఆకర్ష, బుద్ధ వైశాలి, ఈతలపాక లాస్య, శ్రీవెన్నెల వర్షిని తదితరులకు ఆలయ ఈవో త్రినాధరావు, పీఆర్వో గణపతి శాలువా కప్పి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ విద్యార్థులు అనేక ఆధ్యాత్మిక, సాంస్క ృతిక కార్యక్రమాలలో పాల్గొని పలువురు ప్రశంసలు అందుకోవడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రోత్సాహకులు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఆళ్ల సతీష్, న ృత్య ఉపాధ్యాయురాలు భూమిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 87వ వార్డ్ లో రేషన్ కార్డుదారులకు రాగులు రూ.20 కే కేజీ గోధుమపిండి పంపిణీ

**గాజువాక (మనసులోమాట) జనవరి 2..** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా రేషన్ డిపోలలో రేషన్ కార్డు దారులకు గోధుమపిండి మరియు రాగులు పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా 87వ వార్డు పరిధిలో ఉన్న రేషన్ డిపోల్లో గోధుమ పిండి మరియు రాగులు పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్) పాల్గొని లబ్ధిదారులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భగా మాట్లాడుతూ నూతన సంవత్సరం కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కేజీ గోధుమపిండి 20 రూపాయలకే అందజేయడం జరుగుతుందని. ఈ పంపిణీ పరంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు, ప్రగడ దానయ్య,పి. పెంటయ్య, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, మల్లా రాము,వై. భాస్కరరావు,కణితి ఈశ్వరరావు, కదుపుట్ల శ్రీను,అప్పలనాయుడు, రేషన్ డీలర్స్ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద గుమ్మూలూరులో భూ రీ సర్వే ప్రారంభం



**ఎస్. రాయవరం, జనవరి 2,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మూలూరు గ్రామంలో భూములు రీసర్వే పనులను మాజీ ఎంపిపి వై. వినోద్ రాజు ప్రారంభించారు.నీలాద్రిపురం వద్ద కొబ్బరికాయ కొట్టి సర్వేపనులకు శ్రీకారం చుట్టారం.ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా భూములు రీసర్వే చేపట్టింది. రీసర్వే సందర్భగా రైతులు తమభూములు వద్ద ఉండి సర్వే సిబ్బందికి సహకరించాలని వినోద్ రాజు సూచించారు. ఈ కార్యక్రమం లోమండల సర్వేయరు మూర్తి, విఅర్ ఓ నూకరాజు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో భూముల రీ సర్వే



కోటవురట్ల (మనసులో మాట) జనవరి 2:కోటవురట్ల మండలంలో గొట్టివాడ, కొడవటిపూడి, పీకే పల్లి గ్రామాల్లో భూముల రీసర్వే శుక్రవారం ప్రారంభమైంది. గొట్టివాడలో తహశీల్దార్ తిరుమలబాబు, పీకే పల్లిలో ఎంపీటీసీ శ్రీను ప్రారంభించారు. భూముల రీసర్వేతో రైతుల సమస్యలు,భూవివాదాలు పరిష్కారం అవుతాయన్నారు. మూడవ విడత ఈ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. సిబ్బంది సకాలంలో సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే నివేదికను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు.సర్వే అనంతరం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామన్నారు. వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

## పాయకరావుపేట మాజీ శాసనసభ్యురాలు గంటెల సుమన కన్నుమూత

### - నివాళులర్పించిన నేతలు



**ఎస్. రాయవరం, జనవరి2, (మనసులో మాట):** పాయకరావుపేట నియోజక వర్గ మాజీ శాసన సభ్యురాలు, నియోజకవర్గ ప్రజల సుపరిచయరాలు గంటెల సుమన విశాఖలోని ప్రవేటు ఆసుపత్రి శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. పాయకరావు పేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా మొదటిసారి సుమన శాసన సభ్యురాలుగా ఎన్నికయ్యారు. అనంతర పరిణామాలు తో ఏడాదిన్నరకే ఆమె పదవిని కోల్పవలిసివచ్చింది.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 1989,1994,1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గా పాయకరావుపేట నుండి పోటీచేసి పరాజయం పొందారు.కాంగ్రెస్ పార్టీనివీడి 2004లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. తిరిగి 2012 ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీచేసి మరోసారిపరాజయం సవిచూడవలిసి వచ్చింది. ప్రజలుకు సేవచేసేందుకు రాజకీయాలు కలిసిరాకపోవటంతో ఆమె ప్రియదర్శిని సర్వీసు అర్గనైజేషన్ పేరుతో ఒక స్వచ్చంద సేవాసంస్థను స్థాపించి పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. వ ృద్ధాశ్రమం, దివ్యాంగులుఅయిన బాలబాలికల రెసిడెన్సియల్ పాఠశాల, బాలకార్మికపాఠశాలలు, రాత్రివిద్యా(అనియతవద్యా) పాఠశాలలతోపాటు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుచేసి పలువురుకు ఉపాధికల్పించారు.విశాఖలో నివసిస్తున్న సుమన ఇటీవల అనారోగ్యం కు గురికావటంతో ప్రవేట్ హాస్పటల్ చేరివైద్యం పొందుతూ శుక్రవారం మ ృతి చెందారు. గంటెల సుమన మృతి పట్లపలువురు ఆమె పార్థివ దేహంను సందర్శించి నివాళులర్పించారు. ఆమె మ ృతి పట్ల రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు. వైసిపి నేత మైలారుశ్రీనివాసరావు, ఎ. నూకినాయుడు, డి సాయి వెంకటరమణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ జి. గోవిందరావుతోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేసారు.మూడవ తెదీ శనివారం విశాఖ లో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## లెక్కల మామయ్య తరగతులను వినియోగించుకోండి

### జెవివి జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్

**విజయనగరం (మనసులోమాట) జనవరి 2:** విజయనగరం కార్పొరేషన్ పరిధిలో గల గురజాడ పాఠశాలలో ఈనెల 4వ తేదీన లెక్కల మామయ్యగా ప్రసిద్ధి చెందిన, లెక్కల ఉపాధ్యాయుడు చంద్రయ్యతో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు మ్యాథమెటిక్స్ ను సులభమైన పద్ధతులు ఏ విధంగా నేర్పించాలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడునని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడునని, ఈ అవకాశాన్ని ఉమ్మడి విజయనగరం జిల్లాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొనే వారికి భోజన వసతని కల్పిస్తున్నట్లు చెప్పారు.

## 7న కొత్తపెంటలో దేవానంద స్వామీజీ ఆరాధన మహోత్సవం

- దేశవ్యాప్తంగా స్వామీజీ భక్తులు, శిష్యులు రాక
- భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు



**దేవరాపల్లి, జనవరి 2, (మనసులో మాట) :** సద్గురు దేవానంద సరస్వతీ స్వామీజీ మహారాజ్( రిషికేశ్ ) 26వ పుణ్య తిథి ఆరాధన మహోత్సవాలను మండలంలోని కొత్తపెంటలో ఈ నెల 7న వైభవంగా నిర్వహించనున్నట్లు సద్గురు దేవానంద దివ్య జీవన్ ట్రస్టు సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి పూజలు, భజన కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమై, ఆఖరి రోజు 7న ముగుస్తాయన్నారు. బుధవారం పుణ్యతిథి ఆరాధన మహోత్సవానికి దేశ వ్యాప్తంగా స్వామీజీ భక్తులు, శిష్యులు, సాధు సత్పురుషులు అధిక సంఖ్యలో తరలిరానున్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ ఆశ్రమాన్ని ముస్తాబు చేస్తున్నారు. ముగింపు రోజున పతాక ఆవిష్కరణ, నగర సంకీర్తన, గీత పారాయణం, మహాత్ముల ప్రవచనములు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు హాజరవుతారన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవానందాశ్రమం నిర్వాహకులు కోరారు.

## మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన మృతి



**పాయకరావుపేట జనవరి 2 మనసులో మాట..** పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన(68) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న గంటెల సుమన విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ నుంచి పాయకరావుపేట ఎమ్మెల్యేగా 1983లో మొదటిసారి గెలిచారు. అనంతరం సుమన కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయకరావుపేట నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆమె మృతి పట్ల రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పాయకరావుపేటకు చెందిన నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురి అరెస్ట్



**నర్సీపట్నం రూరల్, జనవరి 2, ( మనసులో మాట) :** ఉన్నతాధికారుల ఆదేశాలపై గంజాయి తదితర మత్తు పదార్థాల రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల పలుచోట్ల గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకుని కేసులు నమోదు చేశారు. తాజాగా శుక్రవారం నర్సీపట్నం రూరల్ సీఐ ఆధ్వర్యంలో గొలుగొండ పోలీసులు గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ అందించిన వివరాల ప్రకారం, తనకు ముందుగా అందిన సమాచారంతో గొలుగొండ ఎస్ ఐ పి రామారావు తన సిబ్బందితో గొలుగొండ మండలం ఏటి గైరంపేట గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో దౌనూరు వైపు నుండి బ్యాగులతో నడుచుకుంటూ వస్తున్న ముగ్గురు వ్యక్తులను అనుమానం వచ్చి వారి బ్యాగులను తనిఖీ చేయగా 2 కేజీల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనలో ఏలూరు జిల్లాకు చెందిన దాసరి ప్రశాంత్ కుమార్ (30), తుపాకుల హరీష్ కుమార్ (22), కొవ్వూరి సుమంత్ (25) లను అరెస్టు చేసి ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని రూరల్ సీఐ తెలిపారు. ముద్దాయిలకు గంజాయి సేవించే అలవాటు ఉందని, వీరు ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి కొనుగోలు చేసి స్వీయ వినియోగం కోసం తీసుకు వెళుతున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. అంతేకాక గతంలో కూడా గంజాయి కేసుల్లో అరెస్టు అయినట్లు రికార్డుల ద్వారా నిర్ధారణ అయిందని సీఐ రేవతమ్మ తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**విజయనగరం (మనసులోమాట) జనవరి 2:** మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల, మహారాజ ప్రభుత్వ సంస్కృత కళా కళాశాల విజయనగరం ఆవరణలో శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు శ్రీ పైడిమాంబ యూత్ అసోసియేషన్ వారి ఉమ్మడి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంశుక్రవారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రాచార్యులు సభాధ్యక్షులు డాక్టర్ జి జనార్ధన్ నాయుడు మరియు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రాచార్యులు అవయవ దాన ప్రాముఖ్యతను వివరించడంతోపాటు వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు. పరీక్షల జరిగిన అనంతరం చూపు దోషాలు ఉన్నా విద్యార్థినీ విద్యార్థులను తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి పంపిస్తామని ప్రాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కిలపర్తి మాధురి సుధా సభను ఉద్దేశించి సరైన సమయంలో వైద్య సేవలను వినియోగించుకోవాలని... పోషకాహార లోపం లేని ఆహార సమతుల్యతను పాటించాలని హెల్త్ క్యాంప్స్ ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ రాజేష్ నేత్ర వైద్యులు డాక్టర్ లహరి ఈ కార్యక్రమంలో పాల్గొని 100 మంది విద్యార్థినీ విద్యార్థులను కళాశాల బోధన బోధ నేతర సిబ్బందిని పరీక్షించి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమమును చేపట్టారు..

### తోటాడ పంచాయితీలో

# రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

### పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ దొడ్డిమంగవేణి కోటేశ్వరరావు



**మునగపాక, జనవరి 2, మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతులు లకు పాస్ బుక్ ల పంపిణీ.. తోటాడ సచివాలయం లో.. ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులుమాట్లాడుతూ గత ప్రభుత్వం కాలం లో జగన్ బొమ్మలతో పాస్ పుస్తకాలు ఇవ్వడం సర్వేలలో కూడా తప్పులు దొర్లడం వలన.. వాటన్నిటీ సవరించే వీలుగాఎటువంటి రాజకీయ నాయకుల బొమ్మలు పాస్ పుస్తకాలు మీద లేకుండా.. రైతులు కు కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాజముద్ర తో రైతులు అందరికీ పాస్ పుస్తకాలు సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో ప్రారంభించడం జరిగింది. తోటాడ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి దొడ్డి మంగవేణీ కోటేశ్వరరావు.. ఎంపీటీసీ కెవెంకట లక్ష్మి లక్ష్మి,కూటమి నాయకులు దొడ్డి రమేష్, పోలమరశెట్టి మురళి, ఆళ్ల వెంకటేష్,సీపీఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, సచివాలయం సిబ్బంది వీఆర్వోలు శ్రీమంతుల కన్నారావు రైతులు పాల్గొన్నారు.

# గిరిపుత్రులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### - ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా.

### ఎన్ఐటి సీటు సాధించిన గిరిజన విద్యార్థికి ల్యాప్‌టాప్ పంపిణీ




**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) రూరల్, జనవరి 2 (మనసులో మాట)..** గిరిజన ప్రాంతాల విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా పిలుపునిచ్చారు. 2025లో నిర్వహించిన ఎన్ఐటి ( ఎన్ఐటి ) ప్రవేశ పరీక్షల్లో అదుతే ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థిని ఐటీడీఏ పాడేరు కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతగిరి మండలం, కొత్తూరు పంచాయతీ, శివలింగపురం గ్రామానికి చెందిన శెట్టి వెంకట్రావు కుమారుడు శెట్టి అఖిల్ మన్యం జిల్లా (పార్వతీపురం) జోగంపేటలో ఇంటర్ ఎంపీసీ చదివి 911 మార్కులు సాధించారు. 2025లో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో 96 శాతం మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ ప్రతిభ ఆధారంగా విద్యార్థి అస్సాం రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్ ఐ టి సిల్చార్)లో బీ.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎసి ) విభాగంలో సీటు దక్కించుకున్నారు. శుక్రవారం ఉదయం ఐటీడీఏ పాడేరు కార్యాలయంలో విద్యార్థికి ఉన్నత చదువుల సమయంలో సాంకేతిక అడ్డంకులు తలెత్తకూడదనే ఉద్దేశంతో ఐటీడీఏ తరపున ప్రాజెక్ట్ అధికారి ఉచితంగా ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తిరుమణి శ్రీపూజా మాట్లాడుతూ, “గిరిజన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉంది. సరైన ప్రోత్సాహం లభిస్తే వారు గ్లోబల్ స్థాయిలో రాణించగలరు. అస్సాం ఎన్ఐటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించడం గిరిజన ప్రాంతాలకే గర్వకారణం” అని అన్నారు. చదువులో ప్రతిభ చూపే విద్యార్థులకు ప్రభుత్వం, ఐటీడీఏ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి (పీవీటీజీ) వెంకటేశ్వరరావు, పరిపాలన అధికారి హేమలత పాల్గొన్నారు.


# ఎరువుల కోసం రైతులు పరుగో పరుగు

### ఉదయం నుండి ఎరువులు కోసం క్యూలైన్లో రైతులు





**మునగపాక, జనవరి 2, మనసులో మాట..** చాలా కాలంగా యూరియా ఎరువు రైతులకు అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం ఎరువులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల కేంద్రం మనవపాక రైతు భరోసా కేంద్ర వద్ద ఉదయం ఏడు గంటలకే రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. రైతులు ఎరువులు తీసుకోవడానికి స్వల్పంగా తోపులాట జరిగింది. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని, మండలంలో తిమ్మరాజుపేట రైతు భరోసా కేంద్రానికి 12 మెట్రిక్ టన్నులు, నాగులపల్లి కి 12 మెట్రిక్ టన్నులు, తోటాడ రైతు భరోసా కేంద్రానికి 12 మెట్రిక్ టన్నులు, మునగపాక రైతు భరోసా కేంద్రానికి 12 మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారిని జోత్స్న కుమారి తెలిపారు. రైతుల తోపులాట ఎక్కువ కావడంతో మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి విల్లూరి నూకనరసింగరావు, మునగపాక రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, మునగపాక రైతు సంఘం కార్యదర్శి దాడి శివ తదితరులు రైతులను క్యూ లైన్ లో పెట్టి అందరికీ అందేలాగా చర్యలు చేపట్టారు.




# 4న డ్యాన్స్ ఫెస్టివల్

**విజయనగరం :(మనసులోమాట ): జనవరి 2::**ఈనెల 4వ తేదీ ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో డాన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .లంక వీధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ప్రతులను గేట్ అధ్యక్షురాలు పెనుమజ్జి విజయలక్ష్మితో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రముఖ నృత్య దర్శకుడు బెల్లాన రాజు కొరియోగ్రాఫర్ గా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గీతాంజలి పాఠశాల తో కలిపి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నాలుగో తేదీ ఉదయం 10 గంటల నుండి కేఎల్ పురం పావని నగర్ లో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన డాన్స్ ఫెస్టివల్ కు హాజరు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో లాస్య డాన్స్ స్టూడియో అధినేత బెల్లాన రాజు ,గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు ,డైరెక్టర్ రాజేష్ ,ప్రిన్సిపల్ మల్లిక,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## చూచుకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, జనవరి 2, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం చూచుకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకృతి సహకరించి అంచనాలకు మించి వరి పంట పండిందని, అయితే రైతుల నుండి వరి పంటను కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల్లో వారి అకౌంట్లో నగదు జమ అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన బాధ్యత తీసుకుందని ఈ సందర్భంగా రైతులకు సుందర్ విజయకుమార్ భరోసా పలికారు. రైతులంతా సకాలంలో వరుణుర్పులు చేపట్టి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మండల వ్యవసాయ అధికారిని జోష్నకుమారి, మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు, కోయిలాడ దశావతారం, కాండ్రేగుల పరదేశిరావు, కాండ్రేగుల నూకప్పారావు, సూరిశెట్టి శివ, కాండ్రేగుల నాయుడు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**దేవరాపల్లి, జనవరి 2, (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సర్వే నిర్వహించి రైతులకు నూతన పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని కాశీపురం, కాశీపతిరాజు పురం, నాగయ్య పేట, సీతంపేట గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. లక్ష్మీదేవి రైతులకు 735 నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి పూర్తి భద్రత, పారదర్శకత కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. నూతన పట్టా పాస్ పుస్తకం ద్వారా రైతు భూమి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయబడతాయని, ఇకపై భూమి మార్పులు, చేర్పులకు అవకాశం లేకుండా ప్రతి మడికి ప్రత్యేకంగా ఎల్పిఎం నెంబర్ కేటాయించామని వివరించారు. దీనివల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టా పాస్ పుస్తకం రైతుకు ఒక చట్టబద్ధమైన ఆధార పత్రంగా ఉపయోగపడుతుందని, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, బీమా సౌకర్యాలు పొందేందుకు ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భూమిపై రైతు హక్కులను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు భద్రత కల్పించే పత్రంగా ఈ పాస్ పుస్తకం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపేట, కాశీపురం సర్పంచులు కర్రి పుష్ప, దేముళ్ళు, ఆదిరెడ్డి వరలక్ష్మి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కర్రి సింహాద్రి నాయుడు, ఉప సర్పంచ్ జక్కాన సత్తిబాబు, కొట్టాడ రవి, కొమ్మినేని కృష?, తమటపు రాధ, వీఆర్వోలు కాసప్ప, జానకి తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రారంభం



**చీడికాడ, జనవరి 2, (మనసులో మాట)** మండలంలో వీరభద్ర పేట గ్రామంలో శుక్రవారం రీ సర్వే ప్రారంభమైంది ఈ రీ సర్వేను సర్పంచ్ వంటాకు నరసింహమూర్తి ప్రారంభించారు. సర్పంచ్ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నతాధికారు ఆదేశాల మేరకు ఈ సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబ్బవరపు అనుకుమారి గంగు నాయుడు టిడిపి నాయకులు వంటాకు కుమార్ పల్లె రాజుబాబు సబ్బవరపు ఎరికునాయుడు విఆర్వో అప్పారావు సర్వేయారు దివ్య రైతులు పాల్గొన్నారు



## గురజాడ గృహ పునరుద్ధరణకు రూ.12.05 లక్షలు మంజూరు

### ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం,(మనసులోమాట) జనవరి 2:** తెలుగు జాతికి గర్వకారణమైన ప్రముఖ సంఘసంస్కర్త, సాహిత్య యుగపురుషుడు గురజాడ అప్పారావు చారిత్రక గృహాన్ని సాంస్కృతిక వారసత్వ సంపదగా భావించి దాని పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురజాడ చారిత్రక గృహానికి తగిన రక్షణ లేక ఆకతాయిలు లోపలికి ప్రవేశిస్తున్నారనే విషయాన్ని గురజాడ వారసులు వెంకట ప్రసాద్, ఇందిరా దంపతులు ఈ నెల 25న తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. దీనిపై తాను వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్యతో చర్చించామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఇంజనీర్ గురజాడ గృహాన్ని పరిశీలించి అంచనాలు రూపొందించగా, వాటిని పరిశీలించిన అనంతరం గృహ పునరుద్ధరణ, భద్రత చర్యల కోసం మొత్తం రూ.12.05 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయ్యిందని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురజాడ గృహం కేవలం ఒక నివాసం మాత్రమే కాకుండా తెలుగు సాహిత్య, సామాజిక చైతన్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నిధులతో టాయిలెట్ నిర్మాణం, పైకప్పు వాటర్‌ప్రూఫ్ మరమ్మత్తులు, అంతర్గత–బాహ్య రంగుల పనులు చేపడతామని చెప్పారు. తలుపులు, కిటికీల ఎనామెల్ పెయింటింగ్, ప్రహరీ గోడపై బార్బ్ వైర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పాత గోడ గడియారం మరమ్మత్తులు, ఓపెన్ ఏరియా అభివృద్ధి పనులు జరుగుతాయని, విద్యుత్ వ్యవస్థను సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్‌కు మార్చడం జరుగుతుందని వివరించారు. ఈ గృహం కలకాలం నిలిచి గురజాడ ఆలోచనలు, ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## నేడు శివ ముక్కోటి పర్వదినం

### గిరి కైలాస క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**పాడేరు రూరల్, జనవరి 2 (మనసులో మాట):** పాడేరు గిరి కైలాస క్షేత్రంలో నేడు శివ ముక్కోటి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు ఘనంగా జరగనున్నాయి. శనివారం పరమశివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం, పుష్య మాసంలో వచ్చే పౌర?మి తిథి కలిసివచ్చిన ఈ పవిత్ర దినాన్ని "శివ ముక్కోటి" పర్వదినంగా శైవ భక్తులు అత్యంత భక్తితో జరుపుకుంటారు. ఈ రోజున పరమశివుడు తాండవ స్వరూపం, నటరాజ స్వరూపంగా దర్శనమిచ్చి భక్తులకు ఆయుష్షు, ఆరోగ్యం, అష్టైశ్వర్య సిద్ధులను అనుగ్రహిస్తాడని భక్తుల విశ్వాసం. అతి పురాతనమైన గిరి కైలాస క్షేత్రానికి ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర గిరి కైలాస క్షేత్రం, పాడేరు

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

### సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి - పీజీఆర్ఎస్‌కు 79 అర్జీలు



**ఏఎస్ఆర్ జిల్లా (పాడేరు) జనవరి 02 (మనసులో మాట):** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పాడేరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వివిధ మండలాల నుంచి మొత్తం 79 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జి ఆర్డీఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు సంయుక్తంగా అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు పంపించి తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. అధికారులు అలసత్వం వీడాలని, ముఖ్యంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, డీఆర్డీఏకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీదారులు తమ ఫిర్యాదుల స్థితిగతులు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని, అలాగే %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అంతర్గత రహదారులు, గ్రామాల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఉన్న అనుసంధాన మార్గాల స్థితిగతులపై గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే చేసి నివేదికలు రూపొందించాలని జిల్లా సర్వే, రెవెన్యూ, ఐటిడిఏ ఇంజనీరింగ్, పంచాయతీరాజ్, రోడ్లు%-- %భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వీకరించిన ముఖ్య వినతులు అనంతగిరి మండలం జీనబాడు గ్రామానికి చెందిన గాలి పార్వతమ్మ, తన కుమారుడు గాలి అప్పలరాజు (23) రైవాడ జలాశయంలో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబానికి ఉపాధి, భృతి కల్పించాలని విజ్ఞప్తి. హుకుంపేట మండలం బి.బొడ్డు పుట్టు గ్రామంలో పంచాయతీ భవనం నిర్మించాలని కొండిభ. సింహాచలం వినతి. పెదబయలు మండలం తాడిపుట్టు గ్రామంలో సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, కాఫీ తోటలను పశువుల నుంచి రక్షించాలని కె. బసవన్న, పి. ప్రసాద్ కోరారు. తారాబు జలపాత ప్రాంతం అభివృద్ధి, స్థానికులకు ఉపాధి కల్పించడంతో పాటు ఇంజరి%--%తారాబు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని సూరి రాముడు తదితరులు వినతి. సీగరి పంచాయతీ బయలు వీధి నుంచి సీగరి వరకు సీసీ రోడ్డు నిర్మించాలని సిద్ది ఈశ్వరరావు, మత్స్యరాజు కోరారు. హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ పరిధిలో సిమిలిగూడ%-- %పెట్టగూడ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పాంగి వెంకటరావు విజ్ఞప్తి. పాడేరు, హుకుంపేట, పెదబయలు మండలాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, పెన్షన్లు మంజూరు చేయాలని ఆదివాసీ మహాసభకు చెందిన కె. ధనలక్ష్మి దరఖాస్తు. కొయ్యూరు మండలం గింజరి గ్రామంలో ఐదో తరగతి వరకు పాఠశాల మంజూరు చేయాలని దేవర అప్పారావు, ఎం. సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె. పరిమళ, భూగర్భజల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, డీఆర్డీఏ పీడీ వి. మురళీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష?మూర్తి నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి సూర్యారావు, జిల్లా పరిశ్రమల శాఖాధికారి ఆర్.వి. రమణారావు, ఆర్అండ్‌బీ ఈఈ బాలసుందరబాబు, డీపీవో కె.పి. చంద్రశేఖర్, తదితర జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆయుష్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు



**దేవరాపల్లి, జనవరి 2 (మనసులో మాట) :** స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి (ఆయుష్)కి సొంత భవనం త్వరలో సమకూరనుంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కొంత స్థలాన్ని నూతన భవన నిర్మాణానికి కేటాయించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి ఎంపీడీఓ పూర్వ భవనం (పాత భవనం)లో నడుస్తోంది. ఇక్కడ పనిచేసే ఆయుర్వేద వైద్యాధికారి ఎనిమిదేళ్ల క్రిందట బదిలీ అయ్యారు. అప్పటి నుంచి 2022 వరకు దిగువ స్థాయి సిబ్బందితో నడిపించారు. ఆ తరువాత ఆ సిబ్బంది బదిలీ కావడంతో ఆసుపత్రి మూతపడింది. దీనిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయుష్ వైద్యానికి తిరిగి జవసత్వాలు వచ్చాయి. కొత్త వైద్యులతో పాటు సిబ్బందిని నియమించారు. దీంతో ఈ ఆసుపత్రి గత ఏడాది జనవరి 11న పునఃప్రారంభమయ్యింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పాడుబడిన భవనంలో దీనిని ప్రారంభించగా, దానిని ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయ భవనంలోకి మార్చారు ఈ ఆసుపత్రికి శాశ్వత భవనం కోసం కేంద్రప్రభుత్వం ఆయుష్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేసింది. నూతన భవన నిర్మాణ స్థలాన్ని ఆయుష్ డీఈఈ పి మన్మధరావు, ఏఈఈ బి. సంజయ్ నాయుడు, ఆయుర్వేద వైద్యాధికారిణి జి గ్రీష్మ తదితరులు శుక్రవారం పరిశీలించారు. అనంతరం డీఈఈ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులకు సంబంధించి మార్కింగ్ ఇచ్చామన్నారు. పనులు వెంటనే ప్రారంభిస్తామన్నారు. మార్చిలోగా పూర్తి చెయ్యడానికి కృషి చేస్తామన్నారు. దీంతో పాటు కె.కోటపాడులో రూ.30 లక్షలు, గవరవరంలో రూ.30 లక్షల వ్యయంతో నూతన భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

## హుకుంపేట గడికించుమండ పంచాయితీల సమస్యలు ఎంపీ దృష్టికి

### త్రాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు సదుపాయాలు కల్పించాలి



**హుకుంపేట నవంబర్ 02 (మనసుల మాట)..** హుకుంపేట మండలంలోని గడికించుమండ, హుకుంపేట పంచాయితీల్లో నెలకొన్న దీరెకాలిక ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ అరకు ఎంపీ డా. గుమ్మా తనుజారాణికి ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష?రావు గ్రామస్తులు కే. కృష?రావు, కొండమ్మలతో కలిసి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని అందజేశారు.
అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గడికించుమండ పంచాయితీ దొంతురాయి గ్రామంలో త్రాగునీరు సక్రమంగా అందడం లేదని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలు వస్తే వర్షపు నీరు ఇండ్లలోకి చేరుతున్న పరిస్థితి నెలకొని ఉందన్నారు.
అలాగే మండల కేంద్రం హుకుంపేట పంచాయితీ పరిధిలోని మొదమాంబ కాలనీ, సీపీఎం కాలనీ, నిలగడ్డ వీధి ప్రాంతాలకు గత ఐదేళ్లుగా సురక్షితమైన త్రాగునీరు అందడంలేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు ఈ సమస్యలపై ఏమాత్రం దృష్టి సారించకపోవడం వల్లే ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓలకు తెలియజేసినా స్పందన లేదని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.
త్రాగునీటి సమస్యపై 07-11-2025న ఐటిడిఏలో జరిగిన గ్రీవెన్స్ (పీ.జీ.ఆర్.ఎస్) కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఫిర్యాదు చేస్తే, హడావుడిగా బోర్లు తవ్వి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. పీ.జీ.ఆర్.ఎస్‌లో సమస్యలు తక్షణ పరిష్కారం అంటూ జిల్లా కలెక్టర్, జేసీలు, పీఓలు చేసే మీడియా ప్రకటనలే తప్ప ప్రజా సమస్యలు వాస్తవంగా పరిష్కారం కావడం లేదన్నారు.
మండల కేంద్రంలో ప్రధాన రహదారి నుంచి పీహెచ్‌సీకి వెళ్లే దారిలో సీసీ రోడ్డు లేక నిత్యం వ్యాధిగ్రస్తులు, జూనియర్ కళాశాల విద్యార్థినులు నడక మార్గాన రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని ఎన్నిసార్లు కోరినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదన్నారు.
అదేవిధంగా మండల కేంద్రంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని, అడ్డుమండ రహదారికి ఆనుకుని ఉన్న డ్రైనేజీని పీకేసి కొత్తదాన్ని నిర్మించకుండా అర్ధాంతరంగా పనులు నిలిపివేశారని తెలిపారు. దీనిపై పంచాయితీ అధికారులు గానీ, మండల అధికారులు గానీ స్పందించకపోవడం వల్లే ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సురక్షితమైన త్రాగునీరు, మెరుగైన డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టి. రాంబాబు, సీహెచ్. సింహాచలం, పి. దొర, లింగమూర్తి, సూరిబాబు, ఈశ్వరరావు, లీలావతి, జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 9 నుండి జనసేన ఆధ్వర్యంలో నర్సీపట్నంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

## విజేతలకు రూ.1 లక్ష బహుమతులు



**నర్సీపట్నం రూరల్, జనవరి 2, ( మనసులో మాట) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నర్సీపట్నం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9, 10, 11 తేదీలలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు అప్పన ఎన్ ఎస్ జి దొరబాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సంక్రాంతి క్రీడా సంబరాలు పోస్టర్ ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ. 36 వేలు, రెండవ బహుమతి రూ. 27వేలు, మూడవ బహుమతి రూ 18వేలు, నాలుగవ బహుమతి రూ 12వేలు, మ్యాన్ ఆఫ్ సిరీస్ కు రూ 6వేలు అందించనున్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ,ఈ పోటీలలో జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, క్రీడాకారులలోని ప్రతిభా పాటవాలను జిల్లా స్థాయిలో కనపరచుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన క్రీడాకారులను కోరారు. ఈనెల తొమ్మిదినే నర్సీపట్నంలో సంక్రాంతి పండుగ ఆరంభమయ్యిందనిపించేలా ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనే టీములు ఈనెల 8 మధ్యాహ్నం లోగా 9849572230, 9866846194, 9849533983 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, సమిరెడ్డి కిరణ్, చొప్పా నానాజీ, తాతబాబు, పూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపాలెం గ్రామ సభలో ఎమ్మెల్యే చేతుల మీదుగా డిజిటల్ పాస్ పుస్తకాలు

**రోలుగుంట మనసులో మాట, జనవరి 02..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొండపాలెం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా గ్రామంలో తాసిల్దార్ నాగమ్మ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు డిజిటల్ పాస్పుస్తకాలు పంపిణీ చేయబడ్డాయి. గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు భూరికార్డుల డిజిటలైజేషన్ ద్వారా రైతుల భూహక్కులు సురక్షితమవుతాయని, రీసర్వే తప్పులు సరిచేసి ఉచితంగా కొత్త పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ నాగమ్మ మాట్లాడుతూ, లైవ్ వెబ్ ల్యాండ్ పోర్టల్ ఆధారంగా తయారైన ఈ పాస్పుస్తకాలు తప్పులు లేకుండా ఉంటాయని, రైతులు బ్యాంకు రుణాలు సులభంగా పొందవచ్చని, మార్పులకు ఉచిత సౌకర్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ పంచాడు చంద్ర, కొండ పాలెం ప్రెసిడెంట్ బంటు చిరంజీవి, రోలు గుంట ఎంపీటీసీ సుర్ల రామకృష?, మండల మాజీ అధ్యక్షుడు గుమ్ములూరు చంద్రమౌళి, మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

### జనవరి 4 చలో విశాఖ కు కార్మికులు తరలి రావాలి, సిఐటియు మండల కన్వీనర్ సోమ నాయుడు పిలుపు



**అచ్చుతాపురం జనవరి 2 మనసులో మాట..** ఈరోజు ఎస్ఇజెడ్,బ్రాండ్ఎక్స్ పరిశ్రమల కార్మికులు విశాఖపట్నంలో జరిగే సిఐటియు బహిరంగ సభకు తరలిరావాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారానికి సిఐటియు అఖిలభారత మహాసభలు ముగింపు సందర్భంగా చలో విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి భారీ ర్యాలీ మున్సిపల్ స్టేడియం టౌన్ కొత్త రోడ్డు వద్ద లక్షలాది మందితో జరిగే సిఐటియు బహిరంగ సభ కు వేలాదిగా కార్మికులు తరలి రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేస్తారని ,లేబర్ కోడ్స్ రద్దు కొరకు కార్మికులంతా ఏకమై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందవరపు నారాయణరావు, కె రమణ, శనివాడ పొట్టినాయుడు, టక్కల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవా గరిడి మహిళలకు 30 జతల యూనిఫారం అందజేత

### గౌరీ సంఘం అధ్యక్షులు పోలమర శెట్టి ఆనందరావు చేతుల మీదుగా



**మునగపాక, జనవరి 2, మనసులో మాట అనకాపల్లి జిల్లా..** మునగపాక మండలం గవర్ల అనకాపల్లి గ్రామములో నూతనంగా ఏర్పాటుచేసిన మహిళా సేవ గరిడి మహిళ లకు గౌరీ సంక్షేమ సేవా సంఘం తోటాడ క్లస్టర్ వారి ఆధ్వర్యంలో 30 జతలు యూనిఫారం కొరకు గౌరీ సంఘం అధ్యక్షులు పొలమరిసెట్టి ఆనంద రావు చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరీ సేవా సంఘం తోటాడ క్లస్టర్ పి అనంద రావు మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు సేవా గరిడి నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట్, మాజీ ఎంపీటీసీ దాడి లత శ్రీనివాసరావు, పొలమరిశెట్టి నాగేశ్వరరావు, సుధాకర్, ఎం వి ఆర్ నాయుడు, దాడి రమణబాబు, దాడి జగప్పారావు, ఆళ్ల సూరిబాబు, పాల్గొనడం జరిగింది. తోటాడ క్లస్టర్ మహిళ సేవ గరిడి సభ్యులకు పొ లమరశెట్టి ఆనందరావుఅందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### పంచాయితీ పారిశుధ్య కార్మికులకు

## నిత్యవసర సరుకులు పంపిణీ

### ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



కసింకోట, జనవరి 2 (మనసులో మాట): చింతలపాలెం గ్రామ సచివాలయం పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష? జన్మదిన వారోత్సవాలలో భాగంగా అనేక కార్యక్రమాలు జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ మజ్జి నిరంజన్ కుమార్, మజ్జి కన్నబాబు, మాజీ సర్పంచ్ లు కర్రీ దుర్గ నాయుడు, మజ్జి సూర్యప్రకాష్, బుదిరెడ్డి చిట్టిబాబు, మజ్జి శ్రీకర్, జెర్రిపోతుల నూకు నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధనదిబ్బ పై ఆంక్షలు ఉల్లంఘన

రాంబిల్లి జనవరి 2 ( మనస్సులో మాట) అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని పాండవ గ ృహా వద్ద గల ధనదిబ్బపై ఉన్న ఆంక్షలు అధికారులు ఉల్లంఘిస్తూ యంత్రాలతో పనిచేయిస్తున్నారు. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేశారు. ధనదిబ్బ పైపున్న స్థూపాన్ని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు పరిశీలించి దాని ఆకారాన్ని నిలబెట్టడానికి 8 ఏళ్ల కిందట ఒక రూపాన్ని గ్రౌండ్ స్థాయిలోకి తీసుకొచ్చారు. పాండవ గ ృహా వరకు మెట్లు ఏర్పాటు చేశారు. అప్పటినుండి మళ్లీ ఎవరు ఇక్కడ అభివ ృద్ధి కార్యక్రమాలు చేయకపోవడంతో జంగిల్ పెరిగి పర్యటికులను ఆటంకాలు కలిగించే విధంగా తయారయింది. అయితే ఈ ప్రదేశంలో గత జూన్ 21వ తేదీన యోగ డే సందర్భంగా ఈ ప్రదేశాన్ని శుభ్రం చేశారు. అయితే ఈ ప్రాంతంలో ట్రక్కు లైన్ తో గాని యంత్రాలతో గాని పనిచేయరాదనే పెద్ద అంశాలు ఉన్నాయి. సుమారు మూడు దశాబ్దాల క్రిందట ధన దిబ్బ ఏరియాలో తవ్వకాల్లోని ముత్యాలు, ముత్యాల భరిణి ( 3కోట్ల )విలువ గలది లభ్యం కావడంతో అప్పటి నుండి ఈ ప్రాంతంలో ఎటువంటి యంత్రాల ను ఉపయోగించి పనులు చేయరాదని నిషేధ ఆజ్ఞలు పెట్టారు. అయితే ఈ ప్రాంతాన్ని భారీ యంత్రాల( ప్రోక్లైన్) తో పనులు చేయించి నిబంధనలను ఉల్లంఘించారనీ ఈ ప్రాంత వాసులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఈ ప్రాంతాల్లో భారీ యంత్రాలతో పనిచేయుచున్న వారిని ఆపించి నిబంధనలు అమలు జరిగేలా చూడాలని పలువురు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నారు.

### 4 న విశాఖపట్నం లో జరగనున్న సిఐటియు బహిరంగ సభను

# జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి శ్రీనివాసరావు, ఆర్. శంకరరావు పిలుపు



**అనకాపల్లి, జనవరి 2 (మనసులో మాట):** విశాఖపట్నంలో ఈనెల 4 న జరుగుతున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలకు అనకాపల్లి జిల్లా నుంచి సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి వి శ్రీనివాసరావు , ఆర్ శంకర్రావు, అంగన్వాడీ సంఘ ప్రతినిధి ఎం.నాగశేషు, విఓఎల యూనియన్ ప్రతినిధి సిహెచ్ రూపా దేవి పిలుపునిచ్చారు. ఉమ్మడి విశాఖపట్నంలో జరుగుతున్న ఈ మహాసభలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అఖిల భారత మహాసభలో అత్యంత ఉత్సాహభరితంగా జరుగుతున్నాయని దేశం నలు మూలలు నుంచి వచ్చిన ప్రతినిధులు అనేక అంశాలపై చర్చల్లో పాల్గొనడంతో పాటు భవిష్యత్తు కార్య చరణ పై మేధోమతను పడుతున్నారని వారు తెలియజేశారు.అలాగే అనకాపల్లి జిల్లాలో కార్మిక హక్కులకై , ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుంద న్నారు. మహాసభల్లో భాగంగా జనవరి 4న విశాఖపట్నంలో లక్షలాది మంది తో జరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 4 న మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి టౌన్ కొత్త రోడ్డు వద్ద గల మున్సిపల్ స్టేడియం వరకు భారీ కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతాయన్నారు. అనకాపల్లి జిల్లాలోని కార్మిక వర్గం అంతా బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు.

### రైతుల భూములపై పాలకుల ఫోటోలు ఎందుకు?

# రాజముద్రతోనే కొత్త పాస్ పుస్తకాలు

**- గత ఐదేళ్లలో భూ రికార్డులు చిందరవందర... - వాటిని సరిచేసే బాధ్యత మాదే**

**- నర్సీపట్నంలో పాస్ పుస్తకాల పంపిణీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**






**నర్సీపట్నం, జనవరి 2, ( మనసులో మాట) :** రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన 'రాజముద్ర'తోనే ఇకపై పాస్ పుస్తకాలు జారీ చేస్తామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. శుక్రవారం నర్సీపట్నం స్థానిక మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు ముద్రించి రైతులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. తాతల తండ్రుల నాటి నుంచి వస్తున్న రైతుల భూములకు, పాలకుల ఫోటోలు ముద్రించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధానానికి స్వస్తి పలుకుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 'రాజముద్ర' తో కూడిన పుస్తకాలను తీసుకువచ్చిందని తెలిపారు. కొత్తగా ఇస్తున్న పాస్ పుస్తకాలలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిం చామని స్పీకర్ తెలిపారు. ప్రతి పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని వివరించారు. దీనివల్ల రికార్డుల ట్యాంపరింగ్, ఒకరి భూమిని మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో భూ రీ-సర్వే కార్యక్రమం జరుగుతోందని, తప్పులన్నీ సరిదిద్ది రైతులకు న్యాయం చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఈ ఒక్కరోజే 16,209 పుస్తకాలు సిద్ధం చేశామని, ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాల యాల ద్వారా వారి గ్రామాలకే వచ్చి పాస్ పుస్తకాలు అంద జేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, జడ్పిటిసి రమణమ్మ, ఆర్డీవో వి.వి. రమణ, నాలుగు మండలాల తాసిల్దార్లు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు కోసం శిక్షణ

**- జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ శ్రీధర్**



**అనకాపల్లి రూరల్, జనవరి 2 (మనసులో మాట):** రైతాంగానికి మెరుగైన ఆధునిక సేవలు అందించడానికి అవగాహన సదస్సు తోడ్పడుతుందని జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ పి శ్రీధర్ అన్నారు. శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, వ్యవసాయ మండల విస్తరణ అధికారులు, వ్యవసాయ గ్రామ సహాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం ఆర్ కె వి వై రవి పంట 25 - 26 పథకం అమలులో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలి, పలువులు అడిగిన సందేహాలను నివ ృత్తి చేశారు. ప్రణాళికలు ఏ విధంగా తయారు చేయాలి, మంటలను ఏ విధంగా నమోదు చేయాలి, భూసార పరీక్షలు లో మట్టి నమూనా సేకరణ విధానం, రైతులు ఏ విధంగా ఎరువులను వాడాలి తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సి హెచ్ సుబ్రహ్మణ్యం, ఏవో పియుబి రంగాచారి, భూసార పరీక్షల ఏవో లీలావతి, జిల్లా కార్యాలయ ఏవో విటల్, కే మాధురి శరణ్య తదితర అధికారులు పాల్గొన్నారు. తేదీ 2- 01- 2026న జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి వారి ఆధ్వర్యంలో పీఎంఆర్కే వివై రబీ 2025 - 26 పథకం కింద రైతు సేవ కేంద్రం సిబ్బందికి డిపార్ట్మెంటల్ పథకాలు మరియు నాణ్యత నియంత్రణపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ .శ్రీధర్ గారు ఏడీఏ జిల్లా వనరుల కేంద్రాం అనకాపల్లి వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఈ కార్యక్రమం ఉపయోగారంగా ఉంటుందని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు సందేహాలు ఏమైనా ఉంటే ఈ శిక్షణ కార్యక్రమంలో నివ ృత్తి చేసుకొని మెరుగైన పని తీరు ప్రదర్శించాలని తెలియజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యం అనకాపల్లి వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని రైతుల యొక్క ఆదాయం పెంచే విధంగా వారికి సలహాలు సూచనలు ఇస్తూ పెంచాలని తెలిపారు దీనికి సంబంధించిన ప్రణాళిక గూర్చి వివరంగా శిక్షణ ఇచ్చారు .శ్రీ విటల్ వ్యవసాయ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయం వారు మాట్లాడుతూ సిబ్బందికి ఈ పంట ప్రాముఖ్యతను తెలియజేసి రబీ పంట కాలానికి సంబంధించి పంట వేసిన ప్రతి రైతు యొక్క వివరాలు ఈ పంట లో నమోదు చేయాలని తెలిపారు .అదే విధంగా ఈ పంట నమోదు ప్రక్రియ విధానం పై శిక్షణ ఇచ్చారు. శ్రీమతి లీలావతి ఏవో భూసార పరీక్ష కేంద్రం- అనకాపల్లి వారు మాట్లాడుతూ భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత తెలియజేసి మట్టి నమూనా సేకరణ విధానం భూసార పరీక్షలు హెల్త్ కార్డును గురించి , రైతులకు సిఫార్సు చేయబడిన ఎరువుల గురించి తెలిపే విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పియుబి రంగాచారి ఏవో అనకాపల్లి వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ఆధారమైన నేలను పరిరక్షించాలని, వివిధ రకాల ఎరువులు వాటి వినియోగం మరియు ఆయా ఎరువులు సిఫార్సు మేరకు వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించడం ,పురుగుమందులు వాటి గురించి సిబ్బంది శిక్షణ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో పి.శ్రీధర్ ఎ డి ఎ జిల్లా వనరుల కేంద్రం ,సిహెచ్ సుబ్రహ్మణ్యం అనకాపల్లి ,శ్రీ పియుబి రంగాచారి. ఏవో అనకాపల్లి ,లీలావతి ఏవో భూసార పరీక్ష కేంద్రం ,శ్రీ విటల్ ఏవో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, కే మాధురి శరణ్య జిల్లా వనరుల కేంద్రం వారు , వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు,వివిధ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగింది.


## హర్యానా సాఫ్ట్‌బాల్ పోటీలకు వెళ్లే క్రీడాకారులకు స్పీకర్ అభినందనలు

**- స్పీకర్ చొరవతో క్రీడాకారులకు దాతల ఆర్థిక సాయం**




**నర్సీపట్నం, జనవరి 2, ( మనసులో మాట) :** హర్యానాలో ఈ నెల 6 నుండి జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏపీ జట్టును శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, వారంతా అదుతేంగా రాణించి, పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఖర్చుల నిమిత్తం క ృష?దేవిపేట హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం రూ. 35 వేలు, అనకాపల్లికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్ రూ. 50వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని స్పీకర్ అయ్యన్న తన చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. పోటీల్లో గెలిచి వస్తే క్రీడాకారులను ఘనంగా సన్మానిస్తామని స్పీకర్ ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు.

# రూ. 10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పెదబయలు.జనవరి.2 మనసులో మాట :** జిల్లా పరిషత్తు నిధులతో మంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో రూ. 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు సర్పంచ్ పాండు, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి మూర్తి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆ పంచాయతీ పరిధిలోని పెద్ద పేట, రంగెలసింగి గ్రామాలలో చెరొక రూ. 5 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. జిల్లా పరిషత్తు నిధులతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ తన గ్రామంలో అభివ ృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధులు కేటాయించిన చైర్మన్ సుభద్ర కి ధన్యవాదాలు తెలిపారు. గిరిజన గ్రామాల అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సుభద్ర గారికి గిరిజనులు అందరి తరపున శుభాకాంక్షలు చెప్పారు. భవిష్యత్తులో గిరిజన గ్రామాల అభివ ృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో కీలక భూమిక పోషించాలని ఆయన ఆకాంక్షించారు.జల్లిపల్లి మూర్తి మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలకు అతీతంగా సర్పంచ్ తనవాడు, మన వాడు అనే బేధం లేకుండా అవసరమున్న ప్రతి చోట జిల్లా పరిషత్ నిధులతో అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అవసరమే ప్రాధాన్యతాంశంగా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర నిధులు కేటాయిస్తున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. సన్యాసిరావు, పాపారావు, రాజారావు, గౌరీ శంకర్, మాజీ ప్రెసిడెంట్ ధనుంజయ్, హనుమంతు, గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మధు, పిసా కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెదబయలు మండలంలో సైబర్ నేరాలపై అవగాహన - టి..వెంకటేష్



**పెదబయలు జనవరి 2 మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని ఏపీటిడబ్ల్యుఆర్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సుమారు 300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులతో సైబర్ నేరాలపై విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదబయలు పోలీస్ స్టేషన్ ఎస్సై టి. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సైబర్ క్రైమ్, లాటరీ స్కామ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ మోసాలు, అరెస్ట్ ఫ్రాడ్స్, ఫేక్ కరెన్సీ వంటి నేరాలపై విలువైన సూచనలు అందించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేరగాళ్లు ఎలా మోసాలు చేస్తున్నారో, వాటి నుండి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య ప్రచారకర్తగా పి. వెంకటరమణ , సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ ఇన్స్ట్రక్టర్ హాజరై, విద్యార్థుల్లో డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, లింకులు, ఆన్లైన్ పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, భవిష్యత్తులో మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకునేలా దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.:



# పర్యావరణ పరిరక్షణ అందరిభాద్యత

**- మిషన్ పునర్వ వనం భావితరాలకు తెలియజేయాలి**

**- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అచ్చుతాపురం, జనవరి 2 (మనసు లో మాట):** రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న వందల సంవత్సరాల వయస్సు కలిగిన చెట్లకు పునర్ జీవం కలిగించే మిషన్ పునర్వ వనం కార్యక్రమాలను భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న పురాతన చెట్లను వేరొక చోటికి తరలించి సంరక్షించే మిషన్ పునర్వ వనం కార్యక్రమం ను జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాలనే ఆలోచన వచ్చినప్పుడు చెట్లకు జీవం పోయాలనే ఆలోచనతో రూపొందించిన మిషన్ పునర్వ వనం మంచి ఆలోచన అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన, ఆలోచన చేసిన శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రోజెక్టు రాష్టానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వందల సంవత్సరాల వయస్సుకలిగి, ప్రజలతో ఎంతో అనుబంధం కలిగిన చెట్లను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం గూర్చి విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ గూర్చి భావితరాలకు తెలియజేయాలని, అడవులు, చెట్లు లేనిదే జీవమనుగడ లేదన్నారు. ఈ ప్రోజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న సంస్థకు, ఈ ప్రోజెక్టు విజయవంతానకి క ృషిచేస్తున్న అధికారులను జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, రోడ్లుభవనాలు, అటవీశాఖ అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రి సర్వే పట్టా లు పంపిణీ



**డుంబ్రిగుడ, జనవరి 2 మనసులో మాట:** ఇటీవల కాలంలో భూములు గల వ్యవసాయ రైతులు రీ సర్వే చేయించుకున్న లబ్ధిదారులకు పట్టా పాస్ బుక్కులు పంపిణీ చెయ్యడం లో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూ పుతుందని, రాష్ట్ర కనీస వేతనల సంఘం సలహా మండలి డైరెక్టర్ టి .సుబ్బారావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి మండలంలోని రిసర్వ్ చేయించుకున్న కించుమండ, పోతంగి, కోర్ర, కంద్రుం నాలుగు పంచాయతీల్లోని151 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరయ్యాయి అన్నారు. ఈ నేపథ్యంలో కించుమండ పంచాయతీ పరిధిలో ఉన్న కుసుమగూడ గ్రామంలోని రెవిన్యూ శాఖ ద్వారా రిసర్వ్ చేయించుకున్న 66 మందికి శుక్రవారం పట్టా పాస్ బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మిగతా మూడు పంచాయతీల్లోని ఐదో తారీఖున కంద్రుం పంచాయతీలోని 56 మందికి, కొర్ర పంచాయతీలో నీ 16, పోతంగి 13 రిసర్వ్ చేయించుకున్న పట్టా పాస్ పుస్తకాలు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు భూముల రిస్ సర్వే పేరిట కోట్లది రూపాయలు ప్రజాధనం వ ృథా చేసిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం భూమిపై ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రైతుకి న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ త్రివేణి, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, ఏం స్వామి, టిడిపి మండల అధ్యక్షుడు కే. ఆనంద్, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారావు, ఎంపీటీసీ అర్జున్, విఆర్ఓ సింహాచలం, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్


# సుడిగాలి పర్యటన



**యలమంచిలి, జనవరి 02బీ మనసులో మాట..** అనకాపల్లి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సి హెచ్ ప్రతాప్ రెడ్డి శుక్రవారం జిల్లాలో యలమంచిలి నియోజకవర్గల్లో, యలమంచిలి, అచ్చుతాపురం మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా ఎలమంచిలి పట్టణంలోని అంగనవాడి కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో ఉన్న బాలల సంఖ్య, వారికి అందజేస్తున్న ఆహారం, మరియు ఆహార నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయానికి తాజా ఆహారం అందేలా మరియు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలంటూ సిబ్బందికి సూచనలు చేశారు. తదుపరి పట్టణంలోని కొత్తపేట ప్రాంతంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అక్కడ మధ్యాహ్న భోజన తయారీ ప్రదేశం, వంటశాలను పరిశీలించి, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సరిపడా భోజనం అందించాలని ఆదేశించారు. భోజనం సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆపై స్థానిక గురుకులంలో మిడ్డే మీల్ (మధ్యాహ్న భోజన) పథకం అమలు పరిస్థితులను పరిశీలించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులందరు భోజనం పూర్తి చేసే వరకు అక్కడే ఉండి పర్యవేక్షణ చేశారు. తదుపరి అచ్చుతాపురం మండలంలోని రెండు అంగనవాడి కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో ఉన్న బాలల సంఖ్య, వారికి అందజేస్తున్న ఆహార వివరాలను తెలుసుకున్నారు. ఆహార వినియోగం మరియు సంరక్షణ పట్ల సంత ృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చుతాపురం మండలంలోని కెజిబివి పాఠశాల, గిరిజన, సాంఘిక సంక్షేమ హాస్టల్ లలో ఉన్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి భోజన సమయంలో కూడా పర్యవేక్షణ నిర్వహించారు. చైర్మన్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి కె ఎల్ఎన్ మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు హాస్టల్ వెలారే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణ
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శనివారం 3 జనవరి 2025


# శ్రీపాదా.. ఏంటీ దారుణం?!



- ▸▸ నీ పేరుతో అక్రమాలా.. ▸▸ పిఠాపురంలో పదవుల లొల్లి
- ▸▸ జనసేన నేతలపై అపనిందలు
- ▸▸ శ్రీపాద వల్లభ దేవస్థానం చైర్మన్ పదవికి రూ.50 లక్షలా?!
- ▸▸ ఈ ముడుపులు ఎవరి ఖాతాలోకి..
- ▸▸ కాకినాడ ఎంపీ పేరుతో వేలం? ▸▸ ఇందులో వాస్తవం ఎంతో చక్రం తిప్పే నాయకులే చెప్పాలి

**ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రతినిధి, మనసులో మాట, జనవరి 2:** జనసేన పార్టీ పాలన అంటే అంతా పారదర్శకంగా ఉంటుందని ప్రజలంతా ఆశించారు. అవినీతి అవకతవకలు, అక్రమాలు జరగవని నమ్మారు. కానీ..తీరా అధికారంలోకి వచ్చాక చక్రం తిప్పే నేతలు ఎక్కువయ్యారు. నిజాయితీ లోపించిందని ఆవేదన వ్యక్తం చేసేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. అధికారులు తప్పు చేస్తే ప్రశ్నించే పాలకులే తప్పు చేస్తే.. ఎవరిని అడగాలి, ఎవరిని ప్రశ్నించాలి?, ఎవరిని నిలదీయాలి?. ఏదన్నా అంటే..మేము పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అనేవారు. ఇప్పుడు 'మేము కాకినాడ ఎంపీ గారు తాలూకా' అనడం మొదలెట్టారు. నాయకుడిపై అభిమానంతో అంటే ఫర్వాలేదు. కానీ తప్పుచేసి, అక్రమాలకు పాల్పడి, అన్యాయాలు చేస్తూ..కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేరును అడ్డంగా ఉపయోగించుకోవడం ఏమిటని గత దశాబ్దన్నర కాలంగా పవన్ కళ్యాణ్ కోసం పార్టీ జెండాని భుజం మీద పెట్టుకుని పుళ్ళు పడిపోయిన వీరాభిమానులు ప్రశ్నిస్తున్నారు. గుండెల్లో నుంచి ఎగదన్నుకు వస్తున్న ఆవేదనతో నిలదీస్తున్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్ష పదవుల దగ్గరకొచ్చే సరికి ఎంపీ తాలూకా వారికే ఆ పదవులని. ఇప్పుడు పిఠాపురంలో సుప్రసిద్ధ దేవాలయం శ్రీపాద శ్రీవల్లభ దేవస్థానం చైర్మన్ పదవికీ వేలమా?. దానికీ ఓ రేటా. ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఆ కుర్చీ అట. ఒకటో సారి..రెండో సారి..మూడవ సారి..అని వేలం వేసినట్టు పవిత్ర దేవాలయం 'చైర్మన్' పదవికి కాసుల గేలం వేయటాన్ని జనసైనికులు నిరసిస్తున్నారు. నిన్నా మొన్నటి వరకూ రూ.30 లక్షలు ఇస్తే ఇచ్చేస్తారట అన్న ప్రచారం..గత రెండు రోజుల నుంచి మరో రూ.20 లక్షలకు పెరిగిందని చెబుతున్నారు. అంటే శ్రీపాద వల్లభ దేవస్థానం చైర్మన్ పదవికి మొత్తంగా రూ.50 లక్షలు..అక్షరాలా అరకోటి. ఇది విన్నవారు ముక్కున వేలేసుకుంటున్నారు. విచిత్రంగా బుగ్గలు నొక్కుకుంటున్నారు. అవునా అన్నట్టు గుడ్లు ఇంతేసి చేసి ఆశ్చర్యపోతున్నారు. ఇంతకూ ఆ లక్షలు ఎవరి ఖాతాలోకి అన్న సందేహం అందరిలోనూ. ఇంకెవరికీ..మన ఎంపీ గారికే అన్న గుసగుసలు అందరినోటా.

నిజానికి ఇటువంటి విమర్శలు, ఆరోపణలు వినిపించినప్పుడు జనసేన పార్టీ అగ్ర నేతలు..లేదా అపవాదులు మూటగట్టుకుంటున్న నేతలు..ఈ ప్రచారంలో నిజమెంత అనేది నిఖార్సయిన.. కరుడు గట్టిన జనసైనికులను అడిగితే వాస్తవాలు బయటపడతాయి. అలా అడిగే సంస్కృతి జనసేన పార్టీలో అధికారంలోకి రాకమునుపు ఉండేది. ఇప్పుడు అలా అడిగేవారే లేరు. అందుకే అవినీతి శృతి మించుతోంది. ఏకంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పేరునే వాడేసుకుంటున్నారంటే..అడ్డంగా బొక్కేసే మేతగాళ్ళ ధైర్యమనుకోవాలా?, ఎంపీ మంచితనాన్ని ఇలా ఎవరికి వారు క్యాష్ చేసుకుంటున్నారనుకోవాలా?.

**జనవరి ఫస్ట్.. జనసైనికుల మధ్య ఘర్షణకు కారణం వెనుక..**

డిప్యూటీ సీఎం..పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాలపై మొన్న జనవరి ఒకటవ తేదీన 'ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో' ఘర్షణ చోటు చేసుకుంది. ఎవరితోనో బయట వారితో కాదు. వారిలో వారికే. జనసైనికులే..ఒకరిపై ఒకరు బల ప్రదర్శనకు దిగారు. కారణం ఏమిటబ్బా అని ఆరా తీస్తే..శ్రీపాద వల్లభ దేవస్థానం చైర్మన్ పదవి నేపథ్యంలోమే ఈ ఘర్షణకు కారణమని తేలింది. అసలు ఈ లక్షలు బేరం వెనుక చక్రం తిప్పుతున్న ఆసామీ ఎవరో కనిపెట్టి జనసైనికులు రాబడితే..మరెన్ని అక్రమార్జనలకు సిద్ధపడుతున్నారో నిగ్గు తేలుతుందని పిఠాపురం ప్రజలు చెబుతున్నారు.

**ఆ అధికారి సర్దుబాటు చేస్తారా?!..**

మరో విచిత్రం ఏమిటంటే.. శ్రీపాద శ్రీవల్లభ దేవస్థానం చైర్మన్ పదవికి కావలసిన లంచంలో సగం పెట్టుబడి పెట్టేందుకు ఓ అధికారి ముందుకు రావటం. "రూ.50 లక్షల్లో సగం నేను ఇస్తా..సగం మీరు చూసుకోండి..పదవిలోకి వచ్చాక దేవుడి సొమ్ము మొత్తం మనమే కైంకర్యం చేద్దాం' అనే రీతిలో ఒప్పందమో భరోసాయో ఇచ్చారట సదరు అధికారి. వింటే విచిత్రంగా ఉండొచ్చు. నమ్మశక్యంగా లేకపోవచ్చు. కానీ ఈ ప్రచారమైతే పిఠాపురంలో జోరుగా వినిపిస్తోంది. అధికారులలో ఇలాంటి వారు కూడా ఉంటారా అనిపించవచ్చు. కానీ ఉన్నారు అనడానికి నిదర్శనమే పిఠాపురంలో ఆ అధికారి భరోసా. వారికీ వీరికీ కుర్చీ ఇవ్వడం ఎందుకూ..మనలో మనమే సర్దేసుకుంటే పోలా..అనేది పాపం ఆ అధికారి ప్లాన్. చక్రం తిప్పే రాజకీయ నాయకులు ఉన్నంతకాలం.. ఇటువంటి అధికారులు దశాబ్దాల పాటు కుర్చీలను పట్టుకుని వదల్లేరు. ఎన్ని విమర్శలు, ఆరోపణలు వచ్చినా డోన్ట్ కేర్. ఎవరేమి అనుకుంటే నాకేంటి అన్న ధోరణిలో సదరు అధికారి వ్యవహారం సాగిస్తున్నట్టు పిఠాపురం పట్టణ ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు.


**ఇంతకూ ఆయనకే చైర్మన్ పదవి ఖరారు చేశారా లేదా..**

శ్రీపాద శ్రీవల్లభ దేవాలయం చైర్మన్ పదవి ఆయనకే ఇస్తారా, లేక మరొకరికి ఇస్తారా అనే చర్చ ఆసక్తికరంగా సాగుతోంది. రూ.50 లక్షలు ఇస్తే అతనికే. లేదంటే..జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తికి రావచ్చు అని అంటున్నారు. అంటే..లంచమా?, పార్టీయా అనేది నేతలే తేల్చాలి.



**మహారాష్ట్రీయులు ఇచ్చే లక్షలకు లెక్కా పత్రం కూడా ఉండదా..**

శ్రీపాద వల్లభుల వారిని ఎక్కువగా ఆరాధించే మహారాష్ట్రీయుల నుంచి దండీగానే డబ్బులు గుంజుతారని ఒక ప్రచారమైతే ఉంది. పిఠాపురం నుండి శ్రీపాదుని పాదుకలు మహారాష్ట్ర కు పూజ నిమిత్తం తీసుకు వెళితే..లక్షో రెండు లక్షలో కాదు.. ఏకంగా పాతిక లక్షలకు పైనే ముడుపులు వస్తాయట. మరి ఈ ముడుపులు ఎవరి హుండీలోకి పోతున్నాయో అధికారులే చెప్పాలి. ఈ కానుకలకు ఒక లెక్కా పత్రం ఉండదట. ఇలా శ్రీపాదుని పేరు చెప్పుకుని అందిన కాడికి స్వాహా చేసేస్తుంటే ఇక స్వామి వారి సంస్థానం ఎలా అభివృద్ధి చెందుతుందని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవదాయ శాఖ స్వాధీనం చేసుకోక ముందు ఆర్యవైశ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఎటువంటి స్వార్థం లేకుండా నిర్వహించేవారు. ప్రతీ పైసాకు లెక్క ఉండేది. అవసరమైతేనే ఖర్చు. ఇప్పుడు దేవదాయ శాఖ ఆధీనంలోకి వచ్చాక..హంగులూ ఆరాటాలే కానీ..ఆలయానికి వచ్చే స్పష్టమైన ఆదాయం ఎంతో బయట పెట్టడం లేదని, దారి మళ్ళుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవుడి సొమ్మును దిగమింగుదామనుకుంటే అణా పైసలతో సహా కక్కించేస్తాడు. ఇది మాత్రం నిజం. భక్తితో సేవ చేయాలనుకుంటే లక్షలు లంచాలు పోయడం దేనికి. అందుకు అధికారులు సహకరించడం దేనికి?.. ఇప్పటికైనా జనసేన పార్టీ అగ్ర నాయకత్వం.. ముఖ్యంగా పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి సారించకుంటే..జనసేన పార్టీ ఒక్క పిఠాపురంలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యమే చెల్లించుకోక తప్పదు.







## యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ లను జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు పూల మొక్కలతో కలెక్టర్ కీర్తిని బొమ్మూరు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా యూటీఎఫ్ గోడ పత్రికను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈవీఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఏ షరీఫ్, ఉపాధ్యక్షుడు జే రూపస్ రావు, ఎం విజయ గౌరీ, జిల్లా కార్యదర్శులు సీహెచ్ దయానిధి, చిలుకూరి శ్రీనివాసరావు, కే రమేష్ బాబు, నరేష్, ఎం శ్రీనివాస్, కేవీఎస్ ప్రకాష్ రావు, రాష్ట్ర కౌన్సిలర్లు పీ జయకర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- న్యాయ అవగాహనా సదస్సులో సివిల్ జడ్జి శ్రీలక్ష్మి**





రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి ఏపీ పేపర్ మిల్స్ లో "పర్యావరణ పరిరక్షణ చట్టం 1986" పై న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కాలుష్యాన్ని తగ్గించాలని, కాలుష్యం వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు. పర్యావరణ పరిరక్షణ చట్టం పై అందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పేపర్ మిల్స్ వైస్ ప్రెసిడెంట్, ఏపీ పేపర్ మిల్స్ యాజమాన్యం, ఏపీ పేపర్ మిల్స్ కార్మికులు, లీగల్ అయిడ్ కౌన్సిల్స్, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితానికి పునాది

**- జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**




**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** సేవాభారతి ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో నిర్వహించబడుతున్న "నచికేత విద్యార్థుల ఆవాసం" లో విద్యార్థులకు ప్రోత్సాహకరమైన కార్యక్రమం నిర్వహించబడింది.

నచికేత విద్యార్థులు కాకినాడ జిల్లా ఎస్పీని వారి కార్యాలయంలో సందర్శించడం జరిగింది. ఈ ఆవాసం కాకినాడ నరసన్ననగర్, అచ్చుతాపురం రైల్వే గేట్ సమీపంలో, అజ్జరపు అపార్ట్మెంట్ ప్రక్క వీధిలో ఏర్పాటు చేయబడింది. ఈ హాస్టల్లో ప్రస్తుతం మొత్తం 28 మంది విద్యార్థులు నివసిస్తూ విద్యాభ్యాసం చేస్తున్నారు. 1వ తరగతి నుండి పాలిటెక్నిక్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ ఆవాసంలో ఉన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వి ద ్యే జీవితానికి పునాది అని, క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. అనంతరం ఎస్పీ విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులను బహుకరించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా నచికేత హాస్టల్ విద్యార్థులు ఫ్లూట్తో గానం చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల సంగీత ప్రదర్శన ఎస్పీని ఎంతో ఆకట్టుకుని, విద్యార్థులను అభినందించారు. సేవాభారతి ద్వారా సామాజిక సేవతో పాటు విద్యా వికాసానికి జరుగుతున్న కార్యక్రమాలను ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నైతిక విలువలు, విద్యపై అవగాహనతో పాటు భవిష్యత్తుపై ఆశాభావం మరింత పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, సేవాభారతి అధ్యక్షులు అట్లూరి శివరామకృష్ణయ్య, కార్యదర్శి డి.ఎస్.ఎం.ఆర్ శర్మ ,ఎఆర్. అడిషనల్ ఎస్పి ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కేవీ సత్యనారాయణ, ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎంఎస్. మూర్తి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎమ్. అప్పల నాయుడు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం


**- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం రూరల్ మండలం రాజవోలు గ్రామంలో రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భూ పరిపాలన వ్యవస్థలో స్పష్టత తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. భూ యజమానుల హక్కులు స్పష్టంగా నిర్ధారించేందుకు, భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ణయించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమి వివరాలతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని చెప్పారు. ఈ నూతన పాస్ పుస్తకాల్లో ప్రభుత్వం యొక్క రాజముద్రతో పాటు రైతు ఫోటో, భూమి వివరాలు స్పష్టంగా పొందుపరిచినట్లు తెలిపారు. రాజవోలు, బొమ్మూరు, హుకుంపేట గ్రామాలకు సంబంధించి మొత్తం 1086 పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ కావాల్సి ఉండగా, ప్రస్తుతం 763 పాస్ పుస్తకాలు అందాయని, మిగిలిన వాటికి సంబంధించిన చిన్నచిన్న సవరణలు పూర్తిచేసి ఎటువంటి ఖర్చు లేకుండా రైతులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, వల్లూరి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చాపల వెంకటరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజముద్ర తో రైతుల హక్కుల పరిరక్షణ

**రైతాంగ సమస్యలకు సంపూర్ణ సహకారం అందిస్తాం - మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు జనవరి 2( మనసులో మాట)..** నిడదవోలు రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి వారి హక్కులను పరిరక్షించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలు రూరల్ మండలం సురాపురంలో మంత్రి కందుల దుర్గేష్, ఏపీఎస్ఎస్ డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు లు 166 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త పట్టదారు పాస్ పుస్తకాన్ని వేదికపై నిలబడి రైతాంగానికి చూపించారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి (జనవరి 2 నుండి) వారం రోజుల పాటు నిర్వహించనున్నామన్నారు. అందులో భాగంగా నిడదవోలు మండలంలో 6900కు పైగా, ఉండ్రాజవరం మండలంలో 3వేల పైచిలుకు, పెరవలి మండలంలో 2000కు పైగా మొత్తంగా నిడదవోలు నియోజకవర్గం వ్యాప్తంగా రీసర్వే చేసి 13,477 పట్టాదారు పాస్ పుస్తకాలు క్రమపద్ధతిలో రైతులకు అందిస్తామన్నారు. ప్రజల మధ్య ఉండి రెవెన్యూ సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వామిత్వ, గ్రామసభలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వల్ల రైతన్నలకు తమ భూములపై పూర్తి హక్కులు వస్తాయన్నారు. పాస్ బుక్ లో పొలానికి సంబంధించిన సర్వే నంబర్లు, సరిహద్దులు, విస్తీర్ణం సరిగా ఉన్నాయో లేదో రైతులు గమనించాలని సూచించారు. ఎవరికైనా తమ పాస్ పుస్తకంలో హెచ్చు తగ్గులు, లోపాలేమైనా ఉంటే సత్వరమే అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు సైతం త్వరితగతిన పరిష్కారం చూపించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆదేశించారు. అలా జరగని పక్షంలో రైతులకు అండగా నిలబడి న్యాయం చేసేందుకు తాముంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మన నాన్న, తాతలు సంపాదించిన ఆస్తిపై ఎవరి ఫోటోలు ఉంటే ఎలా అని అది మన కర్మ అని మండిపడ్డారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అధికారికంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ అనుమతికి నిదర్శనంగా పాస్ పుస్తకాలు ఉండనున్నాయన్నారు. సంబంధిత భూమిలో ఏదైనా కార్యక్రమం చేసుకోవాలన్నా, అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలన్నా, లోన్ పొందాలనుకున్నా పట్టాదారు పాస్ పుస్తకం అనేది రైతుకు తప్పనిసరి అన్నారు. ఇదొక రాజపత్రం అని పేర్కొన్నారు. తాత నుండి వారసత్వపు ఆస్తిగా తన చిన్నాన్నకు, తనకు జంగారెడ్డి గూడెంలో భూమి వచ్చిందన్నారు. అందులో తన వాటాగా 5 ఎకరాల పొలం వచ్చిందన్నారు. తమ చిన్నాన్నకు ఆన్ లైన్ లో వివరాలు అన్ని పరిష్కరించబడి సంబంధిత బుక్ కూడా వచ్చిందన్నారు. తన పొలానికి వచ్చే సరికి వారసత్వంగా వచ్చిన ఆస్తితో పాటు భూమి, అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ ఆన్ లైన్ అవ్వడం లేదని వివరించారు. సాంకేతిక కారణాలు చూపించి అవ్వడం లేదన్నారు. టెక్నికల్ అంశాలు సరిదిద్ది రీసర్వే చేశాకనే పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తామని గత రెండేళ్లుగా అధికారులు చెబుతున్నారని మంత్రి దుర్గేష్ రెవెన్యూ సమస్యలను ఉదహరించారు. ఇలాంటి అంశాలను సరిదిద్దాల్సిన అవసరముందని అధికారులకు చెప్పారు. ఇలాంటి సమస్యలను క్రమబద్ధీకరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో పాటు స్వామిత్వ అనే కా ం ్ య ( క ్ వ ా న ి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ కంఠంలోని ఇళ్లు, భూములు అన్యాక్రాంతం ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 22ఏ క్రింద రిజిస్టర్ అయిన భూములు క్రయవిక్రయాలు జరగకుండా ఇబ్బందులు తలెత్తున్న నేపథ్యంలో దీనిపై సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ లో 22ఏ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే సంబంధిత సమస్యను పరిష్కరించి న్యాయబద్ధంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారన్నారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరులో సమావేశం నిర్వహించి ఒకే రోజులో వందలాది సమస్యలకు పరిష్కారం చూపారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. బ్రిటీష్ కాలం నాటి రెవెన్యూ రికార్డులు, తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు తదితర కారణాల వల్ల రెవెన్యూలో సమస్యలు పేరుకుపోయి ఇబ్బందులు తలెత్తాయన్నారు. నేటికీ భూములకు సంబంధించిన సమస్యలు కొనసాగుతున్న నేపథ్యంలో వీటన్నింటికి చెక్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రైతులకు న్యాయబద్ధంగా వచ్చిన పొలాలు వారికి దఖలు పరిచేలా పూర్తిస్థాయిలో కృషి చేయాలని ప్రతి కేబినెట్ లో సీఎం చంద్రబాబునాయుడు తమకు సూచించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, స్థానిక సర్పంచ్, ఎమ్మార్వో, ఎండీవో, కూటమి నాయకులు, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




## యానాంలో ఆకట్టుకుంటున్న
# దినేష్ భారీ ఫ్లెక్స్

**యానాం (మనసులో మాట), జనవరి 02 :** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో భారీ ఫ్లెక్స్ ఆకట్టుకుంటుంది. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా యానాం ను ఫ్లెక్స్ లతో ముంచెత్తారు. అయితే వాటిలో భారీ ఫ్లెక్స్ ఒకటి విశేషంగా ఆకట్టుకుంటుంది. యానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యువ నాయకుడు అర్ధాని దినేష్ పుట్టినరోజు సందర్భంగా దినేష్ మద్దతుదారుడు హర్ష ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ అందర్నీ ఆకట్టుకుంటుంది. స్థానిక బాలయోగి స్టేడియం వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన సుమారు 40 అడుగుల పొడవు 20 అడుగుల వెడల్పు తో ఏర్పాటు చేశారు. భారీ ఫ్లెక్స్ పై దినేష్ కాబోయే ఎమ్మెల్యే అని వేయడంపై తీవ్ర చర్చనీయాంశం అయింది.

## 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ప్రారంభించిన ఆర్టీవో మురళీకృష్ణ



**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** రోడ్డు ప్రమాదాలు నివారించి మరణాల సంఖ్యను తగ్గించేలా 37 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా ప్రమాదాలు నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలను ఆర్టీవో మురళీక ృష? పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్త ృత అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని తమ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్‌లో రావడం, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అని రవాణా శాఖ అధికారులు ప్రతి పాఠశాలకు వెళ్లి రోడ్డు ప్రమాదాల నుంచి ఒక్క ప్రాణాన్ని కాపాడినా జీవితం సార్థకమవు తుందన్నారు. ఈ వారోత్సవాలు ఈనెల ఒకటి తారీకు నుండి 31 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను , సూచనలను , సలహాలను ,ఆయన వివరించారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తిని సకాలంలో వైద్యం అందించిన వారిని గుర్తించి వారికి రహవీర్ అనే బిరుదు కలిగిన సర్టిఫికెట్ ను ఇవ్వడమే కాకుండా 25 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, అలాగే వైద్యం పొందుతున్న వ్యక్తికి 1,50,000 వరకు క్యాష్ వైద్యం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అథారిటీ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహించ వలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్స్ హరినాథ్ రెడ్డి, శ్రీకాంత్ బాబు, సబిత, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 11 12 13 తేదీల్లో సర్దార్ కాటన్
# గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలు కలెక్టర్




**అమలాపురం( మనసులో మాట) జనవరి 2:** సంక్రాంతి సంబరాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలు, ఈతల పోటీలు రంగోలి పోటీలు, పతం గులు పోటీలు, ఈనెల 11, 12, 13 తేదీల లో సమర్థవంతంగా నిర్వ హిస్తూ కోనసీమ భౌగోళిక పరిస్థి తులు అందాలు విశిష్టతను విశ్వవ్యాపితం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు ప్రజాప్ర తినిధులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్రేయపురం మండల పరిధిలోని పులిదిండి గ్రామంలో కయాకింగ్ డ్రాగన్ బోటింగును జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావులు లాంఛనం గా ప్రారంభించారు. అనంతరం మూడు రోజుల పాటు నిర్వ హించనున్న పోటీల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర పండుగగా ఈ యొక్క ఉత్సవ పోటీలను మూడు రోజులపాటు పకడ్బందీ రక్షణ భద్రత ఏర్పాట్ల మధ్య విజయవంతంగా నిర్వహిం చాలని అధి కారులను ఆదే శించారు. సందర్శకులు తాకిడి కి అనుగుణంగా జెట్టీలు లైఫ్ జాకెట్లతో రక్షణ పరమైన ఇండస్ట్రీ జాగ్రత్తలు పాటిస్తూ క్రియాశీలకంగా వహించాల న్నారు. కయాకింగ్, డ్రాగన్ బోటింగ్ పోటీల నిర్వహణకు ముందే స్పష్ట మైన ప్రణాళిక, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక నియమాల పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. బోట్లు పడవలు, ప్యాడిల్స్, లైఫ్ జాకెట్లు రక్షణ బోటు, సేఫ్టీ బోట్ మెడికల్ టీం వంటి కనీస సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలన్నారు. గత ఏడా ది కన్నా ఈ ప్రాంత విశిష్టత కు వన్నె తెచ్చే విధంగా రెట్టింపు ఉత్సాహంతో ఈ ఏడాది నిర్వహించాలని స్థానిక శాస నసభ్యులు బండారు సత్యా నంద రావు అన్నారు. సం క్రాంతిని పురస్కరించుకుని ఈ మూడు రోజులపాటు ఈ యొక్క ఈతల పోటీలు విజయవంతం గా నిర్వహిస్తూ రాష్ట్రవ్యా ప్తంగా ఈ యొక్క డ్రాగన్ పోటీ ఉత్సవాలకు వన్నె మరియు గుర్తింపు తేవాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులకు సూచించారు. కోనసీమ ప్రాంత ఖ్యాతిని ఇనుమడింప చేసేలా రెట్టింపు ఉత్సాహంతో ఈ యొక్క డ్రాగన్ పడవల పోటీలను అత్యంత వైభవోపేతంగా కనుల పండుగగా అంగ రంగ వైభవంగా నిర్వహిం చాలని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు ఈవెంట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు. బొబ్బర్లంక నుండి లొల్లలాకుల వరకు మేజర్ మెయిన్ కాలువ రెండు లక్షల ఎకరాల ఆయకట్టుతో ఉండడం మన అందరి అద ృష్టంగా భావించాలన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం టూరిజం హబ్ గా తీర్చిదిద్దబడి సతాలీతాలను ఇచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షనీయమన్నారు జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ రాహుల్ మీనా ప్రసంగిస్తూ అఖండ గోదావరి తీర ప్రాంత సాంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించేలా హిందువుల అతిపెద్ద పండుగ సంక్రాంతినీ పురస్కరించు కొని ఈ ఉత్సవాలు నిర్వ హించడం సంతోషదాయ కమన్నారు. ఈ పోటీల నిర్వహణలో స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తీసుకున్న చొరవను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో పీ శ్రీకర్ డిఎస్పి మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తాహసిల్దారు ఆర్డి రామచంద్రమూర్తి మండల స్థాయి అధికారులు, శ్రేయ మీడియా బ ృందం బోటు ఫెస్టివల్ కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందువులకి మద్దత్తు గా ముస్లిం ల నిరసన



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 3:** బంగ్లాదేశ్ లో హిందువులు పై జరుగుతున్న దాడులను నిరశిస్తూ ముమ్మిడివరం లో ముస్లిలు గురువారం ఎం. గౌస్ బాషా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నసురుల్ ముమినీన జామెవుల్ మస్జీద్ లో ప్రార్థనలకు హాజరయ్యారు. మనుషులంతా ఒక్కటే నని,సర్వమానవాళి సోదరభావంతో,శాంతియు తంగా జీవించాలని కురాన్ చెబుతున్న సూత్రాన్ని అరాచకవాదులు గుర్తించి మసలుకోవాలని తెలిపారు. బంగ్లాదేశ్ లో అరాచకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఐక్యరాజసమితి, భారత ప్రభుత్వం హిందువులపై హింస ఆపేలా బంగ్లా పాలకులకులను హెచ్చరించాలని డిమాండ్ చేశారు.

# పాస్ బుక్కులతో రైతుల లావాదేవీలు



**కాజులూరు (మనసులో మాట) జనవరి 2..** పాసుబుక్కులతో రైతుల లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలు ఉంటాయని రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రీశ్వంత్ రాయ్ అన్నారు. మంగళవారం మండలంలోని జగన్నాథగిరి ,పెనుమళ్ళ ,ఆంద్రంగీ గ్రామాలలో తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో రైతులకు పాస్బుక్కులు పంపిణీ జరగగా ముఖ్య అతిథిగా రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ రీశ్వంతరాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రీశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా ప్రతి రైతుకి తమ భూమికి సంబంధించిన సమగ్ర వివరాలు పాస్ బుక్ లో పొందుపరిచారు అన్నారు గత ప్రభుత్వం హాయంలో అందించిన పాస్ బుక్ లో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి ఫోటో ముదిరించడం వల్ల అనేక మంది రైతులు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. పాస్‌బుక్కుల ద్వారా రైతులు తమ లావాదేవీల వివరాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందనీ మార్కెట్‌లో పంటల విక్రయం, ధరలు, చెల్లింపుల సమాచారం పారదర్శకంగా నమోదు కావడం వల్ల రైతులకు ఆర్థిక భద్రత పెరుగుతుందన్నారు. ఈ దిశగా పాస్‌బుక్కుల పంపిణీ ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చనీ. రైతుల హక్కులను కాపాడడం, వారికి అవసరమైన సమాచారం సులభంగా అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ క ృషి చేస్తుందని తెలిపారు. రైతుల అభివ ృద్ధే సమాజ అభివ ృద్ధికి పునాది అని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ఆయన నాయకత్వ లక్షణాన్ని ప్రతిబింబించింది. పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకు ఉపయోగకరంగా నిలిచింది. చైర్మన్ అక్కల రీశ్వంత్ రాయ్ యొక్క చొరవ, ప్రజాసేవాభావం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా కనిపించింది. ఇటువంటి చర్యలు రైతుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం డిసి వేపకాయల నారాయణరావు టిడిపి మండల అధ్యక్షుడు నారాయణమూర్తి వనం వీరబ్రహ్మం డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు గ్రామ రెవెన్యూ అధికారి ఈశ్వరరావు ఎంపీటీసీ కొప్పన లక్ష్మి స్థానిక కూటమి నాయకులు యాళ్ళ సత్తిబాబు నల్ల వసంత హరిణి కొటికలపూడి లక్ష్మీనారాయణ రెడ్డి శేషారావు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..
# కూటమి ప్రభుత్వం పని చేస్తుంది
### పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 2..** గత పాలనలో జరిగిన అవకతవకలు సరి చేయటానికి ,రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, కూటమి ప్రభుత్వం విశేషంగా క ృషి చేస్తుందని, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండల కేంద్రమైన ఆత్రేయపురం లో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ గ్రామసభలో, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్, ఆకుల రామక ృష?, వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాల్గొని, రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్దీ తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని,. లక్షలాది సమస్యలతో నిండిన వాటిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం సతమతం అవుతుందని, రెవెన్యూ మంత్రి అనగాని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించి అందించడానికి క ృషి చేస్తున్నట్లు తెలిపారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. గత సంవత్సరం ఆత్రేయపురంలో పడవల పోటీలు జిల్లా కలెక్టర్ సహకారంతో నిర్వహించామని, అవి మంచి పేరు తీసుకు వచ్చాయని ఈ సంవత్సరం మరింత ఘనంగా ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ మహేష్ కుమార్, టూరిజం శాఖ సహకారంతో రూ. 1కోటి నిధులు, దాతల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.. ఇందుకు ఆయనకు హ ృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు అన్నారు. సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల కోసమే బృహత్ ప్రణాళిక - రంగనాగ్

**పెద్దాపురం (మనసులో మాట) జనవరి 2..** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రైతుల కోసమే నూతన పాసు పంపిణీకీ కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. సామర్లకోట మండలం అచ్చంపేట, పనసపాడు గ్రామాల్లో పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, సామర్లకోట రెవెన్యూ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ప్రసంగించారు. ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ భూములు కలిగి, అర్హత ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం కొత్త పాసుపుస్తకాన్ని అందిస్తుందని తెలిపారు. రైతులంతా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ కోరారు. అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రభుత్వ రాజ్యముద్రతో కూడిన పాసు పుస్తకాలను అందిస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు నేత పాలకుర్తి శ్రీనివాస్ చౌదరి, సామర్లకోట రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూసిరెడ్డి శ్రీరాములు, సామర్లకోట మార్కెట్ కమిటీ చైర్మన్ అందుగుల మణికుమారి జార్జి చక్రవర్తి, పెద్దాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె మంగలక్ష్మీ రామారావు, నేతలు బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, పడాల వీరబాబు, నిడదవోలు వీర్రాజు, అరుణ్ వంశి, గోల్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం మరిడమ్మ తల్లికి
# స్వర్ణ పుష్పాభిషేకం



**పెద్దాపురం (మనసులో మాట) జనవరి 2..** భారత ప్రధాని నరేంద్ర మోడీ మాన్కీ బాత్ కార్యక్రమం ద్వారా జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన కాకినాడ జిల్లా పెద్దాపురం మరిడమ్మ తల్లికి శుక్రవారం వెండి బంగారు పుష్పాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి పుష్య మాస శుక్రవారం సందర్భంగా హరిద్రాభిషేకం, కుంకుమ పూజలు, స్వర్ణ, వెండి పుష్పాలతో పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం చండీ హెూమాన్ని నిర్మించినట్లు ఈవో విజయలక్ష్మి తెలిపారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాత వితరణ చేశారు. ఆలయ ప్రతినిధులు రమణ, క్రాంతి, శివ తదితరులు పాల్గొన్నారు.

### కయాకింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్
# ఆర్ మహేష్ కుమార్ కు ప్రమాదం
### - ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట (మనసులో మాట) జనవరి 2..** ఆత్రేయపురంలో ఈనెల 11, 12, 13వ తేదీల్లో జరగనున్న డ్రాగన్ పడవల పోటీలకు సంబంధించి కయాకింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రమాదానికి గురైనట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నరు. రాష్ట్రస్థాయి డ్రాగన్ పడవల పోటీలను ప్రచారం చేయాలన్న సంకల్పంతో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డిఓ పి శ్రీకర్, డీఎస్పీ మురళీమోహన్, కలిసి పులిదిండి నుంచి తాడిపూడి వంతెన వరకు ప్రమోషన్ గా పడవ ప్రయాణం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గతంలో కయాకింగ్ లో శిక్షణ పొంది ఉండడం చేత స్వయంగా ఆయన పడవను నడిపారని,ఈ సమయంలో ఆయన పడవ నుంచి స్కిడ్ కావడం మరలా తనకు తానుగానే పడవను అధిరోహించి నడపడం జరిగిందన్నారు. ఇదంతా కయాకింగ్ లో సహజమన్నారు. డ్రాగన్ పడవల పోటీల ప్రచారంలో భాగంగా ఆయన ఎంతో ఉత్సాహంగా ప్రజలను ఉత్తేజపరిచేందుకు ఈ కయాకింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఆ తర్వాత రెవెన్యూ సదస్సు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని కనుక ఈ అంశంపై దుష్ప్రచారాలు వద్దని ఎమ్మెల్యే మనవి చేశారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి రూ. 1 లక్ష విరాళం



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 2..** ఏడు వారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివ ృద్ధికి బాపట్ల జిల్లా బట్టిప్రోలు మండలం వెల్లటూరు చెందిన లుక్కా అశోక్, సంధ్య రాణి దంపతులు కుటుంబ సభ్యులు రూ, 1లక్ష 116 ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందించారు, దాతలకు ఆలయ అర్చకులు, వేదపండిట్లు ఫణి శర్మ, శిఖాన్ నరేన్ చక్రవర్తి, స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి, వేదఆశీర్వచనం, స్వామి చిత్రపటాన్ని అందజేశారు.



### ఉద్యోగ విరమణ చేసిన అధికారులకు

# ఘన సన్మానం

### - కాకినాడ ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులను శుక్రవారం ఘనంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సత్కరించారు.జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సమర్పణరావు కు ఉన్నత అధికారుల సమక్షంలో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందు మాధవ్ కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు .
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సుమారు 42 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు వివిధ పదవులను అధిరోహించి నేడు పదవీ విరమణ చేసిన సమర్పణ రావుకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారి ని ఆదేశించడం జరిగింది. వారి భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కుటుంబసభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, కాకినాడ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కేవీ సత్యనారాయణ, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మూర్తి, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సత్యమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సంక్రాంతి అంతర్వేది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### - జెసి ని శాంతి



**అమలాపురం(మనసులో మాట) జనవరి 2:** రెవెన్యూ అంశాలతో పాటు జనవరి నెలలో వచ్చే సంక్రాంతి, అంతర్వేది ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, రెవెన్యూ సిబ్బం దిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి భూమి రికార్డులు ముటేషన్లు, రీ సర్వే, అభ్యంతరాలపై దరఖాస్తుల స్వీకరణ, పెండింగ్, తిరస్కరణ శాతం, నిరీ?త టైమ్ లో పరిష్కారం లాంటి అంశాలపై సెక్షన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి మాసంలో వచ్చే సంక్రాంతి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఉత్సవాలను అధికారులు సమన్వయం తో జయప్రదంగా నిర్వహించాలని ఆదేశించారు.సమగ్ర భూ సర్వే,రి సర్వే పురోగతి, ఎఫ్ ఎం బి అడంగల్ 1-%దీ% అప్డేషన్, డిజిటల్ రికార్డులలో లోపాలను సరిదిద్దాలన్నారు. రిసర్వే అనంతరం రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల ను సకాలంలో పంపిణీ చేయాలన్నారు. 22-ఎ నిషేధిత జాబితా, పట్టా భూములు, అసైన్డ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చర్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భూ రెవిన్యూ, నీటి పన్ను నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ ట్యాక్స్ నాలా డిమాండ్ సేకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆక్రమణలు, ప్రభుత్వ భూముల సంరక్షణ ప్రభుత్వ భూములపై అనాథరైజ్డ్ ఆక్రమణల గుర్తింపు, తొలగింపు అంశా లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కుల, ఆదాయం, స్థానిక నివాస, ఇంటిగ్రేటెడ్ సర్టిఫి కేట్లు జారీ టైమ్లైన్లో చేపట్టాలన్నారు.గ్రామ వార్డు సచివాలయాల ద్వారా వచ్చే రెవిన్యూ సేవల ఫిర్యాదుల పరిష్కారం గడువు లోపల పూర్తి చేయాలన్నారు. కోర్టు కేసుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిష్కారం లభించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి రెవెన్యూ సమస్య లన్ని రెవెన్యూ క్లియరెన్స్ ద్వారా పరిష్కరించాల న్నారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిపూర?ంగా పరిష్కరించడమే రెవెన్యూ క్లినిక్కుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నమో దైన అర్జీల పరిష్కారం కొరకు సంబంధిత గ్రామాల లోకి దస్త్రాలను తీసుకువెళ్లి విచారించాల్సి ఉందన్నారు. తొమ్మిది జిల్లాలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా అర్జీదారుల అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. రెవిన్యూ దస్త్రాలను డిజిటై జేషన్ చేయాలన్నారు. పాత దస్త్రాలన్నింటిని అత్యంత భద్రతతో స్కానిం గ్ చేసి, తదుపరి సంబంధి త పోర్టల్ లో నిక్షిప్తం చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ పరిపాలన అధికా రి కడలి కాశీ విశ్వేశ్వరరా వు సెక్షన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూసేవల్లో పారదర్శకతే ప్రామాణికం

### - కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీషదేవి



**రంపచోడవరం (మనసులో మాట) జనవరి 2..** రెవెన్యూ సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం మండలం గోగుమిల్లి గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం తహసీల్దార్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పాసు పుస్తకాల్లో లబ్ధిదారులు ఫోటోలు బదులు వేరే ఫోటోలు ఉండేవన్నారు. అసలు హక్కుదారులు ఫోటోలు లేకుండా ఉండేవాని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో రెవిన్యూ సేవల్లో ఎలాంటి అలసత్వం లేకుండా పూర్తి పారదర్శకంగా అమలు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో రీ -సర్వే నిర్వహించడం జరిగిందందని తెలిపారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో రీ -సర్వే చేయించు కున్న లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ప్రభుత్వ రాజముద్ర తో మంజూరు చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా రంపచోడవరం మండలంలో నేటి నుండి జనవరి 9 వ తేది వరకు ఆయా గ్రామాల్లో ఈ పాసు పుస్తకాలు అందిస్తారని తెలిపారు. మండల వ్యాప్తంగా గోగుమిల్లి-91, భీమవరం -80, జాగరంపల్లి - 95, నల్లగొండ -161, పెద బారంగి -105, పెదపాడు -44 మరియు డోకులపాడు -41 మంది లబ్ధిదారులకు కొత్త పాసు పుస్తకాలు మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం ఆమె చేతులు మీదుగా లబ్ధిదారులకు కొత్త పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే సహాయ కలెక్టర్ సాహిద్ మాట్లాడుతూ పాసు పుస్తకాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన ద ృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఏ ఎం సి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, సర్పంచ్ వెంకట లక్ష్మి, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, పతివాడ రమణ, బూత్ ఇంచార్జి పారా వెంకన్న బాబు, టి బాబురావు, డిప్యూటీ తహసీల్దార్ జిలాని, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ నిర్మల కుమారి పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం





**అమలాపురం (మనసులో మాట) జనవరి 2 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాభివ ృద్ధితో పాటు పేదలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారని పి గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామంలో వాడవాడకు మన ఎమ్మెల్యే గిడ్డి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నేదునూరు నల్లచెరువు ఎన్ పెదపాలెం గ్రామానికి చెందిన ప్రజలు వందల సంఖ్యలో ఈ కార్యక్రమము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కార్యాలయానికి కొంతమంది మాత్రమే వచ్చి వారి సమస్యలు పరిష్కరించుకుంటున్నారని మిగిలిన బాధితులు పార్టీ కార్యాలయానికి రావడం లేదని మనమే వాళ్ళ దగ్గరికి వెళ్లి స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలనే ఆలోచనతో వాడవాడకు మన ఎమ్మెల్యే గిడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లోనూ కూటమి ప్రభుత్వం లో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు కలయిక పి గన్నవరం నియోజకవర్గంలో తప్ప ఎక్కడా లేరని అయితే ఈ కలయికని చూసి కొంతమంది అసూయపడి లేనిపోని ఆరోపణ చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే ఖ ఖండించారు. అలాగే అయినవిల్లి మండలంలో వాడవాడకు మన ఎమ్మెల్యే గిడ్డి కార్యక్రమం 6 వారాలు పాటు రోజుకు మూడు గ్రామాలు చొప్పున నిర్వహించడం జరిగిందని మరొక రోజుతో అయినవిల్లి మండలంలో ఈ కార్యక్రమం ముగిస్తుందన్నారు. ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమానికి 229 మంది లబ్ధిదారులు అర్జీలు పెట్టుకున్నారని వీటిలో అత్యధికంగా ఇండ్ల స్థలాల కోసం అర్జీలు ఉన్నాయన్నారు. అలాగే నేదునూరు గ్రామానికి చెందిన ఇద్దరు నల్లచెరువు గ్రామానికి చెందిన ఒకరికి ఆరోగ్య పరిస్థితులు బాగా లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని సమావేశంలో చెప్పగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున 30 వేల రూపాయలు తక్షణమే అందించడం జరిగింది. అలాగే వంటగ్యాస్ లేక కట్టెల పొయ్యిలపై వంట చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నామని ఐదుగురు మహిళలు సమావేశంలో ఎమ్మెల్యే ముందు ఉంచగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడకక్కడే వారికి వంటగ్యాసులు ఎమ్మెల్యే చేతులు మీద అందజేశారు. అలాగే రెండు కాళ్లు చొచ్చుబేడి నడవలేని స్థితిలో ఉన్న ముగ్గురు వికలాంగులకు మూడు ట్రై సైకిళ్ళు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. తక్షణ సహాయం చేసిన బాధితుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వచ్చి మాకు దేవుడే మిమ్మల్ని ఎమ్మెల్యేగా మా నియోజకవర్గాన్ని పంపించారని వారు కన్నీళ్లు పెట్టుకున్న తీరు సమావేశంలో అందరిని కదిలింప చేసింది. ఇలాంటి ఎమ్మెల్యే ఎన్ని దఫాలైనా ఎమ్మెల్యేగా నెగ్గించుకుంటామని సమావేశంలో వారు మాట్లాడగా సమావేశంలో ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేసారు. లబ్ధిదారులు పెట్టుకున్న అర్జీలపై అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి లబ్ధిదారులకు తక్షణమే ఆర్థిక సాయం చేస్తు సామాగ్రి అందించడానికి సహకరిస్తున్న అయినవిల్లి తహసిల్దార్ విద్యాపతిని ఎమ్మెల్యే కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసే వారినే కదా ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకునేదని పార్టీలకతీతంగా పలువురు నాయకులు కొనియాడటం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోవర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన నేత వై శ్రీను జన్మదినోత్సవం

### - విస్తృతంగా జన సైనికుల సేవా కార్యక్రమాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** జనసేన పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక జాంపేటలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, వివిధ వార్డు నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, నగర ప్రముఖులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేద మంత్రాలతో పురోహితులు ఆశీర్వచనం చేయగా ముస్లిం పెద్దలు దువా, క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వంద మంది పేద మహిళలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష? చేతుల మీదుగా జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఎంతో కమిట్మెంట్ గా మెగా కుటుంబానికి జిల్లా నుంచి ఒక ప్రతినిధిగా ఉంటూ పార్టీ నిర్మాణంలో గాని ఎదుగుదలలో గాని నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు వై శ్రీనివాస్ అని కొనియాడారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఎంతో కాలంగా పార్టీని, సిద్ధాంతాలకు కట్టుబడి, ఎక్కడా గీత దాటకుండా ప్రవర్తించిన అతి తక్కువ నాయకుల్లో వై శ్రీనివాస్ ఒకరని కొనియాడారు. బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తాను జనసేన పార్టీలో చేరడానికి ముఖ్య కారకుడు వై శ్రీనివాస్ అని, రాజమండ్రి వరకే కాకుండా పార్టీ పెద్దలతో ఎంతో మందితో మంచి సంబంధాలు కలిగి పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు పనిచేస్తున్న నాయకుడు వై శ్రీనివాస్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నర్సిపల్లి హారిక, టీడీపీ సీనియర్ నాయకుడు, గుడా మాజీ చైర్మన్ గన్ని క ృష?, నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రా వేణుగోపాల్ రాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాశి నవీన్, దొండపాటి సత్యంబాబు, జనసేన పార్టీ వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర నాయకులు, నగర నాయకులు, వార్డు నాయకులు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జన సైనికులు స్థానిక గౌతమి జీవ కారుణ్య సంఘంలో అల్పాహారం, భోజనాలు వితరణ చేయగా ప్రియదర్శిని చెవిటి, మూగ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, మదర్సా పిల్లలకు, వ ృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.



# ద్వాక్రా గ్రూప్ సభ్యురాలు కి ఎగ్ కార్ట్ అందజేత

### - కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ( మనసులో మాట) జనవరి 2..** స్థానిక గోడారిగుంటలో గల క్యాంపు కార్యాలయం వద్ద సెర్ప్ వారి ఆధ్వర్యంలో ఎన్ఈసీసీ వారి ఆర్థిక సహకారం తో కరప మండలం గొర్రిపూడికి చెందిన ద్వాక్రా గ్రూప్ సభ్యురాలు ఎర్రంనీడి పద్మావతికి కుటుంబ పోషణార్థం వ్యాపారం చేసుకోవడానికి 50,000 రూపాయలు విలువ చేసే ఎగ్-కార్ట్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నల్లే ప్రసన్న,రంభాల వెంకటేశ్వర రావు, తాటికాయల బుజ్జి,కరెడ్ల గోవింద్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, అనుకూల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం, జోకా తాతాజీ, బుజ్జి, యాళ్ల పండు, పుల్ల శ్రీ రాములు, పాండ్రంకి రాజు, దాసరి శివ, జీని శ్రీను, కరప ఎంపీడీఓ శ్రీనివాస్, కరప ఏపీఎం, ఎన్ఈసీసీ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

### అమలాపురం ఆర్టీసీ డిపోలో

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**అమలాపురం (మనసులో మాట) జనవరి 2..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలు శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ బస్సు డ్రైవర్లు డ్రైవ్ చేసే సమయంలో సెల్ ఫోన్లు ఫోన్లో మాట్లాడటం మద్యం సేవించడం ట్రాఫిక్ సిగ్నల్ పట్టించుకోకపోవడం లాంటి నిర్లక్ష్య పనులు అసలు చేయరాదని హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే జరిగే అనర్థాలపై ఆర్టీసీ పై ప్రజలకు నమ్మకం పోతుందని ఆయన డ్రైవర్లకు సూచించారు. అనంతరం జిల్లా ప్రజారాణాధికారి ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అవగాహనతో కూడిన డ్రైవింగ్ డ్రైవర్లు చేయాలని ఆయన తెలిపారు. డిపో మేనేజర్ డిఎల్ ఎన్ శర్మ ట్రాఫిక్ ఇంచార్జ్ ప్రతిమకుమారి గ్యారేజ్ ఇన్చార్జ్ దేవి ఓపిఆర్ఎస్ సూపర్వైజర్ వరహాల బాబు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీలు అన్నీ పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి




**రంపచోడవరం (మనసులో మాట) జనవరి 2..** ప్రతీ శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకముగా ప్రతీ వారం ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న అన్ని సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం పలు గ్రామాల నుండి వచ్చిన వినతులు స్వీకరించచారు వెంటనే స్పందించిన ఆమె సంబందిత అధికారులకు చరవాణిలో మాట్లాడి త్వరిత గతిన పరిస్కారం చేయాలని ఆదేశించారు. ఒకవేళ పరిస్కారం కాకపోతే అందుకు గల కారణాలు తెలియజేస్తూ పరిస్కార మార్గాలు తెలపాలని సూచించారు. పలు మౌళిక వసతులు సమస్యలపై ప్రజా దర్బార్ లో ఆమె ద ృష్టికి రాగా పరిస్కారం చేశారు. ఆమె వెంట రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, మొల్లేరు సొసైటీ చైర్మన్ పాము అర్జున్, ప్రాంతీయ ఆసుపత్రి అభివ ృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.20లకే కేజీ గోధుమ పిండి పంపిణీ ప్రారంభం - జేసీ వై మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా లబ్ధిదారులకు పోషకాహార భద్రతను మరింత బలోపేతం చేయడం, ఆహార వైవిధ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలో జనవరి 2026 మాసం నుంచి ప్రతి రైస్ కార్డుకు 1 కేజీ గోధుమ పిండి ప్యాకెట్ను కేవలం రూ.20లకే పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, కలెక్టర్ (పౌర సరఫరాలు) వై మేఘా స్వరూప్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డు పరిధిలోని చందా సత్రం సచివాలయం వద్ద ఉన్న ఎఫ్పీ షాప్ నెం. 0481013 లో నిర్వహించిన గోధుమ పిండి పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొని వినియోగదారులకు కొనుగోలు చేసిన గోధుమ పిండి అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో చౌక ధరల దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు కొనుగోలు చేసే వినియోగదారులకు గోధుమ పిండి పథకంలో భాగంగా రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా గోధుమ పిండి పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గాను రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని 105 చౌక ధరల దుకాణాల పరిధిలో ఉన్న 83,482 రైస్ కార్డుదారులకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించబడినట్లు ఆయన తెలిపారు. ఈ నెల నుంచి సంబంధిత రైస్ కార్డుదారు లందరూ ప్రస్తుతం అందజేస్తున్న రేషన్ సరుకులతో పాటు రూ.20లు చెల్లించి 1 కేజీ గోధుమ పిండి ప్యాకెట్ను పొందవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వీ పార్వతి, రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ పాపారావు , రేషన్ షాప్ డీలర్ రాగోలు సూరిబాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఓసీలకు కూడా రక్షణ చట్టం తేవాలి..

**- కూటమి ప్రభుత్వానికి గుదే రఘు నరేష్ విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రవర్ణాల మనుగడ, జీవనోపాధితో పాటు రక్షణ కల్పించడం కోసం రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కాపునాడు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్ డిమాండు చేశారు.శుక్రవారం రాజమహేంద్రవరం కాపునాడు కార్యాలయం నుంచి ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాపు, కమ్మ, రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య, ఇతర కులాలకు కూడా అభద్రతాభావం కలగకుండా ఉండేలా మిగతా సామాజిక వర్గాలకు కల్పిస్తున్నట్లే రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని కులాలను సమదృష్టితో కూటమి ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓసీ సామాజిక వర్గంలో ఉన్న వారు కూడా అధిక సంఖ్యా బలంతో ఉన్నారనే విషయాన్ని గ్రహించా లని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న ఓసీ ప్రజా ప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించి త్వరితగతిన ఓసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని రఘు నరేష్ కోరారు. దీనిపై త్వరితగతిన కార్యాచరణ చేసి ఓసీ సామాజిక వర్గానికి మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు.

## నైపుణ్యం పోర్టల్‌తో జీవనోపాధి మెరుగుదల

**- నిరుద్యోగ యువత, తక్కువ వేతన ఉద్యోగులకు రిజ్యూమ్ బిల్డింగ్ అవకాశం**
**- వీజీడీ మురళి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** నిరుద్యోగ యువతతో పాటు వివిధ సంస్థల్లో సరైన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో నైపుణ్యం పోర్టల్‌లో రిజ్యూమ్ బిల్డింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వీజీడీ మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ వృత్తి అనుభవం, నైపుణ్యాలు, శిక్షణ వివరాలను నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు, మెరుగైన వేతనాలకు అనుగుణంగా ప్రామాణిక రిజ్యూమ్‌ను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. పనిచేస్తున్నప్పటికీ తగిన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలు పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అప్‌స్కిల్లింగ్, స్కిల్ సర్టిఫికేషన్, ఉద్యోగ మేళాలు, ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా రూపొందిన రిజ్యూమ్‌లు కంపెనీలకు సులభంగా అందుబాటులో ఉండటంతో ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతమవుతుందని, తద్వారా అభ్యర్థుల ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలిపారు.

### జిల్లాలో మాతా, శిశు మరణాలు జీరో శాతం నమోదులో వైద్యులు, సిబ్బంది

## అత్యంత అప్రమత్తతో వైద్యసేవలు అందించాలి





**ఏలూరు, జనవరి 02(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మాత ృ,శిశు మరణాలుపై సంబంధిత కమిటీ సభ్యులు, బాధిత కుటుంబాలు సమక్షంలో వైద్యాధికారులులు, సిబ్బందితో కలసి జిల్లాలో జూలై టు సెప్టెంబరు మూడు నెలలు కాలంలో మాత ృమరణాలు 1, శిశు మరణాలు 47 కేసులు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సుదీరంగా సమీక్షించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మాత ృ,శిశు మరణాలు జరగకూడదనే లక్ష్యంతో పనిచెయ్యాలని ఆదేశించినను, ప్రతినెల మరణాలు నమోదు కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి మహిళ మూలస్తంభం అని, ఆమె చనిపోతే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అవుతుందని అన్నారు. పిల్లలకు విద్యకు దూరం కావడం తదితర ఎన్నో సమస్యలు తలెత్తుతాయని అన్నారు. జిల్లాలో మాత ృ, శిశు మరణాలు జీరోశాతం ఉండేలాగా క ృషిచెయ్యాలని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో కూడా స్వయంగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నామని అన్నారు. కొన్ని కేసులలో ప్రైవేటు హాస్పిటల్స్ గర్భిణీకి ప్రసూతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి కేసును చాలెంజీగా తీసుకుని తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రెగ్నెన్సీ కేసును ఎలా ట్రీటు చెయ్యాలి, హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసును ఏ విధంగా ట్రీటు చెయ్యాలి అనే వ్యత్యాసాన్ని పూర్తిగా కేసును స్టడీ చేసుకున్న తర్వాతనే వైద్యాన్ని అందించాలని సూచించారు. వారికి అనుకూలంగా లేని కేసులను వేరే హాస్పిటల్స్ కు సకాలంలో రిఫర్ చెయ్యాలని సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో చివరివరకు వేచి చూడకుండా గర్భం దాల్చిన నాటి నుండే ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలని, ఒకవేళ గర్భవతి అయితే ఇబ్బంది ఉన్నప్పుడు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతి బిడ్డ ఆరోగ్య వంతంగా పెరిగేందుకు వైద్యులు కృషి ఎంతో అవసరమన్నారు. గర్భిణీ స్త్రీలకు, రోగులకు సేవాభావంతో ఉన్నతమైన వైద్యసేవలు అందించాలని అన్నారు. నెలలు నిండని పిల్లలు ముందుగా డెలివరీలు ఎందుకు అవుతున్నాయని వైద్యనిపుణులు, వైద్యులు అధ్యయనం చెయ్యాలని అన్నారు. స్కానింగు చేసినప్పుడు శిశువుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లుంటే ముందుగానే తగు వైద్యసేవలు అందించాలన్నారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్య గుణాలుపై తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా ప్రధాన హాస్పిటల్ లో పుట్టిన శిశువులకు తగు జాగ్రత్తలు, వైద్యసేవలు అందించుటకు కావలసిన అధునాతన పూర్తిస్థాయిలో ఎక్యూప్మేంటు కావలసినవి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

## సర్పవరంలో పైప్‌లైన్ లీకేజీతో పంటలు మునక

**- ప్రజాదర్బార్‌లో రైతుల అర్జీ**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలోని సర్పవరం రైల్వే స్టేషన్ సమీపంలో పైపులైన్ లీకేజీ కారణంగా తమ పంట పోలాలు నీట మునిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని అర్జీ సమర్పించారు.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్‌లో అర్జీ పెట్టుకుంటే సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో తాము ఇక్కడికి వచ్చామని రైతులు తెలిపారు. తమ సమస్యను కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తికి వివరించామని చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించి కాకినాడ రూరల్ ఎంపిడీవోతో పాటు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారని రైతులు వెల్లడించారు. కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, ప్రజలలో నమ్మకం కలిగించే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 37వ వారం ప్రజాదర్బార్‌లో దివ్యాంగుల ఫించన్, రైతుల పంట ముంపు సమస్య, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం వంటి పలు అంశాలపై అర్జీలు అందాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకన్న,సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, జున్నూరు బాజ్జీ, కామాడి దశరధ్, సిరియాల కొండబాబు, డీఆర్యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్, చీకట్ల వెంకటేష్, బంగారు రాజు గౌరీ శంకర్, ఐటీడీపీ పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఏలూరు/ పెదపాడు,జనవరి 02 (మనసులో మాట)..** పెదపాడు మండలం పాతముప్పర్రు గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం ఈదులగుంట గ్రామానికి సంబంధించిన రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త 95 పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ రైతులకు అందజేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో మొదటివిడతగా 1256 పాసు పుస్తకాలు వచ్చాయని, ఈదులగుంట గ్రామానికి ఈ రోజు 95 పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు భూహక్కులను మరింత భద్రపరిచే సమగ్రమైన సంస్కరణాత్మక తొలి అడుగని జిల్లా జాయింటు కలెక్టరు అభివరి?ంచారు.రాజముద్ర పాసు పుస్తకాలు ద్వారా ప్రతి రైతు భూమి వివరాలు స్పష్టంగా తప్పుల్లేకుండా, భవిష్యత్తు తరాలకు కూడా విశ్వసనీయమైన శాశ్వత రికార్డులుగా అందుబాటులో ఉండేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రీ -సర్వే ద్వారా గ్రామాలు వారీగా భూసర్వే, భూమి సరిహద్దులు పునఃస్థాపన, రికార్డులు సరిదిద్దడం పూర్తి చేసి, ఇప్పుడు అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలు ప్రత్యక్ష వెబ్‌ల్యాండు డేటా ఆధారంగా తప్పుల్లేకుండా ముద్రించ బడ్డాయన్నారు. ఈ రికార్డులు స్పష్టంగా ఉండడం వల్ల భూవివాదాలు తగ్గి, వారసత్వ బదిలీలు, మ్యూటేషన్లు, రిజిస్ట్రేషన్లు సులభంగా, పారదర్శకంగా జరగడానికి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. ప్రస్తుతం అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలుపై రాష్ట్ర రాజముద్ర ముద్రించబడడం ద్వారా ఇవి ప్రభుత్వానికి అధిక ృత భూహక్కులు పత్రాలుగా మరింత ప్రామాణికత పొందాయని అన్నారు. ప్రతి పాసు పుస్తకంలో క్యూఆర్ కోడ్ కల్పించడం ద్వారా రైతు భూమి వివరాలు ఆన్‌లైన్ లో తక్షణమే ధ ృవీకరించుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు.

## దేవాంగ సంఘీయుల ఆత్మీయ సమావేశం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం 5 గంటలకు "దేవాంగ ఆత్మీయ సమావేశం" శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపంలో నగర అధ్యక్షుడు రొబ్బి విజయశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రొబ్బి విజయశేఖర్ మాట్లాడుతూ దేవాంగులు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. దేవాంగుల దేవాంగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రంలోని దేవాంగుల ఉన్నతికి సంఘీయులు కృషి చేయాలని సూచించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేవాంగులు రాజమండ్రి లో ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించాయని, ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి దేవాంగ యువత ముందుకు రావాలని కోరారు. అలాగే తమ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ సంవత్సరమంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాజమండ్రి కమిటీ సభ్యుడు పుచ్చల రామకృష్ణ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర డైరెక్టర్ గాను, బళ్ళా శ్రీనివాసరావు రెడ్ క్రాస్ జిల్లా సభ్యుడుగాను, పిచ్చిక అనిల్ కుమార్ ఎన్జీవో నగల అధ్యక్షుడిగాను, బొమ్మన గౌరి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ గాను వివిధ పదవులు పొందిన సందర్భంగా అభినందన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపం అధ్యక్షుడు గంపా సోమలింగేశ్వరరావు (బాబు), ద్వారా పార్వతీసుందరి, కేకే సంజీవరావు, చింతా చలపతి, గంపా గిరిబాబు, బత్తుల రాజేశ్వరరావు, అల్లక సాంబ, నల్లా రామారావు, పూర్ణిమ ప్రసాద్, అల్లాడ సూర్య ప్రకాశరావు, చప్పటి జయలక్ష్మి, అల్లాడ శ్యామల, మావూరి బాబూరావు, ముప్పన శ్రీనివాస్, బళ్ళా సత్తిబాబు, బీర పద్మనాభ రావు, ఆకాశపు గోపాలరావు, అల్లంకి నాగేశ్వరరావు, చప్పటి సత్యనారాయణ, అల్లంకి మణికంఠ, దేవాంగ సంఘీయులు హాజరయ్యారు.



### ప్రజాదర్బార్ కు

## పోటెత్తిన అర్జీదారులు

- ప్రజల దగ్గరికి ప్రభుత్వం రావాలి....
- అదే మా నినాదం......
- చెప్పింది చేసి చూపించే కూటమి ప్రభుత్వం ఇదే
- కో-కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)

**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో శుక్రవారం కరప మండలం అరట్లకట్ల గ్రామంలో పెద్ద ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడు తెలుగుదేశం పార్టీ రథసారధి మంత్రి నారా లోకేష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది ప్రధాన సమస్యలు పీఎం కిసాన్ డబ్బులు పడటం లేదు దీపం పథకంలో వర్తించట్లేదని ఉద్యోగ-ఉపాధి అవకాశాలు, ఇల్లు స్థలాలు, డ్రైనేజీ నిర్మాణం, వైద్య సహాయం,బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లో పేరు మార్పులు-చేర్పులు, పింఛన్లు, వంటి అంశాలపై మొత్తం 143 వినతులు అందాయి. వాటిలో పలు సమస్యలు వెంటనే పరిష్కరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, కాకరపల్లి చలపతిరావు, కౌజు నెహ్రూ,ఏటుకూరి నాగమణి, కంచి మూర్తి లావణ్య, పొదరపు ఉమా, గుడాల లోవరాజు, దవులూరి కృష్ణ కాంత్,జనసేన గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్, ఎర్ర మాటి మార్కండేయులు మందరపు చిట్టిబాబు, సవరపు సత్తిబాబు, వేగుళ్ల రామకృష్ణ, కురుకురి గోపాలకృష్ణ, మడిపల్లి ప్రకాష్, ఎర్ర మాటి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో ఎస్సై టీ రామకృష్ణ



**కోటనందూరు( మనసులో మాట) డిసెంబర్ 2..** కోటనందూరు మండలం తాటిపాక గ్రామంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించకుండా మోటార్ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లకు కోటనందూరు ఎస్ఐ టీ. రామకృష్ణ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణరక్షణ జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టం గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ కుటుంబాలను, తమ జీవితాలను రక్షించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని పోలీస్ శాఖకు సహకారం అందించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందరరేగా తెలియజేయడం జరిగినది.

## రోడ్డు మార్జిన్లలో చెత్త తొలగింపు



**రంపచోడవరం (మనసులో మాట) జనవరి 2..** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి గోపవరం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను జేసీబీ పెట్టి శుభ్రం సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి శుక్రవారం శుభ్రం చేయించారు. ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం అనంతరం తామరపల్లి గ్రామంలో నర్సాపురం పి హెచ్ సి అధికారులు నిర్వహించిన మెడికల్ క్యాంపును పరిశీలించి విద్యారులను వైద్య పరిశీలించెటప్పుడు ఏమైనా రిఫర్ల చేసేది ఉంటే ఖచ్చితంగా తల్లిదండ్రులకు టీచర్లుకు తెలిజెయండి ప్రస్తుతం వాతావరణంలో మార్పులో పిల్లలకి జలుబు జ్వరాలు వచ్చేయ్ అవకాశం ఉందని వాటి పట్టల జాగ్రత్త వహించాలల్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజిత,ఇంచార్జి పంచాయతి కార్యదర్శి ఫాండు,వార్డ్ మెంబెర్స్ గంగా, ప్రసాద్, హెచ్ వి,ఏఎన్ఎమ్ పద్మసుహాసిని,హెల్త్ అసిస్టెంట్ సతీష్,ఎమ్మెల్హెచ్పీ బులియ్యమ్మ,వెలోరే అసిస్టెంట్ శ్రీనివాస్,డిజిటల్ అసిస్టెంట్ హరి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక డైరీ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** జన విజ్ఞాన వేదిక (జేవీవీ) తూర్పు గోదావరి జిల్లా డైరీ, క్యాలెండర్ ను జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దృక్పథాన్ని సమాజానికి చేరువ చేయడంలో జరిగే కార్యక్రమాల్లో సహకరించవలసిందిగా జేవీవీ నాయకులు కోరగా పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని పెంచే కార్యక్రమాలకు తమ వంతు సహాయం తప్పక అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కే భీమయ్య ప్రధాన కార్యదర్శి ఎన్ రవిబాబు, గౌరవాధ్యక్షుడు వై పైడియ్య, టీ శ్రీగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బాలాజీ ప్రసాద్ పాండేకు అరుదైన పురస్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** మానవ హక్కుల కార్యకర్త, న్యాయవాది అణగారిన వర్గాల మహిళలు, బాలలు ప్రమాదాల బారినపడి మరణించిన కుటుంబ సభ్యుల హక్కుల కోసం విశేషంగా కృషి చేసి.. వారికి న్యాయం జరిగేలా చేసినందుకు 2025వ సంవత్సరానికి బాలాజీ ప్రసాద్ పాండేకు మెరిట్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెలెన్స్ వరించింది. పాండే గతంలో వివిధ దేశాల మానవ హక్కుల పరిరక్షణ సంస్థల నుంచి గౌరవ డాక్టరేట్, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమిషన్ అమికస్ క్యూరీగా పనిచేశారు. పాండేకు మెరిట్ సర్టిఫికెట్ రావడం పట్ల పలువురు న్యాయవాదులు, సన్నిహితులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖరీఫ్‌లో లక్ష్యానికి చేరువగా వరి సేకరణ

### - జేసీ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** ఖరీఫ్ 2025-26 సీజన్‌లో తూర్పు గోదావరి జిల్లాలో వరి సేకరణ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీజన్‌కు గాను తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి అంచనా వేయగా, జనవరి 1, 2026 నాటికి 3,67,852.240 మెట్రిక్ టన్నుల వరిని పిపిసిల ద్వారా సేకరించామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 47,426 మంది రైతులు వరి విక్రయానికి ముందుకు వచ్చారని వివరించారు. సేకరించిన వరి ధాన్యం విలువ రూ. 871.44 కోట్లకు చేరిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొత్తం 70,476 ఎఫ్టీఓలను రూపొందించగా, అందులో 67,315 ఎఫ్టీఓల ద్వారా రూ. 822.08 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. ఇంకా రూ. 49.36 కోట్ల మేర చెల్లింపులు మిగిలి ఉండగా, 3,161 ఎఫ్టీఓలు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. మిగిలిన చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మండలాల వారీగా పరిశీలిస్తే నిడదవోలు మండలంలో అత్యధికంగా 40,930.120 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. గోకవరం, బిక్కవోలు, ఉండ్రాజవరం, కొవ్వూరు, కోరుకొండ, తాళ్లపూడి, సీతానగరం, గోపాలపురం వంటి మండలాల్లో కూడా గణనీయమైన స్థాయిలో సేకరణ జరిగిందన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 1,570.160 మెట్రిక్ టన్నుల వరి సేకరించినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేకరణ, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. మిగిలిన వరి సేకరణతో పాటు పెండింగ్ చెల్లింపులు కూడా త్వరలో పూర్తి చెయ్యడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ చెయ్యడం జరిగిందని తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ కు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మంగరాజు, జయశ్రీ శుభాకాంక్షలు



గోకవరం (మనసులో మాట), జనవరి 2 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ని విశాఖపట్నంలోని ఆయన నివాసానికి వెళ్లిన బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### 20 ఏళ్ల నుండి శిథిలావస్థలో ఉన్న

# రోడ్డు కు మహార్దశ

### - ఎమ్మెల్యే గిడ్డి చొరవతో రోడ్డు నిర్మాణానికి 3. 20 కోట్లు నిధులు మంజూరు
### - రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిడ్డి



**అయినవిల్లి (మనసులోమాట) జనవరి 2..** అయినవిల్లి మండలం లో కె జగన్నాధపురం -ముక్తేశ్వరం సెంటర్ వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు రోడ్డు 20 ఏళ్ల నుండి శిథిలావస్థలో ఉండటంతో ముక్తేశ్వరం నుండి జగన్నాధపురం మీదుగా ముమ్మిడివరం వెళ్లే ప్రయాణికులు,ఆ రోడ్డు వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ నరకయాతన పడ్డారు. గత వైసిపి కాలంలో కనీసం ఒక గుంత కూడా పూడ్చలేదు. రోడ్డు నిర్మాణం కోసం పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవతో 3.20 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముక్తేశ్వరం సెంటర్ వద్ద ఆ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్తేశ్వరం సెంటర్ నుండి కే జగన్నాధపురం వరకు నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం 3.20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో కనీసం ఈ రోడ్డు వైపు కన్నెత్తి కూడా గత పాలకులు చూడలేదని అలాంటి వైఎస్ఆర్సిపి నాయకులు ఈ రోడ్డు అభివృద్ధి చేయాలంటూ ఇటీవల గుంతల్లో మొక్కలు నాటి నిరసన తెలపడం ఎంత విడ్డూరంగా ఉందో ప్రజలు ఆ దృశ్యాలు చూసి నవ్వుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి అంతా గాలికి వదిలేసి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మెచ్చుకోవటం పోయి పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందని ఇదే రోడ్డు నిర్మాణం కోసం గతంలో టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆ టెండర్లు వెనక్కి వెళ్లాయని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం కోసం పలుమార్లు విజయవాడ సెక్రటేరియట్లో అధికారులను కలిసి నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చేయడానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు . కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎంత జరుగుతుందో పీ గన్నవరం నియోజక వర్గంలో జరిగిన రోడ్ల అభివృద్దే ఇందుకు ఉదాహరణగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది

### - ఆత్రేయపురం లో వైసీపీని వీడి టిడిపిలో చేరిక - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 2..** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలు ప్రజలకు మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా సాగుతున్న కూటమిపాలన వైపు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని అన్నారు. వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో ఆత్రేయపురం కుమ్మరి గూడెనికి చెందిన 50 శాలివాహన కుటుంబాలు శుక్రవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ముళ్ళపూడి భాస్కరరావు,కుసంపూడి రామకృష్ణరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఆరంభ్ ప్రీ-ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రామ్ ప్రారంభం



**గండేపల్లి. (మనసులో మాట )జనవరి 2..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) మరియు ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో "ఆరంభ్" ప్రీ-ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రామ్ జనవరి 2, 2026న ఘనంగా ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 2 నుంచి 10 వరకు ఎనిమిది రోజుల పాటు జరగనుంది. విద్యార్థి ఆవిష్కర్తలను రిఫైన్ చేయడం, వాలి డేట్ చేయడం, బిల్డింగ్ చేయడం ద్వారా వారి వర్కింగ్ ప్రోటోటైప్‌లను మెరుగుపరచడానికి రూపొందించిన ఈ ప్రోగ్రామ్ నిపుణుల మెంటరింగ్, హ్యాండ్స్-ఆన్ మార్గదర్శకత్వం అందిస్తుంది. ఆలోచనలను వాలిడేట్ చేయడం, బిజినెస్ మోడల్స్‌ను బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ఇన్‌క్యుబేషన్ రెడీ స్టార్టప్‌లుగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాందినీ చందన, చైర్ ఉమెన్, సీఐఐ. నల్లమిల్లి శ్రీ హర్ష, హెడ్ ఆఫ్ మార్కెటింగ్, వాధ్వని ఫౌండేషన్ పాల్గొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో 20కు పైగా బృందాలు పాల్గొంటున్నాయి. 15కు పైగా సెషన్స్, 10కు పైగా స్పీకర్లు ద్వారా విద్యార్థులకు వర్క్‌స్పేస్, మెంటరింగ్, టెక్నికల్ సపోర్ట్, ప్రోటోటైపింగ్, ఐపీఆర్ అవగాహన మరియు ఇన్‌క్యుబేషన్ పాత్‌వే వంటి ప్రయోజనాలు అందించబడుతున్నాయి. ఈ కార్యక్రమం విద్యార్థులలో వ్యవస్థాపకత ఆలోచనను పెంపొందించి, వారి ఆవిష్కరణలను వాస్తవిక స్టార్టప్‌లుగా మార్చేందుకు దోహదపడుతుంది. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, "ఆరంభ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు తమ ఆలోచనలను ప్రోటోటైప్‌లుగా మార్చి, ఇన్‌క్యుబేషన్ రెడీ స్టార్టప్‌లుగా అభివృద్ధి చేసే అద్భుతమైన వేదిక. ఈడీసీ మరియు ఐఐసీ మద్దతుతో మా విద్యార్థులు ఆవిష్కరణల రంగంలో మరిన్ని మైలురాళ్లు సాధిస్తారని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఆదిత్య యూనివర్శిటీ భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులలో వ్యవస్థాపకత ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎమ్. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ల డా. రమేష్ ఆదిరెడ్డి, డా. రవి తంగజన్ , డీన్ డా. సంజీవ్ రావు, అసోసియేట్ డింగ్ డా. రాజేష్, కోఆర్డినేటర్ చరణ్ సంజీవ్, కళ్యాణ్ చక్రవర్తి, ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి

### -ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష






**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, ప్రజల్లో ప్రభుత్వంపై పాజిటివ్ పర్సెప్షన్, పెండింగ్ రైల్వే పనులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ కీర్తి చేకూరి ఇతర అధికారులు హాజరయ్యారు. చీఫ్ సెక్రటరీ సమీక్ష అనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో వేగవంతం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పనులు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూముల లావాదేవీలు, సరిహద్దులు, రికార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఔషధాలు, సదుపాయాల లభ్యతపై నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. జిల్లాలోని దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు, త్రాగునీరు, వాష్ రూములు, పారిశుధ్య నిర్వహణ, ప్రసాదాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో ఎరువులు తగినంతగా అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా నిల్వలు, పంపిణీపై వ్యవసాయ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయ సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఇంచార్జి డీడీఓ పి. వీణాదేవి, సీపీఓ ఎల్ అప్పాలకొండతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆనంద్ నగర్ ప్రైమరీ స్కూలుకు చాంబర్ ట్రస్టు వితరణ

### - రూ.63 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటరు, సీలింగ్ ఫ్యాన్లు అందజేత

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వఛ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఆనంద్ నగర్ మున్సిపల్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు విద్యార్థుల విద్యా సౌలభ్యం నిమిత్తం విద్యా సామాగ్రి అందజేశారు. రూ.63 వేలు విలువజేసే 5 ఐరన్ ర్యాక్స్, ఆరు సీలింగ్ ఫ్యాన్లు కంప్యూటర్ ప్రింటరును ట్రస్టు ఉపాధ్యక్షుడు యియ్యపు మురళీధర్, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి దేవత సుధాకర్, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), మండవిల్లి వెంకటరాజు (రాజా), సభ్యుడు శిఖాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా స్కూలు అసిస్టెంట్ పీ సతీష్ బాబు, ఎస్ శ్రీనులకు అందజేశారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

### నూతన సంవత్సరాన్ని మానవీయ సేవతో ప్రారంభించిన అగ్నిమాపక శాఖ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ, రక్షణ వెలేూర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవీయ సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా జోన్%--%2 ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎంకే స్వామి, జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి సీహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పీ శ్రీనివాస్ పాల్గొని "మానవీయ ఐక్య సేవా అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వృద్ధాశ్రమంలో నివసిస్తున్న 45 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో నిరాశ్రయులు, వృద్ధుల సంక్షేమానికి తోడ్పడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నూతన సంవత్సరానికి మానవీయ విలువలతో కూడిన అర్థవంతమైన ఆరంభం జరిగిందన్నారు.

## ఘనంగా గ్రామ సర్పంచ్ కందుల జన్మదిన వేడుకలు



**గండేపల్లి. (మనసులో మాట) జనవరి 2..** గండేపల్లి మండలం జెడ్రాగంపేట గ్రామ సర్పంచ్ మరియు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు (60)జన్మదిన వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గత 30 ఏళ్లుగా గ్రామ సర్పంచ్ గా చేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత చిట్టి బాబుదని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలోని పెద్దలు చిన్నలు ఆయన ఇంటి వద్దకు వచ్చి దుస్సాలు వాళ్ళతో చిట్టిబాబుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టిబాబు మాట్లాడుతూ తన హయంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని గ్రామస్తులు ఎల్లప్పుడూ తన వెంట ఉంటూ, తన ఏ పార్టీలో ఉన్న వెన్నంట ఉంటూ తనని ప్రోత్సహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన, కంటే రాజు, శ్రీమంతుల వీరబాబు, తమ్మి రాజు, శ్రీను, లోవరాజు, ఎస్సీ పేట యూత్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షణముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 2..** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ ముక్తేశ్వరంలో క్షణముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రామచంద్రపురం నుండి కోటిపల్లి మీదుగా అమలాపురం వెళ్తూ మార్గం మధ్యంలో అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో వేం చేసియున్న క్షణముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన వెంట జనసేన ,తెదేపా నాయకులు ఉన్నారు .







## పంచరామ క్షేత్రంలో జనవరి 3న జన్మ నక్షత్ర మహోత్సవాలు

**పెద్దాపురం (మనసులో మాట) జనవరి 2..** యావత్ భారతదేశం లోని ప్రసిద్ధి చెందిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో జనవరి 3 శనివారం జన్మ నక్షత్ర మహోత్సవాలను నిర్వహిస్తామని, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమేశ్వర స్వామి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం కావటంతో జనవరి మూడు శనివారం స్వామివారి జన్మనక్షత్ర మహోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుండి అర్చకులు ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ మహాన్యాసం ఏకాదశ రుద్రాభిషేకం అమ్మవారికి సహస్ర కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జన్మ నక్షత్ర మహోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈవో నీలకంఠం కోరారు.

## రాజముద్ర తో ఈ-పాస్‌బుక్ లు

**- ఎమ్మెల్యే వేగుళ్ళ**



**కపిలేశ్వరపురం (మనసులో మాట) జనవరి 2..** గత వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో హడావిడిగా చేసిన భూముల రీ సర్వే రైతులు పాలిట శాపంగా మారిందని మండపేట నియోజక వర్గం శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు విమర్శించారు. తూర్పు గోదావరి జిల్లా, నేలటూరు గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ రైతులకు ఈ పాస్ బుక్ లు అందచేశారు. ఈ సందర్భంగా వేగుళ్ళ మాట్లాడుతూ.... ఈ 2026వ సంవత్సరంను భూ వివాదాలు పరిష్కార సంవత్సరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ కొనియాడారు. ఆనాడు వైసీపీ ప్రభుత్వం జగన్ ఫోటోతో పాస్ బుక్ లు ముద్రిస్తే, నేడు ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికార రాజ ముద్ర తోకూడిన క్యూ ఆర్ కోడ్ పాస్ బుక్ లు రైతులకు అందిస్తుందని వివరించారు.మండపేట నియోజకవర్గం లో రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించాలని సభలో ఉన్న జాయింట్ కలెక్టర్ కి ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ విజ్ఞప్తి చేశారు.మండపేట నియోజక వర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అయ్యిన తర్వాత నిర్వహిస్తున్న తొలి అధికార సమావేశం ఈ పాస్ బుక్ లు పంపిణీ అని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ ఆనందం వ్యక్తం చేశారు.అత్యధిక రైస్ మిల్ లు గల మండపేట నియోజక వర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అవ్వడం వల్ల ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలుగుతుందని డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆ విషయంలో తాను బాధ్యత తీసుకుంటానని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ బరోసా ఇచ్చారు..ఇప్పుడు ఇచ్చిన పాస్ బుక్ లు గత పాస్ బుక్ లు స్థానంలో యధాతధంగా రాజముద్రతో ముద్రించి కొత్త బుక్స్ ఇవ్వడం జరిగిందని జే సి మేఘా స్వరూప్ తెలిపారు.పాస్ బుక్ లలో ఏమయినా పొరబాట్లు ఉంటే సంబంధిత డాక్యుమెంటులు తో తహసీల్దార్ వారికి దరఖాస్తు చేస్తే సరిచేస్తామని జే సి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, సర్పంచ్ కుక్కల వీరన్న,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ భానూజీ,ఆర్ ఐ అర్జమ్మ, టీడీపీ నాయకులు ఎన్. రాంజీ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు రుద్రాక్షల సోమేశ్వర రావు, ఏ ఎమ్ సి డైరెక్టర్ బి. సుకన్య, వి ఆర్ ఓ రాముడు అధిక సంఖ్యలో రైతులు, ఎన్ డి ఎ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాల పై దాడులు 10 మంది అరెస్ట్ రూ.13వేలు స్వాధీనం - ఎస్సై నాగమణి



గోకవరం (మనసులో మాట), జనవరి 2 : గోకవరం మండలం ఇటుకాయలపల్లి, రంపయర్రంపాలెం గ్రామాల్లో కోరుకొండ సి ఐ ఎస్వి వి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో గోకవరం ఎస్సై వి ఎన్వి పవన్ కుమార్, మహిళ ఎస్సై బి నాగమణి బృందాలు పేకాట, కోడిపందాలపై దాడులు చేసి 10 మందిని అరెస్ట్ చేసి, వారివద్ద నుండి రూ.13,000 లు నగదు, 2 కోళ్లు, 2 కోడి కత్తులు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మండలంలో జూదాలకు, కోడి పందాలకు తావులేదని, ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

### మండపేట నియోజకవర్గంలో

# తొలిసారిగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు**



**తూర్పు గోదావరి జిల్లా (మనసులో మాట), జనవరి 2:** ప్రభుత్వ ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అయిన మండపేట నియోజకవర్గం పరిధిలో భూ హక్కుల ధృవీకరణ, రైతులకు భద్రత కల్పించడం, రీ సర్వే సంబంధిత లోపాలను సరిదిద్దడం లక్ష్యంగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సమర్థవంతంగా పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. శుక్రవారం మండపేట నియోజకవర్గం పరిధిలోని మారేడుబాక గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మటపర్తి గోవిందరాజు సభకు అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరి జిల్లాలోకి కొత్తగా చేరిన మండపేట నియోజకవర్గం పరిధిలో తొలి సారిగా నిర్వహించిన ఈ కార్యక్రమం కావడం విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మండపేట నియోజకవర్గ ప్రజలకు, మారేడుబాక గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లాలో విలీనం అయిన మండపేట నియోజకవర్గంలో తొలి బహిరంగ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, అదే సమయంలో బాధ్యత మరింత పెరిగిందన్నారు. రీ సర్వే, మ్యుటేషన్, 1బి నమోదు తదితర అంశాల్లో స్థానిక శాసన సభ్యులు కొన్ని లోపాలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి బాధ్యతగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ గ్రామంలో మొత్తం 353 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉండగా, 39 కేసుల్లో ఫొటో సరిపోకపోవడం, 1బీ లో పేరు లోపాలు, మ్యుటేషన్ డెత్ వంటి కారణాల వల్ల సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వాటి వివరాలను సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన లబ్ధిదారులకు బయోమెట్రిక్ విధానంలో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను కార్యక్రమం అనంతరం తహసీల్దార్లు వ్యక్తిగత బాధ్యతతో పరిష్కరించాలని, రీ సర్వేకు సంబంధించిన అర్జీలను ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలను అక్కడికక్కడే, రాష్ట్ర స్థాయిలో అవసరమైన వాటిని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టనున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా ఈ సమస్యలకు మరింత వేగంగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మండపేట శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజు మండపేట నియోజకవర్గ ప్రజలకు శుభదినమని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి విభజించి మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయడం ఒక సువర్ణ అధ్యాయమన్నారు. ప్రజల చిరకాల కోరిక మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండపేట మండలంలో కలెక్టర్ కీర్తి చేకూరి, కపిలేశ్వరపురం మండలంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పాల్గొనడం ప్రజలకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు, కలెక్టర్‌కు మండపేట ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయడం ఆనందంగా ఉందని, తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. కొన్ని దరఖాస్తుల్లో తప్పులు, పూర్తి వివరాలు లేకపోవడం వల్ల కొందరికి తాత్కాలికంగా పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయలేకపోయామని, వాటిని సరిదిద్ది త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మటపర్తి గోవిందరాజు, రాజమహేంద్రవరం ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, మండపేట తహసీల్దార్ తేజేశ్వరరావు, ఎంపీడీఓ సత్యనారాయణ, మండపేట పబ్లిక్ స్కూల్ అధినేత వల్లూరి చిన్నారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పుట్టా మాధవరావు, పసలపూడి శ్రీనివాస్, టేకి శ్రీనివాస్, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, వీఆర్ఓలు, రైతులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పర్యాటక అభివృద్ధితో

# ఉపాధి అవకాశాలు

**అన్ని శాఖల సమన్వయం అవసరం - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** జిల్లాలో పర్యాటక రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా టూరిజం కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా చేపట్టవలసిన పనులపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిడ్జి లంక ద్వీపాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి టెండర్లు పిలిచి పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో పనులు చేపట్టాలన్నారు. అక్కడ పిల్లల కోసం రిక్రియేషన్ యాక్టివిటీస్, అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫుడ్ అండ్ బెవరేజెస్ స్టాల్స్, ఓపెన్ ఎయిర్ వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి నదిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మూడు ఇరిగేషన్ బోట్లను లీజు పద్ధతిలో పర్యాటక బోట్లుగా నిర్వహించేందుకు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) పిలవాలని తెలిపారు. నది విహారాల ద్వారా పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని సూచించారు. కడియం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే క్రమంలో హోమ్ స్టేలను ప్రోత్సహిస్తూ స్థానిక రైతులు, గృహ యజమానులకు అవగాహన కల్పించి వాటిని ఏర్పాటు చేసేలా జిల్లా ఉద్యానవన శాఖ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. తద్వారా స్థానికులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పర్యాటక, సాంస్కృతిక, హస్తకళలు, హ్యాండ్లూమ్స్, పురావస్తు ప్రదేశాల విశేషాలను పొందుపరిచేలా ఆకర్షణీయమైన కాఫీ టేబుల్ బుక్ రూపొందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్, ట్రావెల్ బ్లాగర్లు, యూ ట్యూబర్లను భాగస్వాములుగా చేసుకుని జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను డిజిటల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. పర్యాటకానికి అనుకూలమైన ఫొటో స్పాట్స్, సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించి, నిర్దేశిత గడువుల్లోగా ఆయా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు వృధా కాకుండా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, శౌచాలయాలు, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా చర్యలు మెరుగు పరచాలని, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీఆర్వో టీ సీతారామమూర్తి, డీఆర్డీఏ పీడీ ఎన్ వీవీఎస్ మూర్తి, జిల్లా టూరిజం అధికారి పీ వెంకటాచలం, ఎండోమెంట్ అధికారి ఈవీ సుబ్బారావు, అటవీ శాఖ, టూరిజం, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూముల రీ సర్వే కార్యక్రమం



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 2..** రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కూటమి నాయకులు అన్నారు. రాజపూడి, వెంగయమ్మపురం, సీతారామపురం, కృష్ణాపురం గ్రామాల రెవెన్యూ భూముల రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించిన కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా రాజపూడి సర్పంచ్ భూసాల విష్ణు మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. లక్షలాది సమస్యలతో నిండిన వాటిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం సతమతం అవుతుందని, రెవెన్యూ మంత్రి అనగాని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించి అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లెబ్బు), వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, గుడివాడ రాజారావు, గల్లా బాబ్జి, రెవెన్యూ అధికారులు, రాజపూడి, వెంగయమ్మ పురం, సీతారామపురం, కృష్ణాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.



### తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా పిఠాపురంలో

# సంక్రాంతి సంబరాలు

**- జనవరి 9 నుండి 11 వరకు పిఠాపురం వేదికగా సంక్రాంతి సంబరాలు**
**- ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 2:** తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని పిఠాపురం పట్టణంలో జనవరి 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు 'సంక్రాంతి సంబరాలు' అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వెల్లడించారు. శుక్రవారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో డీఆర్ఓ వెంకటరావు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఈ వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, సంక్రాంతి శోభ, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా ఈ సంబరాలు ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను దిగ్విజయం చేయాలని సూచించారు.మున్సిపల్ పాఠశాల ఆవరణ పరిశీలనసమీక్ష అనంతరం, జేసీ అపూర్వ భరత్ అధికారుల బృందంతో కలిసి పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల ఆవరణను సందర్శించారు. అక్కడ సభా వేదిక, సాంస్కృతిక ప్రదర్శనల వేదికలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించారు. పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, పాడా పీడీ ఎ. శ్రీనివాసురావు, పిఠాపురం సీఐ శ్రీనివాసు సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 2..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సైబర్ నేరగాళ్లు చేసే మోసాలుశక్తి యాప్ డౌన్ లోడ్ గురించి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి,హెల్మెట్ ధారణ ఆవశ్యకత గురించి, డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ఈగల్ క్లబ్బు విద్యార్థిని,విద్యార్థులతో జగ్గంపేట సీఐ వై అర్ కే పాఠశాల చుట్టూ 100 గజాల దూరంలో ఉన్న షాపులను చెక్ చేసి ఎటువంటి సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులు, గంజాయి పాన్ పరాగ్ మరియు ఇతర మత్తు పదార్థాలు పానీయాలు లేవని ధృవీకరణ చేసి తదుపరి ఈగల్ క్లబ్బు విద్యార్థిని విద్యార్థులతో ఎటువంటి ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ మరియు ఏదైనా ఇతర శాంతి భద్రతలకు సంబంధించిన విషయాలు ఉన్నాయా అని ఆరా తీయడం జరిగింది. వారికి శక్తి యాప్,100,112, కాకినాడ జిల్లా పోలీసు వాట్సాప్ యాప్ నెంబర్ 9494933233 తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గంపేట సీఐ వై అర్ కే మరియు ఏ ఎస్ ఐ శేఖర్ ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ రావు,కె.జయశ్రీ ,సి హెచ్ వంశీ గంగాధర్ మహిళా పోలీసు కుమారి పాల్గొన్నారు.

### భూ హక్కు చట్టం పేరుతో గతంలో

# రైతులను ఇబ్బంది పెట్టారు



**పల్నాడు, జనవరి 2, (మనసులో మాట):** భూ హక్కు చట్టం పేరుతో గతంలో రైతులను ఇబ్బంది పెట్టారని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు మండలం చిన మక్కెనలో కూటమి ప్రభుత్వం రైతులకు కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారని,భూ హక్కు చట్టం పేరుతో గతంలో రైతులను ఇబ్బంది పెట్టారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ ముద్రతో పాస్ పుస్తకాలను అందించడం పై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మనసులో మాట కథనానికి స్పందన



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 2:** పిఠాపురం నియోజకవర్గం లోని గంగానగరం ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న విచిత్రమైన సమస్యపై 'మనసులో మాట' దినపత్రికలో డిసెంబరు 16 న ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలోనూ, రాజకీయ వర్గాల్లోనూ కదలిక తెచ్చింది. "అటు ఇటు కాని 65 కుటుంబాలు" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు స్పందించారు. శుక్రవారం ఆయన గంగానగరం ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి, బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులు తమ గోడును ఆయనకు వివరించారు. తమ నివాస గృహాలు పిఠాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నాయని, కానీ ఓట్లు మాత్రం విరవాడ పంచాయతీ పరిధిలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సాంకేతిక కారణం చూపిస్తూ అటు మున్సిపల్ అధికారులు, ఇటు పంచాయతీ అధికారులు తమకు మౌలిక వసతులు కల్పించడంలోనూ, గృహ రుణాలు మంజూరు చేయడంలోనూ నిర్లక్ష్యం చేస్తున్నారని తుమ్మల బాబు దృష్టికి తెచ్చారు. గతంలో పాడా కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని బాధితులు వాపోయారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తాం: తుమ్మల బాబుబాధితుల కష్టాలను విన్న తుమ్మల బాబు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఒకే చోట నివసిస్తున్న కుటుంబాలకు మౌలిక వసతులు అందకపోవడం దురదృష్టకరమని అన్నారు. అధికారులతో మాట్లాడి, సరిహద్దు వివాదానికి ముగింపు పలికేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 65 కుటుంబాలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పత్రికా కథనం ద్వారా ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన 'మనసులో మాట' దినపత్రికను గంగానగరం ప్రాంతవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు గంగానగరం గ్రామస్తులు పాల్గొన్నారు.


మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

అటు ఇటు కానీ 65 కుటుంబాలు

- పంచాయతీ కైనా మున్సిపాలిటీ కైనా అటాచ్ చేయండి అంటూ, అధికారులు చొరవ చూపాలంటూ గంగానగరం వాసుల ఆవేదన
- మాకు సంబంధం లేదంటే మాకు సంబంధం లేదని పిఠాపురం మున్సిపల్ పంచాయతీ అధికారుల ధోరణితో సతమతమవుతున్న గంగానగరం ప్రాంతవాసులు.
- ఓట్లు విరవాడలో ఉండేది పిఠాపురం పట్టణం పరిధిలో..

[illegible]



# అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు..

**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** ఈ నెల 4 తేదిన ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా 217వ లూయిస్ బ్రెయిలీ జన్మ దిన వేడుకలు పురస్కరించుకొని అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ ఎన్ఎఫ్సీఎల్ రోడ్, కాకినాడ నందు ఉదయం 10 గంట లకు నుండి నిర్వహించస్తామని జిల్లా అధికారులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ, ట్రైనీ కలెక్టర్ మనీషా స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ ఎస్.పి సత్యనారాయణ, కాకినాడ మునిసిపల్ కమీషనర్ సత్యనారాయణ, జిల్లా ఖజానా శాఖాధికారి గణేష్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవీ శ్రీనివాస్ ఈగల్ టీం, వివిధ అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, సుమారు 150 మంది అంధ విద్యార్థిని విద్యార్థులు, సుమారు 50 మంది అంధ ఉద్యోగులు కాకినాడ, తూర్పు గోదావరి డా.బి.ఆర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. రన్నింగ్ 100, 50 మీటర్స్ తగ్గ అఫ్ వార్, చెస్, క్రికెట్, గెలుపొందిన వారికి జనవరి 4 తేది లూయీ బ్రెయిలీ జన్మదినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అతిథులచే అందజేయడం జరుగుతుంది.

## ప్రభుత్వం అందిస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలపై రైతుల మనోగతం వారి మాటల్లోనే...



### పట్టాదారు పాస్ పుస్తకం పొందుకోవడం చాలా సంతోషంగా ఉంది

**- తల్లిబోయిన అప్పన్న కాకినాడ అర్బన్**

**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తున్నాను. రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. నేను చాలా ఏళ్లుగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నాను. భూ హక్కులపై రైతుల్లో ఉన్న ఆందోళనలను తొలగిస్తూ గతంలో కంటే ఉత్తమంగా ఆన్ లైన్ లో సులువుగా భూమి వివరాలు చూసుకునేందుకు విలుగా కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు..



**- చింతలపూడి సూరిబాబు, కూరాడ గ్రామం, కరప మండలం.**

నేను కొన్నేళ్లుగా వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నాను. గతంలో రాజకీయ నాయకులు ఫోటోలు, తప్పులతో ఉన్న పుస్తకాలు అందించారు. అవి తిరిగి అధికారులకే అప్పగించేసాను. దీనిపై రైతుగా ఎంతగానో ఆందోళన చెందాను. ఈ తప్పులను సరిచేసి, రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఉన్న కొత్త పాస్ పుస్తకాలను తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. రైతుల భూములకు భద్రత కల్పిస్తామని రైతులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది.

## గోకవరం డిపో లో రోడ్ భద్రతా మాసోత్సవాలు



గోకవరం (మనసులో మాట), జనవరి 2 : రోడ్ భద్రతా మాసోత్సవాలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన గోకవరం ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ సుచరిత మార్గరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇనాగరేషన్ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా గోకవరం ఎస్.ఐ. నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిపో లో ఉన్న డ్రైవర్ లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయటం, మద్యం సేవించడం వంటి దూరలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి , గ్యారేజ్ ఇంచార్జి , ఆఫీసు సిబ్బంది, డిపో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముగ్గులు అదిరెన్.. మగువలు మురిసెన్

**-ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు-సాంస్కృతిక విలువలకు గౌరవం-భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 1, 2, 9, 11, 50 డివిజన్లలో ప్రారంభ కార్యక్రమం-కార్పొరేషన్ ఎన్నికలపై ఊహాగానాలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 2:** భవానీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ముత్యాల ముగ్గుల పోటీలు నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 1వ డివిజన్ అలాగే 2, 9, 11, 50 డివిజన్లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆయా డివిజన్లలో జరిగిన ఈ ముగ్గుల పోటీలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా హాజరై ముగ్గులను తిలకించి మొదటి 5 బహుమతుల విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరేళ్లుగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం మహిళలను ఉత్సాహ పరిచాలనే ఉద్దేశంతో ప్రతి పక్షంలో ఉన్న రోజుల నుంచి పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం బహుమతులను మరింత ఆకర్షణీయంగా ఇవ్వడం జరుగుతోందన్నారు. మొదటి బహుమతి డబుల్ కాట్ మంచం (పరుపు, దిండ్లుతో కలిపి), రెండవ బహుమతి త్రీ సీటర్ సోఫా సెట్, మూడవ బహుమతి వార్డ్ రోబ్ (బట్టల బీరువా), 4వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, 5వ బహుమతిగా రెండు చెయిర్లు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. 42 డివిజన్లలో ఎంపిక చేసిన విజేతలకు బహుమతులను జనవరి 10న పుష్కర్ ఘాట్‌లో సంక్రాంతి సంబరాల నడుమ ఘనంగా అందజేస్తామన్నారు. ఈ వేడుకలో నగర నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సాంప్రదాయ కళా ప్రదర్శనగా ముగ్గులతో తమ ప్రతిభను చూపించారని ఆయన ప్రశంసించారు. మహిళలకు ప్రోత్సాహం ఇవ్వడం, మన సంప్రదాయ ఆచారాలను కొనసాగించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన "మహిళా రక్షక్" కార్యక్రమం నగరంలో మంచి ఫలితాలు ఇస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ మహిళా రక్షక్ లక్ష్యమని తెలిపారు. ఇటీవల న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం ప్రజల చైతన్యానికి నిదర్శనమని చెప్పారు. "ప్రజల భాగస్వామ్యంతో రాజమహేంద్రవరం నగరం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందన్నారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఈ క్రమంలో శుభ సూచకం" అని అభిప్రాయపడ్డారు. ముగ్గులు, పండుగలు, సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా నగరానికి సాంస్కృతిక గౌరవం [illegible]ని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలపై ఊహాగానాలు..కాగా కార్పొరేషన్ ఎన్నికల విషయంపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందించారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికలపై ఊహాగానాలు కొనసాగుతున్నాయన్నారు. అయితే ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై ఇంకా నిర్ణయానికి రాలేదని, ఊహాగానాలు ఎప్పటికీ ఊహాగానాలు గానే ఉంటాయన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఈ కార్పొరేషన్ ఎన్నికల విషయంపై మంత్రి నారాయణ, స్థానిక శాసన సభ్యుడినైన తనతో పాటు తదితరులతో సమీక్షించడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యుడిగా తన నిర్ణయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారని వివరించారు. కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమి విజయం ఖాయమని, మేయర్ అభ్యర్థి తెలుగుదేశం పార్టీకి చెందిన వారే ఉంటారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల విషయంలో అందరికి త్వరలోనే ఒక క్లారిటీ ఇస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రీ సర్వే పూర్తయిన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ...

**- జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



కాకినాడ (మనసులో మాట) జనవరి 2 కాకినాడ జిల్లాలో రీ సర్వే పూర్తయిన గ్రామాల రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కాకినాడ పట్టణ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరై కాకినాడ రూరల్, కాకినాడ పట్టణం నియోజకవర్గాలలోని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని జేసీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రైతులతో కలిసి నూతన సంవత్సర వేడుక కేక్ ను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఈ నెల 2వ తేదీ నుంచి 09 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేసి, ప్రభుత్వ రాజముద్రతో, అత్యాధునిక టెక్నాలజీతో ఈ నూతన పాస్ పుస్తకాలు రూపొందించారన్నారు. కాకినాడ, పెద్దాపురం రెండు డివిజన్లకు కలిపి మొత్తం 1, 35,372 నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. సమస్యలు లేని రెవెన్యూ వ్యవస్థను తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు వారి భూమిపై హక్కు కల్పిస్తూ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 18 నెలల నుంచి ఈ అంశంపై విస్తృత కసరత్తు చేసి తప్పులు లేని పాస్ పుస్తకాలను ప్రభుత్వం రైతులకు అందిస్తోందన్నారు. నిజమైన హక్కుదారులకు న్యాయం జరగాలనే రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. గ్రామస్థాయిలో స్థాయిలో రెవిన్యూ అధికారులు (వీఆర్ఓ) రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే ఇతర కార్యక్రమాలు రైతులును ఎంతగానో ఆందోళనకు గురి చేసాయన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిందని, వాటిని సరి చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వ రాజముద్రతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులు అందిస్తోందన్నారు. ఈ పుస్తకాల ద్వారా ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా క్యూ ఆర్ కోడ్ తో రైతులకు అందించడం మంచి పరిణామని ఆమె తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ రైతులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు రైతులు ఆస్తులపై రాజకీయ నాయకులు ఫోటోలు వేయడం ఎంతవరకు సమంజసం అని గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటం ఫలితంగానే రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన పట్టాదారు పాస్ పుస్తకాల రూపకల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డూప్లికేట్ పుస్తకాలకు తావులేకుండా పారదర్శకంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు తయారుచేయడం జరిగిందన్నారు. రైతుల భూములకు భద్రత కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భవిష్యత్తులో కూడా సరిగా లేనివి సరిచేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి వేంకటేశ్వరరావు.. రైతులు పక్షాన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు. రైతులకు వారి భూములపై యాజమాన్య హక్కులు కల్పించే విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రైతులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. గత ప్రభుత్వం ప్రతి కార్యక్రమంలో ప్రజా ప్రయోజనాలు కాక, తమ పార్టీల నాయకులు ఫోటోలు వేసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమాజంలో ఆదర్శంగా నిలిచిన, స్ఫూర్తినిచిన వ్యక్తులకు గుర్తింపునిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ వంటి ఆదర్శమూర్తులు పేర్లు పెట్టి మంచి ఒరవడికి నాంది పలికిందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఫోటోలు, పెయింటింగ్ లకు, సరిహద్దు రాళ్ళకు వృధాగా సొమ్ము ఖర్చు చేసి, భారీ మొత్తంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కె అప్పారావు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ అర్బన్ మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగర సుందరీకరణకు చర్యలు

**ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**




కాకినాడ (మనసులో మాట) జనవరి 2 కాకినాడ నగరంలోని జగన్నాథపురం, కొటిపల్లి బస్టాండ్ వైపు ఉన్న ప్రజా టాయిలెట్లను త్వరలో వినియోగంలోకి తీసుకురావాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఉదయం బాహ్య పర్యటనలో భాగంగా ఆయన జగన్నాథపురంలో రెండు వంతెనల మధ్య ఉన్న ఖాళీ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత నిర్వహణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ ప్రాంతం అపరిశుభ్రంగా ఉండటం, తుప్పలు పెరిగిపోవడంతో నగర సుందరీకరణలో భాగంగా శుభ్రపరిచే పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 30వ డివిజన్ సచివాలయం 'బి' ప్రాంగణంలో ఉన్న టాయిలెట్లు, అలాగే జగన్నాథపురంకొటిపల్లి బస్టాండ్ వద్ద ఉన్న టాయిలెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సమయం గడిపేలా రెండు వంతెనల మధ్య ఖాళీ ప్రాంగణాలను సుందరీకరణ చేయనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా, ఈ ప్రాంతంలో ఈ నెలాఖరులో బోటు రేసింగ్ ర్యాలీని కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ కనకరావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ధర్మాజీ, సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహృదయ మిత్రమండలి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 2:** స్థానిక సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో జరిగిన ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుండి సుమారు 120 మంది విద్యార్థులు హాజరై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సహృదయ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఇటువంటి పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు కొమ్మనపల్లి అప్పారావు, ఎన్. గంగబాబు, ఎం. సుబ్రహ్మణ్యం, కొండేపూడి శంకర్రావు, పి. వేణు, కుమారి ఝాన్సీ, శ్రీమతి గంగా పావని, ఏ. నాగేశ్వరరావు, టి.ఎన్. ప్రసాద్‌లతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరినీ నిర్వాహకులు ఈ సందర్భంగా అభినందించారు.

# రాష్ట్ర స్థాయి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్స్ కాంపిటీషన్స్ లో గుమ్మళ్ళ దొడ్డి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గోకవరం (మనసులో మాట), జనవరి 2 : రాష్ట్ర స్థాయి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్స్ కాంపిటీషన్స్ లో గుమ్మళ్ళ దొడ్డి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికు విలేకరులతో మాట్లాడుతూ గత నెల 28వ తేదీన మండపేటలో జరిగిన "మదర్ తెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ"రాష్ట్ర స్థాయి కాంపిటీషన్లో 1200 మంది విద్యార్థులు పాల్గొనగా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో విన్నర్స్ 100 మందిని ఎంపిక చేయగా అందులో ఏడుగురు విద్యార్థులు డ్రాయింగ్ లోనూ, ముగ్గురు విద్యార్థులు డాన్స్ లోనూ గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. మిగిలిన 14 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీ లలో గుమ్మళ్ళదొడ్డి పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ డి.వి.వి. శ్రీదేవిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. సురేష్ , ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీకాంతం , ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.



## మండపేట-కపిలేశ్వరపురం రోడ్డు కు మోక్షం

**రిపేర్లకు మరో రూ.70.00 లక్షలు మంజూరు...**

**- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు...**

**కపిలేశ్వరపురం (మనసులో మాట) జనవరి 2..** మండపేట-కపిలేశ్వరపురం రోడ్డు కు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. ఇప్పటికే ఈ రోడ్డులో 1/4 నుండి 11/0 వరకు మరమత్తులకు రూ.85.00 లక్షలు మంజూరు కాగా తాజాగా 13/0 నుండి 16/2 వరకు మరో రూ.70.00 లక్షలు ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లు అన్నీ గుంతలతో నిండిపోయాయని విమర్శించారు. అడుగడుగునా గోతులతో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఈ రోడ్డులో గతంలో ఒక్క గంపమట్టి కూడా పోయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అందులో భాగంగానే పలు రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేశామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 2..** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారు ఒక దాబా హోటల్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బండారు దుర్గ ప్రసాద్ (35 ) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ చక్రంలోకి సంచి ఇరుక్కుని పడుపోగా, వెనక నుండి వెళ్తున్న మరో మోటార్ సైక్లిస్ట్ దుర్గాప్రసాద్ ఢీకొట్టడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. దీంతో రోడ్డుపై వెనుక నుండి వస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్ దుర్గాప్రసాద్ ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో దుర్గ ప్రసాద్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు . సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు తీవ్ర గాయాలైన మరో వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మృతుడు పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. టిఫిన్ చేయడానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య , తల్లిదండ్రులు ఉన్నారు.

## నేటి నుంచి రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 02:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రీ- సర్వే పూర్తయిన గ్రామాల రైతులకు పాట పట్టాదారు పాస్పుస్తకాల స్థానే నూతన పాస్పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పితాని త్రినాధరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు చొల్లంగి, మద్యాహ్నం 12 గంటలకు చొల్లంగిపేట, 6వ తేదీ ఉదయం 10 గంటలకు జి.వేమవరం, మద్యాహ్నం 12 గంటలకు నీలపల్లి, 7వ తేదీ ఉదయం ఉప్పంగల, లచ్చిపాలెం, మద్యాహ్నం 2 గంటలకు ఇంజరం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆధార్ ఈకేవైసీ ధృవీకరణ పూర్తయిన తరువాత రైతుల పాత పట్టాదారు పాస్పుస్తకాలు తీసుకుని కొత్తవి అందజేయయడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు తప్పక హాజరు కావాలని తహసీల్దార్ త్రినాధ రావు కోరారు.

## గోదావరి పడవల పోటీల ట్రైల్ రన్ లో అపశృతి

**- కలెక్టర్ కు తృటిలో తప్పిన పెను ప్రమాదం**





**అమలాపురం (మనసులో మాట) జనవరి 2..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పులిదిండి పంట కాలువలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీల ట్రైల్ రన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం మండలం పులిదిండి పంట కాలువలో పడవల ట్రల్ రన్ లో జిల్లా కలెక్టర్ ప్రాల్గొని పడవను తెడ్డు తో నడపగా అదుపు తప్పి పడవ ఒక్క సారి గా నీటిలో తిరగబడింది. దీంతో కాలువలోకి కలెక్టర్ పడిపోయారు. లైఫ్ జాకెట్ ఉండటం వలన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ నీటిలో తేలడంతో తృటిలో పెనుప్రమాదం తప్పింది. వెంటనే పక్కనే పడవల్లో ఉన్న వ్యక్తులు కలెక్టర్ ను వేరే పడవపైకి ఎక్కించి ఒడ్డుకు తీసుకొచ్చారు ఈ హటాత్ పరిణామంతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులు ఆందోళ చెందారు. కలెక్టర్ కు పెను ప్రమాదం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 2:** పిఠాపురం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో శుక్రవారం రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతుల పాసుపుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోను ముద్రించి పైశాచిక ఆనందం పొందిందని విమర్శించారు. రైతుల ఆస్తులపై వ్యక్తుల ఫోటోలు ఉండటం సరికాదని భావించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ఆ విధానాన్ని స్వస్తి పలికిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక "రాజముద్ర"తో కూడిన పాసుపుస్తకాలను నేడు రైతులకు సగర్వంగా అందజేస్తున్నామని తెలిపారు.చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీల నేతృత్వంలోని 'డబుల్ ఇంజన్' సర్కార్ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తోందని వారు కొనియాడారు. రైతులందరికీ అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర సదుపాయాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. అన్నదాతల సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యత అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం యు. కొత్తపల్లి గొల్లప్రోలు మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### అనపర్తి లో ఘనంగా ప్రారంభమైన

## త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 2:** శ్రీ శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక టీటీడీ కల్యాణ మండపం ప్రాంగణంలో ఈ ఉత్సవాలు 8 రోజులపాటు జరుగుతాయి. శృంగేరీ శ్రీ శారదాపీఠాధీశ్వరులు అనంతశ్రీవిభూషితులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాసన్నిధానం కరకమల సంజాతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీ సన్నిధానం పీఠంలో 27వవార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి ఆర్షవిద్యాతపస్వి, శంకరతత్వ అభియాన్, శ్రీ శృంగేరి శారదా పీఠ ఉభయ తెలుగు రాష్ట్రాల రాజ్య సంచాలకులు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మకి మరియు శ్రీ శారద సంగీత కళా సమితి సభ్యులకు ఆశీర్వచన అనుగ్రహం దయచేశారు.రాజమండ్రి కి చెందిన గాన సరస్వతి విదుషి శ్రీమతి వి ఎల్ తులసీ విశ్వనాథ్ గాత్రకచేరితో మొదటి రోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కీర్తిశేషులు మారెళ్ళ పురుషోత్తమ శర్మ శ్రీమతి సీతామహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం, వారి కుమారులు ప్రముఖ ఆడిటర్ శ్రీ మారెళ్ళ గంగరాజు శర్మ సౌజన్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమాల ప్రారంభానికి ముందు ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన గావించారు, ఈ కార్యక్రమానికి శ్రీమతి మల్లిడి మాలతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కుమారి వి నీరజ సహకార గానంతో విద్వాన్ పి. నందకుమార్ వయోలిన్, విద్వాన్ బి సురేష్ బాబు మృదంగం ,సహకారంతో తులసీ విశ్వనాథ్ గాత్రకచేరి ఆహుతలను అలరించింది. కళాసమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి , సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి ,మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర .సభ్యులు నల్లమిల్లి వెంకట మునీశ్వర్ రెడ్డి, పాలి ఆంజనేయులు ,సత్తి రామారెడ్డి ,కర్రి వెంకట రామకృష్ణారెడ్డి కొవ్వూరి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## పవన్ ఫోటో లేని ఫ్లెక్సీలు..

**పిఠాపురంలో రాజకీయ దుమారం - అధికారులు తీరుపై మండిపడ్డ జన సైనికులు**

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కని గౌరవం**






**పిఠాపురం (మనసులో మాట) జనవరి 2:** పిఠాపురం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ పాటించాల్సిన అధికారులు.. స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరును, ఫోటోను ఫ్లెక్సీల్లో విస్మరించడం చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ, పెండెం దొరబాబు తదితర నేతలకి స్వాగతం పలుకుతూ అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే, నియోజకవర్గ ప్రజాప్రతినిధి, రాష్ట్ర డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ పేరు ఎక్కడా కనిపించకపోవడంతో జనసేన నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై జనసైనికుల ధ్వజం:రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, వన్నెపూడి గ్రామ జనసేన నాయకుడు మొయ్యళ్ల నాగబాబుల సహా పలువురు జనసైనికులు ఎంఆర్వో వి.వి. గోపాలకృష్ణను నిలదీశారు. ప్రోటోకాల్ను తుంగలో తొక్కి అధికార పార్టీ నేతలకు ఇస్తున్న ప్రాధాన్యత, డిప్యూటీ సీఎంకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న రాజకీయ కుట్రపై వారు మండిపడ్డారు."స్థానిక ఎమ్మెల్యేను కాదని, మాజీ ఎమ్మెల్యేల ఫోటోలతో ఫ్లెక్సీలు వేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి" అని ఈ సందర్భంగా జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ గొడవతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వేదికపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటించాం బిఎమ్మార్వో ఎమ్మార్వో గోపాలకృష్ణను వివరణ కోరగా అధికార ఫ్లెక్సీ స్టేజిపై మాత్రమే ఏర్పాటు చేశామని అందులో ప్రోటోకాల్ పాటించామని బయట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నాకు సంబంధించిన తమకు చెందినవి కావంటూ తెలిపారు . జన సైనికుల ఆగ్రహంతో రెవెన్యూ అధికారులు ఫ్లెక్సీలు ను తొలగించారు.

## సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు కు శుభాకాంక్షలు వెలువ

గోకవరం (మనసులో మాట), జనవరి 2 : నూతన సంవత్సరం సందర్భంగా గోకవరంమండల సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు ని గురువారం పలువురు అధికారులు, టిడిపి నాయకులు, అభిమానులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది, జట్టు కార్మిక సంఘాలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు గాజింగం సత్తిబాబు ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొత్త సంవత్సరం గోకవరం మండల ప్రజలందరికీ మేలు జరగాలని సొసైటీ అధ్యక్షులు గా జింగం సత్తిబాబు అన్నారు





## రహదారి భద్రతపై అవగాహన సదస్సు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 2..** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ జనవరి 1 తేది నుండి 31 జనవరి 2026 వరకు ఈ సంవత్సరం రహదారి మాసోత్సవములు శిక్షణతో భద్రత 'మరియు సాంకేతికత ద్వారా పరివర్తన అనే లక్ష్యము లో నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది . ఇందులో భాగంగా శుక్రవారం ఉప రవాణా అధికారి వారి కార్యలయం కాకినాడ నందు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో డ్రైవర్లు మరియు పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలి అని , అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదు అని , అతిగా జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం మరియు రోడ్ల గుర్తులు గుర్తించడం వంటి వాటిపై అవగాహన సదస్సు నిర్వహించినారు . రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి మరియు ప్రాణాలు కాపాడడానికి , అన్నిటికీ సురక్షితమైన రోడ్డు వాతావరణాన్ని సృష్టించడానికి ఈ చొరవ ఒక ముఖ్యమైన దశగా పనిచేస్తుంది అని , క్యాష్ లెస్ ట్రీట్మెంట్ మరియు హిట్ అండ్ రన్ కేసుల పై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు డి శ్రీకాంత్ బాబు సూచించారు.ఈ కార్యక్రమములో , కాకినాడ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు యం హరినాథ్ రెడ్డి , డి శ్రీకాంత్ బాబు , యన్ సబితా మరియు అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు ఎస్ గౌరి శంకర్ , డి . బాబీ ఎక్స్ లారీ ఓనర్ డెవర్స్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా , డ్రైవింగ్ స్కూల్స్ సిబ్బంది హాజరయ్యారు.

## తాళ్లరేవులో అయోధ్య బాలరాముడు

**- బంగారు ధనస్సు, పాదుకలకు విశేష పూజలు**





తాళ్లరేవు (మనసులో మాట) జనవరి 02: అయోధ్య బాలరాముడు శుక్రవారం తాళ్లరేవులో దర్శనమిచ్చాడు. శ్రీరామ వంశవృక్షం ట్రస్టు అధినేత చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో పంచలోహాలతో తయారు చేసిన బాలరాముడు, బంగారంతో తయారు చేసిన ధనుస్సు, స్వామివారి పాదుకలు భక్తులకు కనువిందు చేసాయి. మండల కేంద్రమైన తాళ్లరేవు సంతపేట సెంటర్లోని మండవిల్లి వెంకట చక్ర సత్యన్నారాయణ స్వగృహంలో భక్తుల దర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు బాలరాముడిని దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా తాళ్లరేవు శివారు శ్రీరంగనాయకపురం రామాలయంలో బాలరాముడు, ధనస్సు, పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ శాస్త్రి మాట్లాడుతూ గతంలో అయోధ్య రామునికి వెండి ధనస్సు, వెండి పాదుకలు సమర్పించినట్లు తెలిపారు. శ్రీరామ వంశవృక్షం ట్రస్టును ఏర్పాటు చేసి అయోధ్య సందర్శనకు వచ్చే తెలుగు భక్తులకు నిత్య అన్న ప్రసాదం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యన్నారాయణ శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి బాబి, కట్టా ఆదినారాయణ, ఇందుకూరి సురేష్ రాజు, పొన్నాడ రాజు పాల్గొన్నారు.

## అసమానతలు లేని దోపిడీ రహిత సమాజ నిర్మాణానికి బర్ధన్ కృషి

**సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ**



తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి.తణుకు,జనవరి 2 (మనసులో మాట) అసమానతలు,దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా కమ్యూనిస్టు ఆశయసాధనకు జీవితాంతం కృషి చేసిన బర్ధన్ జీవితం పార్టీ శ్రేణులకు ఆదర్శం కావాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు,సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు.సీపీఐ అగ్రనేత ఎబి బర్ధన్ 10వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్ లో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా నాగరాజు, పుష్పకుమారి మాట్లాడుతూ బర్ధన్ 15 ఏళ్ళ వయసులోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్యలో చేరి విద్యార్థి ఉద్యమంలో పనిచేశారన్నారు.1957 లో నాగపూర్ శాసనసభ్యునిగా ఎన్నికయ్యారన్నారు.ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం బాధ్యతలు నిర్వహించారన్నారు. మతతత్వ,కులవాద రాజకీయాలకతీతంగా పనిచేశారన్నారు.అణగారిన, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులను ఏకం చేయడంలో బర్ధన్ కీలక పాత్ర నిర్వహించారన్నారు.కమ్యూనిస్ట్ ఆశయసాధనే లక్ష్యంగా సమసమాజ నిర్మాణానికి జీవితాంతం కృషి చేసిన బర్ధన్ ఆశయసాధనకు కృషి చేయాలని కోరుతూ నివాళులర్పించారు. సీపీఐ నాయకులు గార ప్రసాద్, గుబ్బల వెంకటేశ్వరరావు, డివిఎన్ హనుమంతరావు, బొద్దాని మురళీ, పులపర్తి సత్యనారాయణ, బొద్దాని కృష్ణకిషోర్,నూనె రాధాకృష్ణ తదితరులు బర్ధన్ కు నివాళులర్పించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 3 జనవరి 2025
పేజీ : 16




# బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం

**పలమనేరు జనవరి 2 ( మనసులో మాట):** రూరల్ మండలంలోని కొలమసనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ లో బాలల హక్కుల పరిరక్షణ,బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం ూూజ టెన్త్ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ.... బాలల మౌలిక హక్కులైన జీవించే హక్కు,విద్య హక్కు,రక్షణ హక్కు,అభివృద్ధి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,వాటివల్ల బాలల శారీరక,మానసిక, సామాజిక అభివృద్ధి దెబ్బతింటుందని స్పష్టం చేశారు.అదేవిధంగా ఎస్ ఎస్ సి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను టెన్త్ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో, నిబద్ధతతో అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతర పర్యవేక్షణతో పాటు మార్గదర్శనం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా బాలలపై ఏ విధమైన వేధింపులు, దుర్వినియోగం లేదా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ హెల్ప్‌లైన్ 112కు ఫోన్ చేయవచ్చని అవగాహన కల్పించారు. ఈ సేవలు ఉచితమైనవని 24 గంటలు అందుబాటులో ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి తో పాటు బాల సుందరం, ఎస్సై మహ్మద్ యూసుఫ్, ఎంపీడీవో భాస్కర్, సిడిపిఓ ఉమారాణి,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్, సోషల్ వర్కర్ మురళి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, పాఠశాల హెచ్‌ఎం ధర్మేంద్ర ఉపాధ్యాయులు ఎం.ఎస్.కె,అంగన్వాడీ సిబ్బంది తదితర శాఖల అధికారులు పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో బాలల హక్కుల పరిరక్షణకు, బాల్య వివాహాల నివారణకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరూ కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.



# కంపోస్టు యార్డును సందర్శించిన కమిషనర్

**పలమనేరు జనవరి 2 ( మనసులో మాట)..** పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి గబ్బిళ్ళ కోటూరు వద్ద ఉన్న కంపోస్టు యార్డును సందర్శించడం జరిగింది. అందులో భాగంగా మన వ్యర్థాలను తనిఖీచేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ నిర్వహణ రవాణాల పై వార్డుల్లో కూడా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు చేశారు. పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్తను విడివిడిగా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు. డిగ్రీ కళాశాల నందు ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ను తనిఖీ చేశారు. బోర్ లో ఉన్న నీటి సామర్థ్యాన్ని నీటి లభ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓవర్ హెడ్ ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పట్టణ ప్రజలకు సురచితమైన మంచినీటినే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, శ్రీపురం సీతారామయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మల్లెనిపల్లి గ్రామానికి చెందిన వసంతమ్మకు

# ఆశా కార్యకర్తగా అవకాశం

**- పరిటాల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు**

**ధర్మవరం, జనవరి 02 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ మండల పరిధిలోని మల్లెనిపల్లి గ్రామానికి చెందిన వసంతమ్మకు గౌరవనీయులు పరిటాల శ్రీరామ్ సహకారంతో ఆశా (ఆశా) కార్యకర్తగా అవకాశం కల్పించారు. ఈ సందరేగా వసంతమ్మ, ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ అయిన మహేష్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను ప్రజల వద్దకు చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమైనదని, అర్హత కలిగిన మహిళలకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు జీవనాధారం కల్పించడమే కాకుండా గ్రామ అభివ ృద్ధికి కూడా దోహదపడుతుందని నాయకులు తెలిపారు. వసంతమ్మకు లభించిన ఈ అవకాశం గ్రామ మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెనిపల్లి చంద్ర పాల్గొని, వసంతమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె సేవలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు.ఈ సందరేగా వసంతమ్మ మాట్లాడుతూ, తనకు ఆశా కార్యకర్తగా అవకాశం కల్పించిన పరిటాల శ్రీరామ్‌కు, అలాగే సహకరించిన మహేష్ చౌదరికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నిబద్ధతతో సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో

# ఆశా వర్కర్లకు నియామక ఉత్తర్వుల పంపిణీ

**- మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం జనవరి 02 (మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య %డ% ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు, మార్గదర్శకత్వంతో ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో పనిచేయుటకు నియమితులైన ఆశా వర్కర్లకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బత్తలపల్లి మండలం మాల్యవంతం, ఓబులాపురం, ధర్మవరం రూరల్ మలినేనిపల్లి, ధర్మవరం టౌన్ నేసే పేట లాంటి పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఆశా వర్కర్లుగా ఎంపికైన మహిళలకు ఆయన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందరేగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య %డ% ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు పటిష్టంగా ఉండాలని క ృషి చేస్తున్నారు అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ బలోపేతం అవుతున్నాయి అని స్పష్టం చేశారూ. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావాలనే సంకల్పంతో ఆశా వర్కర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేశారన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లు గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థకు ప్రాణంగా మారుతున్నారు అని అన్నారు. గర్భిణీ మహిళల సంరక్షణ, మాత ృ శిశు ఆరోగ్యం, టీకాల కార్యక్రమాలు, పోషణ అవగాహన వంటి అంశాల్లో ఆశా వర్కర్ల సేవలు అమూల్యమైనవని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య సంస్కరణలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని పేర్కొంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద ృష్టి, సంకల్పం వల్లనే ఈ రోజు గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు ఇంటి దగ్గరే అందుతున్నాయని వారు తెలిపారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో

# రక్తదాన శిబిరం



**పలమనేరు జనవరి 2 ( మనసులో మాట ):** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం తరఫున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలమనేరు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో చిత్తూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ కు మొత్తం 55 మంది విద్యార్థులు రక్తదానం చేశారని కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్-ఎస్ విభాగము విద్యార్థులకు రక్తదానము యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొత్తం 55 మంది విద్యార్థులు అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, తోపాటు చైర్మన్ ఎం.ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి కిషోర్, ప్రభుత్వ డాక్టర్లు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ టీబీతో బాధపడుతున్న డిగ్రీ విద్యార్థినికి

# మదీనా మస్జిద్ కమిటీ ఆర్థిక సాయం



**ధర్మవరం, జనవరి 02 (మనసులో మాట):** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం కేశవ నగర్‌కు చెందిన డిగ్రీ చదువుతున్న యువతి టి. జీవిత (బ్రెయిన్ టీబీ) వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ముందుకు వచ్చిన మదీనా మస్జిద్ కమిటీ దాతల సహకారంతో రూ.12,000/- (పన్నెండు వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందజేసింది. బ్రెయిన్ టీబీ కారణంగా జీవిత తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుండగా, వైద్యులు ఆపరేషన్ అవసరమని సూచించారు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో చికిత్స కోసం నిధుల కొరత ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న మదీనా మస్జిద్ కమిటీ సభ్యులు మానవతా ద ృక్పథంతో స్పందించి, దాతల సహకారంతో ఆ యువతికి ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మదీనా మస్జిద్ ముతవల్లి నాగూర్ హుస్సేన్, మదీనా మస్జిద్ సెక్రటరీ అల్తాఫ్, సలీం భాష, ముష్కిన్, రహ్మాన్ నూరు, మహమ్మద్ అనాస్ తదితరులు పాల్గొని, యువతి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, చదువుకుంటున్న యువతి అనారోగ్యంతో బాధపడటం బాధాకరమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సందరాల్లో సహాయానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైన సహాయం అందించేందుకు మదీనా మస్జిద్ కమిటీ ఎప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. జీవిత త్వరగా కోలుకుని మళ్లీ చదువులో రాణించాలని ఆకాంక్షించారు. మదీనా మస్జిద్ కమిటీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు

# చీరలు పంపిణీ



**పలమనేరు జనవరి 2( మనసులో మాట):** పురపాలక సంఘ కార్యాలయం నందు శుక్రవారం సాయంకాలం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడిన నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య చే మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. దాతను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలు ఉండవు

**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి**



ధర్మవరం జనవరి 02 (మనసులో మాట) జాతీయ రహదారి నియమాలను పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగబోని మోటార్వీకరి ఇన్స్పెక్టర్ రాణి తెలిపారు. ఈ సందరేగా వారు ధర్మవరం ఆర్టీసీ డిపోలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆర్టిసి డ్రైవర్లకు గ్యారేజీ కార్మికులకు జాతీయ భద్రత మాసోత్సవాల సందరేగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి భద్రత గూర్చి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం డ్రైవర్ల అనుమానాలను వారు నిర్వ ృత్తి చేశారు. విధులు పట్ల బాధ్యత కూడినటువంటి పనులు చేయాలని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్టిఐ రమణమ్మ, గ్యారేజ్ అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సికిందర్, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడి అకస్మాత్తు మృతి

**- కుటుంబానికి టీడీపీ నేతల ఆర్థిక సాయం**



**ధర్మవరం, జనవరి 02 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం 37వ వార్డు పరిధిలోని మారుతి నగర్‌కు చెందిన సాకే లక్ష్మీనారాయణ (45) అనే పారిశుద్ధ్య కార్మికుడు శుక్రవారం విధులు నిర్వహిస్తూ అకస్మాత్తుగా మ ృతి చెందడం విషాదాన్ని నింపింది. టెంపర్ వాహనంపై పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ, శుక్రవారం బస్టాండ్ సమీపంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన తోటి పారిశుద్ధ్య కార్మికులు వెంటనే స్పందించి, ఆయనను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆకస్మిక గుండెపోటే మ ృతికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా వైద్యులు తెలిపారు. లక్ష్మీనారాయణ మ ృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సంధా రాఘవ మానవతా ద ృక్పథంతో స్పందించి, మ ృతి చెందిన లక్ష్మీనారాయణ కుటుంబానికి రూ.10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి పార్టీ తరపున అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు టీడీపీ ఇంచార్జ్ చారిగుండ్ల ఓ. ప్రకాష్, 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ రాయలసీమ రాయపాటి శివ, కొత్తపేట ఆది,ఎంఆర్పీఎస్ నాయకులు కేశగాల్ల వెంకటేష్, శ్రీనివాసులు, జింక పురుషోత్తం తదితరులు పాల్గొని, మ ృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందరేగా నాయకులు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమని, వారి సంక్షేమానికి ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మ ృతి చెందిన లక్ష్మీనారాయణ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 03 జనవరి 2026


# డీజీపీ ఎదుట బర్సే దేవా లొంగుబాటు



**హైదరాబాద్, జనవరి 2:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది

# యూరియా కొరతపై వాయిదా తీర్మానం

**తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ■ చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు**



**హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. యూరియా కొరతపై చర్చ జరపాలంటూ బీ ఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల నిరసన పై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇలా చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతీ అంశంపై జవాబు చెబుతామని తెలిపారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయని... ముఖ్యమైన అంశాలపై చర్చించాల్సి ఉందన్నారు. సభకు సహకరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ కోరారు. సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అంతకుముందు అసెంబ్లీ మెంబర్స్ ఎంట్రీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. యూరియా కొరతపై చర్చించాలంటూ ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

**గన్ పార్క్ వద్ద ధర్నా.. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు**

**సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా**

**స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం**





**హైదరాబాద్, జనవరి 2:** శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# స్కూలు బస్సు బోల్తా..

**40మంది విద్యార్థులకు గాయాలు**





**ఖమ్మం, జనవరి 2:** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెశిశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెశిశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణెశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.



# మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు

**మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ**

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరీవాహకంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డీపీఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సీ రేవంత్ వివరణ



**హైదరాబాద్, జనవరి 2:** మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ఖ్యాతిని మ రింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుం దరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామన్నారు. నిజాం ఎంతో ముందు చూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నిజాంలు నిర్మిం చిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జ లాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీపరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పా లకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరి స్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించా లనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాం తాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతినది అభివృద్ధి కోసం 60వేల కుటుం బాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమ న్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జర గకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలను కున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహాక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కేంద్రం కొత్త అడుగు

- తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం
- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు



**న్యూఢిల్లీ, జనవరి 2:** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది. ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జనవరి 2:** జల వివాదాల పరిష్కారానికి కేందప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

### పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి


### అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్



**హైదరాబాద్, జనవరి 2:** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. మూసీ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### టీటీడీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**హైదరాబాద్, జనవరి 2:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**హైదరాబాద్, జనవరి 2:** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొత్తపేటలోని మృతుల కుమార్తెకు సైతం ఈ సమాచారం అందించారు.



# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జనవరి 2:** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్‌రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టార్గెట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

### జీహెచ్ఎంసీలో మెరుగైన సేవలను అందిస్తాం

### పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని



**హైదరాబాద్, జనవరి 2:** మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముమ్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు. మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చెన్నూర్ మండలం కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెన్నూర్ మండల కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ ధృవపత్రాల కోసం అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారికి జన్మదిన శుభాకాంక్షలు

**సత్తుపల్లి:** శ్రీ విశ్వధర్మక్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారికి ప్రముఖులు, భక్తులు శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ క్షేత్ర నిర్మాణానికి తన జీవితాన్నే అంకితం చేశారని, గోశాల పోషణను ఒక వ్రతంగా స్వీకరించి, హైందవ ధర్మాన్ని మాటల్లో కాకుండా తన జీవితం ద్వారానే ఆచరణలో చూపించారని పేర్కొన్నారు. భక్తులకు నడిచే ధర్మగ్రంథంగా ఆయనను భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు పవన్, వేద పాఠశాల విద్యార్థులు రామాచారి, శ్రీనివాసాచారి, లక్ష్మణరావు, దుర్గ ప్రసాద్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఆదిలాబాద్:** తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు వేముల, రంజిత్ రెడ్డి, అలీం, బుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య





**మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల:** ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం వేమనపల్లి మండలం నీల్వాయిలోని కేజీబీవీలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, ప్రహరీగోడ, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలి



**ఆదిలాబాద్:** దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకోవాలని భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే, సాంబన్న శేండే లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు ఉదయం 8గంటలకు మాలి ఎంప్లాయిస్ యూనియన్, సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ తరపున జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న పది మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి అమలుపరుస్తున్న జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులకు హిందీ భాష సేవా సమితి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, అంబేద్కర్ కార్యవర్గ సభ్యులు దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి

**మంచిర్యాల:** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి రంజిత్ రెడ్డి అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రచార రథం ఏర్పాటు చేసి శుక్రవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై వాహన చోదకులు, యజమానులు, పాదచారులకు అవగాహన కల్పిస్తూ నెల రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాటల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని జైపూర్, హాజీపూర్ మండలాల్లోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధనలపై అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఇందారం ఎక్స్ రోడ్ వద్ద సీట్ బెల్ట్ ధరించని వాహనదారులకు, బ్లాక్ ఫిల్మ్ ఉన్నవాటికి, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగిందన్నారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా దాదాపు 300 లకు పైగా కారు, 22 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాల్లోపు వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**నేరడిగొండ:** మండలంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని సావర్గాం గ్రామ సర్పంచ్ కళ్యాణి మహేందర్ జాదవ్ అధికారులను కోరారు. శుక్రవారం సావర్గాం పాలక వర్గం తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐలను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం పలు రెవెన్యూ సమస్యలపై చర్చించి వాటిని పరిష్కారించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువ పత్రాలను ఇవ్వడంలో ఆలస్యం జరుగుతుందని, దీంతో విద్యార్థులు, నిరుద్యోగులే కాకుండా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధృవీకరణ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ గణేష్ ను కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జై సింగ్, వార్డు సభ్యులు దేవిచంద్, రాథోడ్ లావణ్య, సాగర్ చవాన్ విలాస్, రాథోడ్ మహేష్ పాల్గొన్నారు.



# బాబాసాహెబ్ పుణ్యంతోనే పదవులు



**వాంకిడి:** ప్రస్తుతం మనం పొందుతున్న పదవులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యంతోనే సాధ్యమయ్యాయని, ఈ విషయాన్ని గుర్తుంచుకుని అన్ని వర్గాలను సమానంగా చూస్తూ అభివృద్ధికి బాటలు వేయాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ అన్నారు. శుక్రవారం వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన చునార్కార్ సతీష్‌తో పాటు వార్డ్ మెంబర్లు ఉప్రే విమల బాయి, దుర్గం సునితలను భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యోజన సంఘం, రామాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షుడు దుర్గం సునీల్, సమాజాధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఆచార్యులు వినయ్ బోది, పాండు జిహాడే, విద్యాసాగర్, రామాబాయి మహిళా మండలి సభ్యులు రిటైర్డ్ సిడిపిఓ సరోజ, పుష్ప, నాయకులు దుర్గం హంసరాజ్, కోబ్రగడే విలాస్, జయంత్ కుమార్, రోషన్, అరుణ్, ప్రతాప్, రాకేష్, ఇంద్రజిత్, నాగ్ సేన్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నోడల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం సాయంత్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ మున్సిపల్ మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణలో అవసరమైన వాహనాలు సమకూర్చేందుకు జిల్లా రవాణా అధికారి, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి జిల్లా ఉద్యానవన అధికారి అబ్దుల్ నదీమ్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కు డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మీడియా కమ్యూనికేషన్ కు జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు సమర్పించే నోడల్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు వ్యవహరించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రదేశాలు, పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా సవరణలో భాగంగా వార్డుకు సంబంధించిన ఓటరు అదే వార్డులో ఉండే విధంగా ఫోటో ఓటరు జాబితా రూపొందించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రాలను గుర్తించాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**ఆసిఫాబాద్ ఎంఈఓ రాథోడ్ సుభాష్**



**ఆసిఫాబాద్:** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆసిఫాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ) రాథోడ్ సుభాష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోయల్స్ పాఠశాలలో, తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో విద్యార్థుల జాగృతి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 'కృతజ్ఞత - సమానత్వ భావన' అనే అంశంపై వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించగా, జిల్లా నలుమూలల నుండి సుమారు 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు తమకు సహాయపడే వారి పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని, అందరినీ సమానత్వంతో చూడాలని సూచించారు. సమయపాలన పాటించడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, అప్పుడే మన లక్ష్యాలను చేరుకుంటామని ఆయన పేర్కొన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్మ జిల్లా అధ్యక్షుడు , సెయింట్ జోయల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవాభూషణం మాట్లాడుతూ విద్యతో ఏదైనా సాధించవచ్చని, సమాజంలో విద్యావంతులకు ఎప్పుడూ ఉన్నత స్థానం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, మాతృశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్స్, ట్రస్మా రాష్ట్ర నాయకులు అబ్దుల్ జమిల్, డిక్కొండ సంజీవ్ కుమార్, చిలుకూరి రాధాకృష్ణ చారి, సాబీర్ బీన్ అబూబకర్, అల్లే తిరుపతి, వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**ఉట్నూర్:** బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో ఉట్నూర్, లక్కారంకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ వారికి కండువా కప్పి ఆహ్వానిం చారు. బీజేపీ ముఖ్య నాయకులు జాదవ్ రవి, పవర్ గణేష్, రాథోడ్ రామా రావు నాయక్, ఫకీర్ గుట్ట రాథోడ్, సచిన్ జాదవ్, ఉమాజీ నాయక్, వేణున గర్‌ఉకేబీనగర్ వాసి రామ్ నాయక్, రోహిత్, నవోదయనగర్ ప్రెసిడెంట్ తరుణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఖానాపూర్ ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కారం గ్రామ సర్పంచ్ అజ్మీరా రేణుకా, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచి నడవడికతోనే సమాజంలో మార్పు

**శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి**



**తాండూర్:** నేటి సనాతన ధర్మంలో మన సంస్కృతిని, సమాజాన్ని రక్షించేది మన నడవడిక ఒక్కటేనని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాత రామానుజ జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలు, సందేహాలు అనే అంశంపై ప్రసంగించారు. ఒక మనిషిగా, దేశ పౌరుడిగా మనం నిలబడడానికి కావాల్సిన విజ్ఞానం మనందరం తప్పక తెలుసుకోవాల్సిన అవసరం. ప్రతిఒక్కరిలో విజ్ఞానం నేర్చుకోవడానికి ఒక అడుగు ముందుకు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ యుగంలో ఎక్కువ శాతం మంది విద్యార్థి దశ నుంచి వృద్ధుల వరకు మొబైల్ వాడకాన్ని ఎక్కువగా వినియోగిస్తూ వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ లాంటి వాటిని ఎక్కువగా వాడుతున్నందునా వికాస తరంగిణి ద్వారా సోషల్ మీడియాలో ప్రతిరోజు భగవద్గీత శ్లోకాలు అందిస్తూ వాటి భావాన్ని తెలపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలకు మొదటిసారి వచ్చిన రామనాథ జీయర్ స్వామిని యాజమాన్యం వేద పండితుల మంత్రోచ్చారణలతో పూర్ణకుంభం స్వాగతం పలికి పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శేఖర్ రావు, వికాస తరంగిణి, ప్రజ్ఞ వికాస సమితి సభ్యులు, పాఠశాల వ్యవస్థాపకులు సురభి ఆగమారావు, డైరెక్టర్ సురభి శరత్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**బెజ్జూర్:** నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సర్పంచ్ సరోజ దుర్గం తిరుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలను మండల విద్యాధికారి సునితతో కలిసి సందర్శించారు. మొదటిసారి పాఠశాలకు వచ్చిన సర్పంచ్‌ను ఉపాధ్యాయులు పూల బొకే అందించి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల, స్టాక్ రూమ్ పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు మౌలిక సమస్యల గురించి ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకునానరు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ పాఠశాలలోని సమస్యలను దశలవారీగా పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా గ్రామపంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని అన్నారు. మండల విద్యాధికారి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి బండారు ప్రవీణ్ కుమార్, ఎస్సై సర్తాజ్ పాషా, ఎంఈఓ సునీతలను సర్పంచ్ దంపతులు శాలువలతో సన్మానించారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



**నేరడిగొండ:** పాఠశాల అభివృద్ధికి సహకరించాలని వడూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ కోరారు. వడూర్ గ్రామ నూతన సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానించారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ శైబాజ్, రోఖయా తన్విర్, మల్లేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావకాశాలను సద్వినియోగిం చుకోవాలి




**జైనూర్:** ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలని సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ ఎంపీటీసీ అర్జులాల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా సరఫరా ఆయిన స్పోర్ట్స్ యూనిఫామ్, క్రీడా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన వి ద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ పాఠశాలను పదవ తరగతిగా ఉన్నతీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన షేక్ రహీం, మజార్, షఫీక్ అన్సారీలను శాలువత సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆయేషా, ఉపాధ్యాయులు నాజిమా, సోము, మాజీ ఉప సర్పంచ్ షేక్ అబ్బు, ముబారక్, ఖయ్యూం, ఈసా, కరీం, సోహెల్, యానున్ పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు, స్క్రాప్ దుకాణాలు ఎత్తివేయాలి



**తాండూర్:** కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బెల్ట్ షాపులు, స్క్రాప్ దుకాణాలు ఎత్తివేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. శుక్రవారం కిష్టంపేట పంచాయతీ కార్యదర్శి ఉదయ్ రామ్ ప్రసాద్, సర్పంచ్ సార్ల తిరుపతిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిష్టంపేటలోని బెల్ట్ షాపులు, స్క్రాప్ దుకాణాలు ఇష్టారాజ్యాంగ నడుస్తున్నాయని తెలిపారు. యువత మద్యం మత్తులో రాత్రివేళల్లో ఇళ్లల్లో చొరబడి దొంగతనాలు చేస్తున్నారని వాపోయారు. వస్తువులన్నింటిని స్క్రాప్ దుకాణాల్లో అమ్ముతున్నారని పేర్కొన్నారు. వాటితో వచ్చిన డబ్బులను మళ్లీ బెల్ట్ షాపుల దగ్గరికి వచ్చి మందు తాగుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజుల రమేష్, పాగిడి చిరంజీవి, ఏముర్ల ప్రదీప్, ఏముర్ల ప్రవీణ్, పసూల ప్రమీల, సూర్ల భాను, మేడి రాజమ్మ, మేడి రవికుమార్, శ్రావణ్, కామెర రమేష్, కామెర మహేష్, చల్లూరి ప్రసాద్, మేడి రవి, కస్తూరి భవాని, మేడి భవాని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలి



**నేరడిగొండ(ఇచ్చోడ):** గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఇచ్చోడ మండలంలోని సాత్ నంబర్ గ్రామ సర్పంచ్ రాథోడ్ రమేష్, ఉప సర్పంచ్ షబ్బీర్ అలీ కోరారు. శుక్రవారం ఎంపీడీఓ నాగం నరేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం గ్రామ సమస్యలు, వాటి పరిష్కారం పట్ల చర్చించారు. గ్రామ అభివృద్ధికి తమవంతు సహకరించాలని కోరారు. వారి వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం
- ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత ప్రభుత్వం పదవీ విరమణ వయసు పెంచింది
- మెడికల్, సప్లిమెంటరీ వేతన బకాయిలు చెల్లించాం
- శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 02 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతూ సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం శాసన మండలిలో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు నెలలో పద్దెనిమిదో తేదీ వరకు కూడా జీతాలు ఇవ్వలేకపోయిన పరిస్థితి ఉండేదని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. దీనివల్ల ఉద్యోగులు గృహ రుణాలు, ఇతర అవసరాల కోసం తీసుకున్న ఈఎంఐలను ఒకటో తేదీన చెల్లించలేక, బ్యాంకుల దృష్టిలో డిఫాల్టర్లుగా మారుతూ తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ సంఘాలతో చర్చించి, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు, ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా తప్పించుకునేందుకే గత ప్రభుత్వం రిటైర్మెంట్ వయోపరిమితిని మూడు సంవత్సరాలు పెంచిందని డిప్యూటీ సీఎం విమర్శించారు. వయోపరిమితి పెంచకపోయి ఉంటే రెండు వేల ఇరవై ఒకటి నుంచి రెండు వేల ఇరవై మూడు మధ్యలో ఇరవై ఆరు వేల ఎనిమిది వందల యాభై నాలుగు మంది పదవీ విరమణ పొందాల్సి ఉండేదని, కానీ పెంపు నిర్ణయం వల్ల కేవలం ఆరు వేల మూడు వందల యాభై నాలుగు మంది మాత్రమే రిటైర్ అయ్యారని వివరించారు. ఈ వాస్తవాలు తెలియక అప్పట్లో కొందరు పాలాభిషేకాలు చేశారని ఎద్దేవా చేశారు. 2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం నలభై మూడు వేల నూట యాభై నాలుగు కోట్ల రూపాయల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లిందని, ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఐదు కోట్లు ఉన్నాయని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ కింద వెయ్యి ఏడు వందల యాభై రెండు కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ప్రస్తుతం ఆరు వేల రెండు వందల నలభై నాలుగు కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేస్తున్నామని తెలిపారు. ప్రతినెలా అదనంగా బకాయిల చెల్లింపు కోసమే ఏడు వందల కోట్లకు తగ్గకుండా నిధులు విడుదల చేస్తున్నామని వివరించారు. మెడికల్ బిల్లులను పెండింగ్‌లో పెట్టడం అమానవీయమని భావించి, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న రెండు వందల కోట్లకు పైగా మెడికల్ బిల్లుల మొత్తాన్ని క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకపై ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు చెల్లిస్తామన్నారు. అలాగే ఐదు వందల అరవై కోట్ల సప్లిమెంటరీ వేతన బకాయిలను కూడా పూర్తిగా చెల్లించామని వెల్లడించారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి కావాల్సిన ఆరోగ్య పథకాన్ని (హెల్త్ స్కీమ్) వారే రూపొందించుకొని రావాలని సూచించామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క తెలిపారు.

## గృహ జ్యోతితో యాభై రెండు లక్షల కుటుంబాలకు లబ్ధి

**హైదరాబాద్, జనవరి 02 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు యాభై రెండు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల తొంభై ఎనిమిది మంది లబ్ధి పొందారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యురాలు విజయశాంతి అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఈ పథకం విజయవంతంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల తరఫున రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ బిల్లుల భారాన్ని భరిస్తోందని, ఇప్పటివరకు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం మూడు వేల ఐదు వందల తొంభై మూడు కోట్ల పదిహేడు లక్షల రూపాయలను చెల్లించిందని భట్టి విక్రమార్క వివరించారు. విద్యుత్ పంపిణీ సంస్థల వారీగా చూస్తే, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో ఇరవై ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల అరవై మంది లబ్ధిదారులు ఉండగా, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పరిధిలో ఇరవై ఏడు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది మంది లబ్ధిదారులు ఉన్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. గృహ జ్యోతి పథకం ద్వారా సుమారు యాభై మూడు లక్షల కుటుంబాలకు మూడు వేల ఐదు వందల కోట్లకు పైగా ఆదా అయిందని, ఈ మొత్తాన్ని ఆయా కుటుంబాలు తమ సామాజిక, ఆర్థిక అవసరాలకు వినియోగించుకుంటున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ముఖ్యంగా మిగిలిన డబ్బుతో పిల్లలను మంచి చదువులు చదివించుకోవడానికి, పౌష్టికాహారం తీసుకోవడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని, తద్వారా పేదలు ఆరోగ్యకరంగా, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం కలుగుతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- జగదేవపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్
- పాఠశాలలు, ఆసుపత్రుల సందర్శన



**జగదేవపూర్, జనవరి 02:**

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని జగదేవపూర్ మేజర్ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన జగదేవపూర్ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి మరియు పశువైద్యశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. సర్పంచ్.. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సమయానికి భోజనం, టిఫిన్ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఊరికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్.. వైద్య సేవలను పర్యవేక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సరైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అలాగే పశువుల ఆసుపత్రిని సందర్శించి, సిబ్బంది రైతులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, అరుణ్ కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

**ప్రజల్లోకి వేగంగా విస్తరిస్తున్న రాజ్యాధికార పార్టీ - 100 రోజుల్లోనే బలమైన పునాది**

**ఉమ్మడి మెదక్‌లో ప్రజల మద్దతు పెరుగుతోంది - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్**



**గజ్వేల్, జనవరి 2:**

బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు 8 మంది సర్పంచులు, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్, అజీజ్ పాషా, మల్కి సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, పాల్గొన్నారు.



## తిరుమలాపురం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా చిర్ర చంద్రయ్య

**ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం**

**గొల్లపెల్లి, జనవరి 02:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలోని అంబేద్కర్ సంఘ భవనంలో గురువారం మాదిగ కుల సంఘం సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా చిర్ర చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల పెద్దలు ప్రకటించారు. అలాగే కార్యవర్గంలోని ఇతర పదవులకు కూడా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆరెల్లి చిన్న నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల ఆశయ్య, కోశాధికారిగా బిరుదుల రాజయ్య, కార్యదర్శిగా దొనకొండ రాజయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చిర్ర చంద్రయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కుల పెద్దలకు, యువతకు, సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుపోతూ సంఘం అభివృద్ధికి, హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి షాక్

**దుర్గంచెరువులో కబ్జా నేపథ్యంలో మాదాపూర్ పీఎస్ లో కేసు**



**శేరిలింగంపల్లి, జనవరి 02:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై మాదాపూర్ పీయస్ లోకేసు నమోదు అయ్యింది. దుర్గం చెరువు వద్ద స్థలం ఆక్రమణ ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో పాటు సోదరుడు వెంకట్ రెడ్డిలపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.బీఎన్ఎస్ 329(3), 3(5) సెక్షన్లు, పిడిపిప్ యాక్ట్ సెక్షన్ 3 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దుర్గం చెరువు దగ్గర ఐదు ఎకరాలు కబ్జా చేసి ఆక్రమించిన స్థలాన్ని ప్రైవేటు ఆపరేటర్లకు అద్దెకు ఇచ్చినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ప్రాంతాన్ని మట్టి, రాళ్లతో నింపినట్టు ఆరోపణలు వచ్చాయి. అక్రమంగా ఆక్రమించిన భూమిని ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ పార్కింగ్‌గా వినియోగానికి ఇచ్చినట్లు హైడ్రా గుర్తించింది. 2014లోనే హెచ్ఎమ్‌డీఏ ఎఫ్‌టీఎల్ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే నోటిఫికేషన్ ఉన్నప్పటికీ ఆక్రమించినట్లు ఫిర్యాదు వచ్చింది. ఆక్రమించిన భూమి ద్వారా నిందితులు అక్రమ ఆదాయం పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆక్రమణలపై హైడ్రా సూపర్వైజర్ క్రాంతి ఆనంద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఆ ఆరోపణలు బోగస్ : ప్రభాకర్ రెడ్డిదుర్గంచెరువు ఆక్రమణలపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి స్పందించారు. చెరువు పార్క్ రోడ్డులో 2004లో ఆక్షన్లో కొనుక్కున్నామని తెలిపారు. ఎఫ్టీఎల్ అని తెలిసిన తర్వాత ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తనపై చేసే ఆరోపణలు బోగస్ అని.. 'పోలీస్ స్టేషన్ కు బాజాప్తా పోతా.. మాకు ఇంత వరకు ఎలాంటి నోటీసు ఇవ్వలేద'ని తెలిపారు.

## ఓటమిని జీర్ణించుకోలేక ఫర్నిచర్ ధ్వంసం

**కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం- మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజున వీరంగం**

**సర్పంచ్ శిల్పా నర్సింలు**






**గజ్వేల్, జనవరి 02:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో తాము గెలవడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని లకుడారం సర్పంచ్ శిల్పా నర్సింలు పేర్కొన్నారు. శుక్రవారం లకుడారంలో పాలకవర్గంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రత్యర్థులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు.. పంచాయతీ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను బయట పడేశారని ఆమె తెలిపారు. ఈ చర్యను తన భర్త, వార్డు సభ్యులు ప్రశ్నించగా.. వారిపై వాగ్వాదానికి దిగి దాడి చేయడానికి ప్రయత్నించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా రెండేళ్లు అధికారంలో ఉంటుందని, తాము గెలిచినా గెలవనట్టేనని, పంచాయతీలో అడుగు పెట్టనివ్వబోమని బెదిరిస్తున్నారని సర్పంచ్ వాపోయారు. తమ గెలుపుకు సహకరించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. 'మమ్మల్ని ఎవడు ఏం చేయలేడు' అంటూ అధికార మదంతో రెచ్చిపోతున్న వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పోలీసులను, అధికారులను ఆమె కోరారు. తమకు రక్షణ కల్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన ఉండాలి

**నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి: ఎస్సై నారాయణ గౌడ్**

**వాహనదారులకు గులాబీ పూలు ఇచ్చి అవగాహన**



**చిన్నశంకరంపేట, జనవరి 2:**

రోడ్డు భద్రతపై ప్రజలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ సూచించారు. 'రోడ్డు భద్రత మాసోత్సవాల' సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్ సమీపంలోని మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నెల రోజుల పాటు ప్రజల్లో, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు గులాబీ పూలను అందజేసి, సున్నితంగా మందలిస్తూ నిబంధనల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హోంగార్డ్ కు సైబరాబాద్ సీపీ పరామర్శ

వైద్యఖర్చులను డిపార్ట్ మెంట్ భరిస్తుందని భరోసా



**శేరిలింగంపల్లి, జనవరి 02 :**

ట్రాఫిక్ విధుల్లో గాయపడ్డ మదాపూర్ ట్రాఫిక్ పీఎస్ కు చెందిన హోంగార్డ్ ఎండీ నయీముద్దీన్ ను శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ యం. రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవకు అయ్యే ఖర్చు బాధ్యత పోలీస్ డిపార్ట్ మెంట్ తీసుకుంటుందని వారి కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. సీపీ వెంట మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్, సిబ్బంది ఉన్నారు. గత నెల డిసెంబర్ 30 వ తేదీన ఉదయం పర్వత్ నగర్ జైహింద్ ఎన్‌క్లేవ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో నయీముద్దీన్ ని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హోంగార్డ్ కుడికాలు విరిగింది. కేసు నమోదు చేసుకున్నా పోలీసులు కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**గొల్లపెల్లి, జనవరి 02 :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవ పట్నం గ్రామం అంగన్వాడీ కేంద్రం 4లో శుక్రవారం రోజున అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు ఆరోగ్య సూత్రాల మీద ఆకు కూరగాయలు వాటి ప్రాధాన్యత బలమైన ఆహారక పోషకాల విలువలపై తెలుపుతూ వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్, అంగన్వాడీ టీచర్ జలజ, పిల్లలు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గజ్వేల్ సీఐ రవికుమార్‌ను కలిసిన సర్పంచులు

మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు




**గజ్వేల్, జనవరి 2 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సీఐ రవికుమార్‌ను శుక్రవారం గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా సీఐని కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల శివారెడ్డి, సర్పంచులు నక్కీర్త గోపాల్, వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, సులోచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

- మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు



**మియాపూర్, జనవరి 02:**

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. హాఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, శ్రీనివాస్.. గాంధీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాంజా.. పంజా.. తస్మాత్ జాగ్రత్త!

## సంక్రాంతి వేళ.. చైనీస్ మాంజాతో పొంచి ఉన్న ప్రాణగండం

- ద్విచక్ర వాహనదారులు, పక్షుల పాలిట మృత్యుపాశం
- విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవు
- సైబరాబాద్ పోలీసుల హెచ్చరిక.. ఇప్పటి వరకు 53 కేసులు నమోదు





**శేరిలింగంపల్లి, జనవరి 02:**

ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగురుతుంటే చూడడానికి ఎంతో ఆనందంగా ఉంటుంది. కానీ, ఆ ఆనందం వెనుక 'చైనీస్ మాంజా' రూపంలో మృత్యువు పొంచి ఉంది. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ నిషేధిత నైలాన్ (చైనీస్) మాంజా వినియోగంపై సైబరాబాద్ పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. గాజుపొడి, లోహపు పూతతో కూడిన ఈ పదునైన దారాలు మనుషులకే కాకుండా మూగజీవాల ప్రాణాలకు కూడా ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఇటీవల కాలంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్, చందానగర్, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో చైనీస్ మాంజా కారణంగా పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అపార్ట్‌మెంట్లు, మేడలపై నుంచి ఎగురవేసిన గాలిపటాల దారాలు తెగి చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కుకుని రోడ్లపై వేలాడుతున్నాయి. ఇవి ద్విచక్ర వాహనదారుల మెడకు చుట్టుకుని తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయి. బాలానగర్ రహదారిపై ఇటీవల ఓ వాహనదారుడి మెడకు దారం తెగి తీవ్ర గాయమైన ఘటన కలకలం రేపింది. ఈ దారాలు నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవ్వడంతో సులభంగా తెగవు. పైగా గాజుపూత ఉండటం వల్ల మెడకు చుట్టుకోగానే చర్మాన్ని, నరాలను కోసేస్తుంది.

### పక్షులకూ నరకయాతన..

కేవలం మనుషులకే కాదు.. ఆకాశంలో స్వేచ్ఛగా విహరించే పక్షుల పాలిట కూడా ఈ మాంజా శాపంగా మారింది. పిచ్చుకలు, కాకులు, గద్దలు ఈ దారాల్లో చిక్కుకుని రెక్కలు తెగి ప్రాణాలు కోల్పోతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు కూడా ఈ దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ప్రజల భద్రత దృష్ట్యా చైనీస్ మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇప్పటికే సైబరాబాద్ పరిధిలో చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

### కీలక సూచనలు ఇవే:

నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న దారాలను అమ్మవద్దు, కొనవద్దు. కేవలం కాటన్ దారాలను మాత్రమే ఉపయోగించాలి. ఇంటి పైకప్పులు, పిట్టగోడలు లేని స్లాబులపై పిల్లలు గాలిపటాలు ఎగరేసేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. గాలిపటాల సీజన్‌లో ద్విచక్ర వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలి. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఫుల్ హెల్మెట్ వాడటం వల్ల మెడకు రక్షణ లభిస్తుంది. రోడ్లు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న చోట కాకుండా.. విశాలమైన మైదానాల్లోనే గాలిపటాలు ఎగరేయాలి. తెగిపోయిన దారాలు రోడ్లు, చెట్లపై కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలి లేదా జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. విద్యుత్ తీగలకు చిక్కుకున్న దారాలను స్వయంగా తీయడానికి ప్రయత్నించకూడదు. ఎవరైనా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరిక
- పర్యావరణ చట్టం కింద కేసులు నమోదు చేస్తాం
- గాలిపటాలతో పాటు పక్షులను కూడా ఎగరనిద్దాం



**కంగ్టి, జనవరి 02 :**

సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాను నిల్వ చేసినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు గాలిపటాలతో పాటు పక్షులను కూడా స్వేచ్ఛగా ఎగరనిద్దామని పిలుపునిచ్చారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.

### లైసెన్స్ రద్దు చేస్తాం

జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని తెలిపారు. పండుగ వేళ దుకాణదారులు నిబంధనలు అతిక్రమించి చైనా మాంజాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి దుకాణ లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. గాలిపటాల కోసం వినియోగించే ఈ మాంజా వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు, పక్షుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

### బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు

ఎవరైనా ఎక్కడైనా చైనా మాంజా తయారు చేసినా, అమ్మినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 223, 125 మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం (ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్) సెక్షన్లు 5, 15 కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు. చైనా మాంజా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో గానీ, డయల్ 100కు గానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గారెడ్డి పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై స్పెషల్ ఫోకస్

- సొంత నిధులతో నీటి కష్టాలు దూరం
- ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా చిన్నశంకరంపేట సర్పంచుల పనితీరు

**చిన్నశంకరంపేట, జనవరి 02:**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆదర్శ గ్రామాలే లక్ష్యంగా పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు, నీటి వసతి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని టీ.మాందాపూర్ తండాలో గత కొద్ది రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ అశోక్ నాయక్ వెంటనే స్పందించారు. పంచాయతీ నిధుల కోసం చూడకుండా, తన సొంత ఖర్చులతో పాడైపోయిన బోరుబావికి మరమ్మతులు చేయించారు. తండావాసులకు తాగునీటి సౌకర్యం కల్పించి వారి దాహార్తిని తీర్చారు. అలాగే సూరారం గ్రామంలో సర్పంచ్ చిలుక నాగరాజు పారిశుధ్యంపై దృష్టి సారించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలను శుభ్రపరిచారు. ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామాలను స్వచ్ఛతలో ముందంజలో ఉంచుతున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్న కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు. ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50ం రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.



## అర్జున్ అచ్చం తండ్రిలాగే చేస్తాడు

### యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!



టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. "అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి" అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు. అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. "అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం" అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు. అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. "అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు" అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో 'టెండూల్కర్' శకాన్ని పునరావృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

# కొత్త జెర్సీలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ స్వాగ్

ముంబై ఇండియన్స్ అంటేనే ఒక బ్రాండ్. ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. వచ్చే వారం (జనవరి 9) నుంచి ప్రారంభం కానున్న డబ్ల్యూపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ తమ సరికొత్త జెర్సీని విడుదల చేసింది. ఈసారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల శక్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌ను రూపొందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఈ కొత్త డ్రెస్‌లో మైదానంలోకి అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు వికెట్ పల్స్ అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను నిలబెట్టుకుంది. జట్టులో అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ నాట్ సీవర్-బ్రంట్ (రూ.3.50 కోట్లు) నిలవగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ (రూ.3 కోట్లు) రెండో స్థానంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ.2.50 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. వీరితో పాటు సౌతాఫ్రికా స్పీడ్ గన్ షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్ వంటి కీలక ఆటగాళ్లతో ముంబై టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ అత్యంత విజయవంతమైన జట్టు. 2023లో జరిగిన మొదటి ఎడిషన్‌లోనే ఛాంపియన్‌గా నిలిచిన ముంబై, గత ఏడాది (2025) జరిగిన మూడో ఎడిషన్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు జరిగిన మూడు సీజన్లలో రెండుసార్లు కప్పు కొట్టిన ఏకైక జట్టు ముంబై మాత్రమే. ఇప్పుడు 2026 సీజన్‌లో కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ సాధించాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ జనవరి 9న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ టోర్నమెంట్ మొత్తం రెండు వేదికల్లో (నవీ ముంబై, వడోదర) జరగనుంది. ఫిబ్రవరి 5న వడోదర వేదికగా గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నారు. హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని ఈ జట్టు తన హోమ్ గ్రౌండ్‌లో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించాలని భావిస్తోంది.



# ఆగస్టు, సెప్టెంబర్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటన

### ధృవీకరించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు

బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌తో నూ ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు.. భారత పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆగస్టు సెప్టెంబర్‌లో ఈ పర్యటన ఉంటుందని తెలిపింది. వాస్తవానికి గతేడాదే భారత్.. బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ ఆ దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ సిరీస్‌ను బీసీబీ వాయిదా వేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ కూలిన తర్వాత బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దాంతో గతేడాది ఆగస్టులో జరగాల్సిన భారత్, బంగ్లాదేశ్ సిరీస్‌లు వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టు 28న బంగ్లాదేశ్ చేరుకుంటుంది. ఈ పర్యటనలో బంగ్లాదేశ్‌తో భారత్ మూడు వన్డేలతో పాటు మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బీసీబీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో మూడు వన్డేలు, సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20 సిరీస్ జరగనుంది. భారత పర్యటనతో పాటు పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లతో ద్వైపాక్షిక సిరీస్‌ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. 'ఈ షెడ్యూల్ బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రికెట్ గొప్ప సీజన్‌ను పునరుద్ధరించనుంది. ఇది దేశ అభిమానులకు స్థానికంగా అంతర్జాతీయ క్రికెట్‌ను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మ్యాచ్ వేదికల వివరాలను త్వరలో ప్రకటిస్తాం.' అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో పేర్కొంది. అయితే భారత బంగ్లా పర్యటన కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌పై భారత పౌరులు ఆగ్రహంగా ఉన్నారు.


## బంగ్లాదేశ్ ఆటగాళ్ల నిషేధంపై ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదు

### మీడియాకు వెల్లడించిన బీసీసీఐ అధికారి

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడుల నేపథ్యంలో ఆ దేశ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడనివ్వొద్దంటూ కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇటీవల మధ్యప్రదేశ్?కు చెందిన సాధువులు సైతం హెచ్చరికలు చేశారు. బంగ్లా ప్లేయర్లను ఐపీఎల్‌లో అనుమతిస్తే, పిచ్‌లు ధ్వంసం చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ దీనిపై స్పందించింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిషేధం విధించడంపై తమకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని బీసీసీఐ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, అందుకే దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించారు. కాగా, ఈసారి ఐపీఎల్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన ప్లేయర్ ముస్తాఫిజుర్ ఒక్కడే ఆడే ఛాన్స్ ఉంది. ఇటీవల ముగిసిన మినీ వేలంలో ముస్తాఫిజుర్?ను కోల్?కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ రూ.9.2 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది.

# ఆసీస్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు మ్యాచే తన చివరిదని 39 ఏళ్ల ఖవాజా వెల్లడించాడు. 2011లో ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఎంపికైన ఖవాజా తన కెరీర్‌లో 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20ల్లో మొత్తం 8001 పరుగులు చేశాడు. టెస్టుల్లో 16 శతకాలు చేశాడు. ఇదిలా ఉండగా ఈ నెల 4న సిడ్నీ వేదికగా చివరి టెస్టు ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ ఖవాజా క్రికెట్ కెరీర్‌లో తాను ఎదుర్కొన్న జాతి వివక్ష గురించి వివరించాడు. తాను నల్లజాతి క్రికెటర్?నని, ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడలేనని చాలా మంది అన్నారని ఖవాజా తెలిపాడు. కానీ తాను దాన్ని సాధించి చూపించానని, అది తనకెంతో ఆనందాన్ని తెచ్చిపెట్టిందన్నాడు. అందుకు తనకు చాలా గర్వంగా కూడా ఉందని పేర్కొన్నాడు. మరోవైపు జట్టులోని కొంతమంది సభ్యులు, మీడియా వారు తనతో వివక్షపూరితంగా వ్యవహరించేవారని ఉస్మాన్ ఖవాజా చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లు గాయపడితే వారిని అయ్యో పాపం అనేవారని, వారి పట్ల సానుభూతి చూపించేవారని ఉస్మాన్ తెలిపాడు. కానీ తన విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండేదనన్నాడు. తాను గాయపడితే తనదే తప్పన్నట్లుగా భావించేవారని పేర్కొన్నాడు. అంతేకాదు తనకు వెన్నునొప్పి వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పాడు. అయితే ఈ విషయాల్లో తాను ఎక్కువ బాధను అనుభవించానని ఉస్మాన్ ఖవాజా తెలిపాడు. ఇతర క్రికెటర్లు తప్ప తాగి గాయపడినా వారిని ఒక్క మాట కూడా అనేవారు కాదని, అదే తన విషయంలో వేరే విధంగా ప్రవర్తించేవారని అన్నారు. మరోవైపు క్రికెట్?పై తనకున్న అంకితభావం, నిబద్ధతను శంకించారని, తన సన్నద్ధతను ప్రశ్నించారని ఉస్మాన్? వాపోయాడు. తాను ఎప్పుడూ కొంచెం భిన్నంగానే ఉన్నానని, ఇప్పటివరకు కూడా అలాగే ఉన్నానని ఖవాజా అన్నాడు. అదే విధంగా తాను కలర్ ఫుల్ క్రికెటర్‌నని చెప్పాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు తనకు గర్వకారణం, ఆనందదాయకమని చెప్పాడు. క్రికెట్ వెలుపలి సమస్యల గురించి మాట్లాడటం తనను బహిర్గతం చేస్తుందని చెప్పాడు. పాకిస్థాన్‌లో జన్మించిన ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించిన మొదటి ముస్లిం క్రికెటర్‌గా నిలిచాడు. క్రమంగా జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారాడు. అలా అతని క్రికెట్ కెరీర్ చాలా అరుదుగా సరళంగా సాగింది. మొదట కెరీర్ ప్రారంభంలో జట్టుకు ఎంపిక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత మెల్లమెల్లగా ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్నాడు. 2023లో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత జట్టులో భాగమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో, స్టీవ్? స్మిత్ జట్టుకు దూరమై మళ్లీ వచ్చాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో 82 పరుగులు చేశాడు. అంతేకాదు 2025లో అతడు 18 ఇన్నింగ్స్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఆ సంవత్సరం ప్రారంభంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఉస్మాన్ ఖవాజా 232 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా ఖవాజా తన కెరీర్‌లో ఇప్పటివరకు 87 టెస్ట్‌లు, 40 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. మొత్తంగా 8,001 అంతర్జాతీయ పరుగులు చేశాడు. అంతకుముందు, ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా యాషెస్ సిరీస్‌లో భాగంగా త్వరలో జరగనున్న అయిదో టెస్ట్ మ్యాచ్ తర్వాత రిటైరవుతాడని ఆసీస్ మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ అన్నాడు.





# ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ





టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాలో ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, సచిన్ ఖేడ్కర్, మురళీ మోహన్, కేకే మేనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలాహి మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు.



# టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి

అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీ-యార్థంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.



# 4న మన శంకరవరప్రసాద్ ట్రైలర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# సంయుక్త మీనన్.. ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861